ప్రజాశక్తి

మంగళవారం 1 జులై 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

సాగుతున్న కుట్రలు

- ◆ టిడిఆర్‌లపై అభ్యంతరం ◆ అయినా ఇవ్వాలని ప్రభుత్వ ప్రయత్నం
- ◆ నగదు చెల్లింపులకే బాధితులఓఓఓ పట్టు
- ◆అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణపై ఆందోళన

అచ్యుతాపురం- అనకాపల్లి రోడ్డు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు (విసిఐసిడిపి)లో భాగంగా చేపడుతున్న అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణ బాధితులకు బలవంతంగా ట్రాన్స్‌ఫర్‌బుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టిడిఆర్) బాండ్లను అంటగట్టాలని కూటమి ప్రభుత్వం చూస్తోంది. వంద అడుగుల రోడ్డు విస్తరణలో 42.34 ఎకరాలు అవసరమని గుర్తించారు. అయితే స్థలాలు, ఇళ్లు, ఉపాధి కోల్పోతున్నవారికి నగదు కంటే టిడిఆర్ బాండ్లు ఇవ్వడానికి యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మొగ్గుచూపడంతో బాధితుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. 2020లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ జారీ చేసిన భూ సేకరణ ప్రకటనలో 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నగదు కింద పరిహారం చెల్లిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత రహదారుల విస్తరణకు విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (విఎంఆర్‌డిఎ)కి సంబంధంలేదు. అయినా ఆ సంస్థను రంగంలోకిదించి టిడిఆర్‌లు బాధితుల చేతుల్లో పెట్టించాలని రెవెన్యూ అధికారులు ప్రయ్నత్నిస్తున్నారు. అచ్యుతాపురం, మునగపాక, అనకాపల్లి మండలాల్లో ఏర్పాటుచేసిన గ్రామసభల్లో నగదు చెల్లింపులకు తప్ప టిడిఆర్‌లకు అంగీకరించేదిలేదని బాధితులు తీర్మానించారు. అయినా దొడ్డిదారిన టిడిఆర్‌లు ఇచ్చి రోడ్డు విస్తరణ పరిహారం ప్రక్రియకు ముగింపు పలకాలని చూస్తున్నారు.

టిడిఆర్‌లకు అంగీకరించే వ్యక్తులను గ్రామాల వారీగా ఏరుతున్నారు. ఒప్పుకున్న వారికి టిడిఆర్‌లు ఇచ్చి, మిగిలిన వారికి పరిహారం చెల్లింపులో జాప్యంచేస్తే వారుకూడా టిడిఆర్‌లు తీసుకోవడానికి ముందుకొస్తారన్న ఆలోచనలో అధికారులున్నారు. రోడ్డు విస్తరణలో నిర్మాణాలు, స్థలాలు, షాపులు పోయిన వారికి నష్టపరిహారం చెల్లించకుండానే చెట్లు కొట్టి, పనులు ప్రారంభించడంపై బాధితులు ప్రభుత్వ తీరుపై గుర్రుగా ఉన్నారు. వాస్తవానికి ఆర్అండ్‌బి రోడ్డు విస్తరణ బాధితులకు టిడిఆర్ బాండ్ల జారీపై విఎంఆర్‌డిఎ

మిగతా 2లో..

అంగన్‌వాడీ మినీ వర్కర్ల విజయోత్సవంలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

అంగన్‌వాడీ మినీ వర్కర్ల విజయోత్సవం

వార్త 2లో...

న్యాయం జరిగే వరకూ పోరాటం

వార్త మెయిన్ 3లో..

జివిఎంసిలో 77 మంది ఉద్యోగ విరమణ

వార్త 2లో..

5న జాతీయ లోక్ అదాలత్

వార్త 4లో..

మొదటి పేజీ తరువాయి..

సాగుతున్న కుట్రలు

నిర్ణయం తీసుకోలేదు. అయినా టిడిఆర్‌లు ఆ సంస్థతో ఇప్పించేందుకు ఎమ్మెల్యే అత్యుత్సాహం చూపిస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. రహదారి విస్తరణలో పోతున్న నిర్మాణాలకు ఆర్‌అండ్‌బి అధికారులు ధర నిర్ణయించి జాబితాలు విడుదల చేస్తున్నారు. ఇళ్లు, షాపులకు ధర నిర్ణయించడంలోని తేడాలను అనకాపల్లి ఆర్‌డిఒ షేక్ అయిషా దృష్టికి సోమవారం నిర్వాసితుల సంఘం, సిపిఎం నాయకులు తీసుకెళ్లారు.

పాఠశాలను యథావిధిగా ఉంచాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కంచరపాలెం ప్రాథమిక పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ సోమవారం పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం తరపున కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ మాట్లాడుతూ, కంచరపాలెం జివిఎంసి ప్రాథమిక పాఠశాల 1953లో ప్రారంభించబడి, ప్రస్తుతం 205 మంది విద్యార్థులు, 10 మంది ఉపాధ్యాయులతో నడుస్తోందన్నారు. ఇటీవల విద్యాశాఖ తీసుకున్న నిర్ణయంలో భాగంగా కంచరపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉన్న 3,4,5 తరగతులను సమీపంలో ఉన్న ఆర్‌పి.పేట పాఠశాలలో విలియం చేసి మోడల్ పాఠశాలగా మార్పు చేయడానికి నిర్ణయించారన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

ప్రసాద్ గార్డెన్స్ పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి 35వ వార్డు ప్రసాద్ గార్డెన్స్ బాజిరెడ్డి సూర్యనారాయణ వీధిలో నివసిస్తున్న పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని సిపిఎం జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు డిమాండ్ చేశారు. దుర్గామాంబ యువజన సంఘం అధ్యక్షుడు సిమ్మ అప్పారావు, సిపిఎం నాయకులు ఎం.సుబ్బారావు ఆధ్వర్యాన సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎం.గౌరీష్, జి.శ్రీనివాసరావు, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసిలో 77 మంది ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి , ఎంవిపి కాలనీ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరి శేషజీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన మహావిశాఖపట్నం నగరపాలకసంస్థలో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న జీవీఎంసీ మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ -1 ఎంవి డి ఫణిరామ్‌తో పాటు ఇతర ఉద్యోగులను జివిఎంసి అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) పిఎమ్.సత్యవేణి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్‌తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అధిక కాలాన్ని సంస్థ కోసం పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న 64 మంది పర్మినెంట్ ఉద్యోగుల తో పాటు 13 మంది పొరుగు సేవల సిబ్బందితో కలిపి మొత్తం 77 మంది ఉద్యోగవిరమణ పొందారని, వారందరి శేషజీవితాలు ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే నేడు మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ 1గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఎం.వి.డి. ఫణిరామ్ జివిఎంసిలో జూనియర్ అసిస్టెంట్ గా చేరి అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రంలో పలాస ,కాశీబుగ్గ, విజయనగరం, బొబ్బిలి లలో మున్సిపల్ కమిషనర్‌గా రాజమండ్రి ,తిరుపతిలో అదనపు కమిషనర్ హోదాలో విధులు నిర్వహించారని తెలిపారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ చేతుల మీదగా ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ సుమారు రూ.7.23 కోట్లను అందించి పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందించి అభినందించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు కనకమహాలక్ష్మి, శివప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పద్మజ, జెమ్స్ ప్రతినిధులు అప్పలనాయుడు డిపిఓలు, ఏపీడీలు, పర్యవేక్షకులు ,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ మినీ వర్కర్ల విజయోత్సవం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ చేసినందుకు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) హర్షం ప్రకటించింది. జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో సోమవారం మినీ వర్కర్ల విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చడానికి యూనియన్ చేసిన పోరాటానికి విజయం లభించిందన్నారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. అలాగే 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరారు. మినీ వర్కర్స్ రాష్ట్ర కన్వీనర్ ఎన్.నాగ శేషు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి.మణి, మినీ వర్కర్స్ రాష్ట్ర కార్యదర్శి ఎల్.దేవి, రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ, సిహెచ్.రామలక్ష్మి, ఎస్.లలిత, జి.వెంకటలక్ష్మి, ఎన్.వాసుదేవి, నరసయ్యమ్మ, కె.అమ్మాజీ, పార్వతి, ఎ.అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

సొంతగనులు కేటాయించాలి : ఐద్వా

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్‌లో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి వెంటనే తీసుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయింపుకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 1554వ రోజుకు చేరాయి. దీక్షలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులు జీతాలు పెంచాలనో, రెగ్యులరైజ్ చేయాలనో సమ్మె చేయలేదని, ప్రభుత్వమే పథకం ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించడం వల్ల కార్మికులు సమ్మెలో ఉన్నారన్నారు. ఇది జీవన్మరణ పోరాటమని, వారి పోరాటానికి ఐద్వా సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. విశాఖపట్నాన్ని స్టీల్ హబ్ గా తయారు చేస్తానన్న చంద్రబాబు ఉన్న స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.విమల, బి.ఈశ్వరమ్మ, బి.భారతి, కె.కుమారి, జి.లక్ష్మి, డి.కొండమ్మ, వి.ప్రభావతి, కె.సంతోషం, మమత, నిర్మల,హైమావతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : స్టీల్ ప్లాంట్‌లో తొలగించిన నిర్వాసిత కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు నిర్వాసితుల ఐక్య సంఘం, విశాఖ ఉక్కు నిర్వాసిత కాంట్రాక్టు లేబర్ యూనియన్ అధ్యక్షుడు పితాని భాస్కర్, కార్యదర్శి ఉమ్మడి అప్పారావు మీడియాతో మాట్లాడుతూ, ఉక్కు నిర్వాసితులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఉక్కు నిర్వాసితులకు మిగులు భూమి ఇవ్వాలని, లేనిపక్షంలో కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని, కార్పొరేట్ హాస్పిటళ్లలో జర్నలిస్టులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరుతూ పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సోమవారం కలెక్టర్ హరేందిరప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో మాదిరిగానే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ 2025- 26 సంవత్సరానికి ప్రోసీడింగ్స్ జారీ చేయాలని కోరారు. రెండు సంవత్సరాలుగా అక్రిడేటెడ్ జర్నలిస్టులకు, వారి జీవిత భాగస్వామికి వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం కింద వైద్య పరీక్షలు నిర్వహించారని, ఈ ఏడాది కూడా 2డి ఎకోతో సహా అన్ని వైద్య పరీక్షలు అపోలో హాస్పిటల్‌లో నిర్వహించి సహకరించాలని కోరారు. అక్రిడేషన్ లేని జర్నలిస్టులు కూడా కార్పొరేట్ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి సహకరించాలని కోరారు.

గిరిప్రదక్షిణకు ఏర్పాట్లు చేయాలని వినతి

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : సింహాచలం వరహ లక్ష్మీనరసింహస్వామి వారి గిరిప్రదక్షిణ జూలై 9న నిర్వహించనున్నట్లు దీనికి చాలామంది భక్తులు పాల్గొంటారని వారి సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలని దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాధికారి వి. త్రినాథరావు, ఆలయ ప్రధనార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు కోరారు. సోమవారం జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్‌ను జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో కలిసారు. వరాహ లక్ష్మీనరసింహస్వామివారి చిత్రపటాన్ని కమిషనర్‌కు అందించారు. అనంతరం కమిషనర్‌ను వేదమంత్రాలతో ఆశీర్వదించి, స్వామివారి తీర్ధ ప్రసాదాలను, చందనం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిప్రదక్షిణకు వచ్చేవారికి తాగునీరు, వీధిదీపాలు, పారిశుధ్యం, బీచ్‌లో స్నానపు గదులు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రం అందించారు. ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్ సి.హెచ్.వి.రమణ, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా పద్మావతి

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : ఆర్‌టిసి విశాఖ జిల్లా చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా కె.పద్మావతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా అధికారిగా పని చేస్తూ బదిలీపై విశాఖపట్నం జిల్లా డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా వచ్చారు. పద్మావతికి విశాఖపట్నం జిల్లా ఆర్‌టిసి అధికారులు, సిబ్బంది, అసోసియేషన్ నాయకులు స్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు.

ప్రజాదర్బార్ వినతులు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : విఎంఆర్‌డిఎ ప్రజాదర్బార్‌కు వచ్చే వినతులు ఎక్కువగా భూ సంబంధితమైనవి వస్తున్నాయని, న్యాయబద్ధంగా ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, మెట్రోపాలిటిన్ కమిషనర్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం విఎంఆర్‌డిఎ కార్యాలయంలో ఎంవి.ప్రణవ్‌గోపాల్, కమిషనర్ విశ్వనాథన్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినతుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొత్తం 11 ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో ప్లానింగ్ 5 , ఎస్టేట్ 3, సాంకేతిక విభాగం 2, ఇతర విభాగం 1 చొప్పున ఫిర్యాదులు అందాయి.

జివిఎంసి పిజిఆర్‌ఎస్‌కు 130 వినతులు

జివిఎంసి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 130 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనరు కేతన్‌గార్గ్‌తో కలసి వినతులు స్వీకరించారు. 130 వినతులు స్వీకరించారు. వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, జివిఎంసి అధికారులను, జోనల్ కమిషనర్లను కమిషనర్ ఆదేశించారు.

'పల్లా అనుచరులపై కేసు పెట్టాలి'

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : గాజువాకలో తనపై దాడి చేసిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అనుచరులపై కేసు నమోదుచేయాలని, వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం సమర్పించారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారని, ప్రజల కోసం పనిచేయడం లేదని ఆరోపించారు. పల్లా శ్రీనివాసరావు అనుచరులు తనపై దాడి చేస్తే నేటి వరకు న్యాయం జరగలేదన్నారు. ఆ నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయకుంటే ముఖ్యమంత్రి, గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తానని, న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని చెప్పారు.

మహారాజశ్రీ అనకాపల్లి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.42/2024 in O.S.158/2023

Between:
Sanapati Baburao ...**DHr**
And:
Polamarasetti Sujatha ...**JDr**
To
Polamarasetti Sujata
w/o Joseph Lawrence
R/o D.No.2F2, Sagar View Apartments, R.K. Beach, Near Kali Temple, Visakhapatnam.

నోటీసు

పై నెంబరు డిక్రీ పైకం రాబట్టి కోరి అమలు షెడ్యూలు దాఖలా స్థిరాస్థి DHr వేలం కోరి పై నెంబరున JDr పై అమలు దాఖలు చేసి ఆర్డరు పొందిరి. సదరు అమలులో JDrకు C.P.C. Order 21 Rule 54 నోటీసుకు శ్రీ కోర్టువారు **తే.31.07.2025దికి వాయిదా** వేసిరి. కావున ఏమయిన ఆక్షేపణలున్నచో పై కోర్టులో **తే.31.07.2025దిని ఉదయం గం॥ 10.30ని॥లకు** హాజరై తెలుపకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మాణించడమగునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

రెడ్నం దుర్గాప్రసాద్,
అడ్వకేట్,
తేదీ:30.06.2025 **కశింకోట గ్రామం,**
అనకాపల్లి **అనకాపల్లి**

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.81/2015

Between:
Tatapudi Govinda & others **...వాదులు**
And :
Bhagamanthula Ramanamma & others **...ప్రతివాదులు**
To
DEFENDANTS:
8) Smt. Bhagamanthula Usharani, W/o late Narayanarao, Hindu, aged about 60 years, household duties residing at H.No.39-8-67, MuraliNagar, Madhavadhara, Visakhapatnam urban- 530007.
9) Bhagamanthula Kamal Kishore, S/o late Narayanarao, Hindu, aged about 40 years, rest do.,
10) Bhagamanthula Lavanya, D/o late Narayanarao, Hindu, aged about 35 years, rest do.

దావాసమను

పై నెంబరు దావాను వాదులు, ప్లయింటు షెడ్యూల్ దాఖలా ఆస్తి జోలికి రాకుండా పర్మనెంటు ఇంజుక్షన్ ఇప్పించ కోరి ప్రతివాదులు పై దాఖలు చేసియుంటిరి. కాగా పై నెంబరు దావాలో 8 నుండి 10 ప్రతివాదులు అయిన మీకు దావా సమన్లు నిమిత్తం **తే.08-07-2025**దీకి వాయిదా అయివున్నది. కావున మీరు సదరు తేదిన మీరు గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో ఉదయం గం 10-30 ని లకు హాజరై ఏమైనా ఆక్సేపణలు ఉన్నచో తెలయపరచుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మనించడం మగునని ఇందు మూలంగ తెలయపరచడమైనది.

లంక జగన్నాథం,
తేదీ:30.06.2025 **లంక పార్వతీశ్వర్**
అనకాపల్లి **అడ్వకేట్లు**

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A.No.284/2015 in O.S.81/2015

Between:
Tatapudi Govinda & others
...పిటిషనర్లు/వాదులు
And:
Bhagamanthula Ramanamma & others
...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
To
RESPONDENTS:
8) Smt. Bhagamanthula Usharani, W/o late Narayanarao, Hindu, aged about 60 years, household duties residing at H.No.39-8 67, MuraliNagar, Madhavadhara, Visakhapatnam urban -530007.
9) Bhagamanthula Kamal Kishore, S/o late Narayanarao, Hindu, aged about 40 years, rest do.,
10) Bhagamanthula Lavanya, D/o late Narayanarao, Hindu, aged about 35 years, rest do.

I.A. NOTICE

పై నెంబరు పిటిషన్ ను పీటీషనర్లు/వాదులు, ప్లయింటు షెడ్యూల్ దాఖలా ఆస్తి జోలికి రాకుండా టెంపరరీ ఇంజుక్షన్ ఇప్పించ కోరి ప్రతివాదులు/రెస్పాండెంట్లు పై దాఖలు చేసియుంటిరి. కాగా పై నెంబరు దావాలో 8 నుండి 10 ప్రతివాదులు/రెస్పాండెంట్లు అయిన మీకు I.A. నోటిషులు నిమిత్తం **తే.08-07-2025 దీకి** వాయిదా అయివున్నది. కావున మీరు సదరు తేదిన మీరు గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో **ఉదయం గం 10-30 ని లకు** హాజరై ఏమైనా ఆక్సేపణలు ఉన్నచో తెలయపరచుకోవలెను లేనిచో మీ పరోక్షమందు తీర్మనించడం మగునని ఇందు మూలంగ తెలయపరచడమైనది.

లంక జగన్నాథం
తేదీ:30.06.2025 **లంక పార్వతీశ్వర్**
అనకాపల్లి **అడ్వకేట్లు**

'నవోదయ' 6వ తరగతి ప్రవేశాలకు సెప్టెంబర్ 16 లోగా దరఖాస్తులు

ప్రజాశక్తి-మధురవాడ : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా నెలకొల్పిన జవహర్ నవోదయ విద్యాలయలో వచ్చే విద్యాసంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ విడుదలైందని కొమ్మాదిలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ డాక్టర్ వైఎస్.ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. మీ సేవా కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా www.navodaya.gov.in వెబ్‌సైట్‌లో వచ్చే సెప్టెంబర్ 16లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 3, 4, 5 తరగతులను ఎలాంటి అంతరాయం లేకుండా చదివి 2013 జూన్ ఒకటి నుంచి 2015 జూలై 31మధ్య జన్మించి, ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన వారు కొమ్మాది నవోదయలో ప్రవేశానికి అర్హులన్నారు. 2026 జనవరి 18న నిర్వహించే ప్రవేశపరీక్షలో ప్రతిభ ఆధారంగా ప్రవేశార్హత ఉంటుందన్నారు. కొమ్మాది నవోదయలోని 80 సీట్లను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం, పట్టణ ప్రాంత విద్యార్థులకు 25శాతం కేటాయిస్తామని, ఎంపిక పారదర్శకగా ఉంటుందని వివరించారు. పూర్తి వివరాలకు .జవహర్ నవోదయ విద్యాలయ సమితి వెబ్‌సైట్ సంప్రదించాలన్నారు.

పోలీసుల కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి -గోపాలపట్నం : జీవిఎంసి 90వ వార్డు బుచ్చిరాజుపాలెం, పరిసర ప్రాంతాల్లో సిపి శంఖబ్రతబాగ్చీ ఆదేశాల మేరకు సోమవారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. సిఐ. ఉమామహేశ్వరరావు, ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు వేకువజామునుంచే గవరవీధి, రెడ్డి వీధి, గొల్ల వీధి, గాంధీ నగర్ కాలనీ ప్రాంతాల్లో ఇంటింటా పరిశీలన జరిపారు.కొత్త వ్యక్తులు, అనుమానితు వివ రాలు సేకరించారు. స్థానిక నివాసితుల ఆధార్ కార్డులను పరిశీలించారు .ఇళ్ల ముందున్న బైక్‌లు, ఇతర వాహనాల రికార్డులను పరిశీలించారు. సరైన రికార్డులు లేని వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గంజాయి అక్రమ మద్యం నిల్వలపై ఇళ్లల్లో సోదాలు చేశారు నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని సిఐ కోరారు. కార్డన్ సెర్చ్‌లో ఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రెండు డాక్యుమెంట్లు పోయినవి

క.కోటపాడు నుంచి చోడవరం 23-6-2025 తేదీన పని మీద వెళ్లడం జరిగింది. చోడవరం కోర్టు దగ్గర రెండు డాక్యుమెంట్లు పోయినవి. 2 డాక్యుమెంట్ల నెంబర్లు 5219/1957, 2564/1958 సంబంధించినవి పోయినవి. ఈ డాక్యుమెంట్లు దొరికిన వారు ఈఅడ్రస్‌కి తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

లెక్కల నారాయణమూర్తి

తండ్రి అప్పలనాయుడు, వారాడ గ్రామం, క.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.

సెల్ నెం. 99080 36489

'సుపరిపాలనలో కూటమి తొలి అడుగు'

ప్రజాశక్తి-గోపాలపట్నం: ఏడాది కూటమి పాలనలో సుపరిపాలన అందించామని, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పెతకంశెట్టి గణబాబు అన్నారు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సుపరిపాలన తొలిఅడుగు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైసిపి పాలనలో నాశనమైన అన్ని ప్రభుత్వవ్యవస్థలను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, వాటిపై విపక్షాల అవాస్తవ ఆరోపణలను తిప్పికొట్టాలని, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. అభివృద్ధితోపాటు సంపదను సృష్టించడమే లక్ష్యంగా కూటమి పాలన సాగిస్తోందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు రంగనాయకులు, తెలుగు యువనేత మౌర్య సింహా, కార్పొరేటర్లు దాడి వెంకటరమేష్, బొమ్మిడి రమణ, గల్లా చిన్నా, శరగడం రాజశేఖర్, నాయకులు బొల్లి లక్ష్మణరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

పార్కు స్థలం ఆక్రమణ అడ్డగింత

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని గంభీరం పంచాయతీ కల్లివానిపాలెం బిసి కాలనీలో పార్కింగ్ స్థలంలో అక్రమ నిర్మాణాలను సోమవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. దీనిపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. 1999లో కాలనీలో 97 మందికి ప్రభుత్వం ఇళ్లస్థలాలు కేటాయించగా, అందులో అదే 55 సెంట్ల స్థలాన్ని పార్కింగ్, సామాజిక అవసరాలకు ఉంచారు. అయితే కొంతమంది వ్యక్తులు ఆ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పిల్లి మంగమ్మ, ఉప్పాడ పద్మ, పిల్లి చిన్నమ్మ, ఉప్పాడ రమణమ్మ, ఉప్పాడ ఎర్రమ్మ, సింహాచలం, అప్పియమ్మ, గుండమ్మ తదితరులు అక్రమ నిర్మాణాలను అడ్డుకున్నారు.

చెరువు చుట్టూ ఐరన్ మెస్ ఏర్పాటు

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస పెద్దచెరువులో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు చెరువులో కలవకుండా, అలాగే పెంచిన చేపలు బయటకు పోకుండా సోమవారం తాటితూరు ఇన్‌ల్యాండ్ ఫిషర్‌మెన్ సొసైటీ ఆధ్వర్యంలో చెరువు చుట్టూ మత్స్యకారులు ఐరన్ మెస్‌ను అమర్చారు. ఇదే చెరువులో చేపలను పెంచుతూ వంద మత్స్యకార కుటుంబాలు జీవిస్తున్నట్లు సొసైటీ సభ్యులు సింగిడి చిన్నారావు, ఇంటి ఎల్లయ్య, సింగిడి అప్పారావు తెలిపారు.

టిసిల మంజూరు ఆరోపణలపై విచారణ

ప్రజాశక్తి - ఆరిలోవ : శ్రీకృష్ణాపురం అంబేద్కర్ గురుకులంలో విద్యార్థులకు టిసిల మంజూరులో ముడుపుల వసూలు ఆరోపణలపై జిల్లా సమన్వయకర్త ఎన్.రామకృష్ణ సోమవారం విచారణ జరిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు గురుకులాన్ని సందర్శించారు. వచ్చిన ఆరోపణలపై విచారణ చేసి, నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా విద్యార్థులకు టిసిలు ఇవ్వాలని ఆదేశించారు.

ఇద్దరు గంజాయి నిందితులకు కఠినశిక్ష

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : గంజాయి కేసుల్లో పట్టుబడిన ఇద్దరు నిందితులకు కఠిన కారాగారశిక్ష, జరిమానా విధిస్తూ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, ఎన్‌డిపిఎస్ ప్రత్యేక న్యాయమూర్తి ఎం. వెంకటరమణ సోమవారం తీర్పుచెప్పారు. కేసులో వాదించిన . అదనపు ప్రభుత్వ ప్రాసిక్యూటర్ జివిఎస్ఎన్‌వి. ప్రసాద్ తెలిపినవివరాలివి.

2019 ఫిబ్రవరి 3న ఎలమంచిలి బిపిసిఎల్ పెట్రోల్ బంక్ వద్ద గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు ఐషర్ వాహనంలో 200 కిలోల గంజాయిని తరలిస్తూ ఎలమంచిలి నివాసి వ్యాన్ డ్రైవర్ నెల్ల తేజామూర్తి పట్టుబడ్డాడు. దీనిపై కేసు నమోదుచేసిన అప్పటి ఎస్ఐ జి.నారాయణరావు, దర్యాప్తుచేసి కోర్టులో నేరాభియోగ పత్రాలు దాఖలు చేయగా, విచారణలో నేరం రుజువు కావడంతో 14ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1.40లక్షల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకుంటే మరో ఆరునెలలు సాధారణ శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

మరో కేసులో అల్లూరి జిల్లా కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొలిగొండ మండలం రావణాపల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ దేవర శివకు 12ఏళ్ల జైలుశిక్ష, రూ.1.20లక్షల జరిమానా విధిస్తూ ఇదే కోర్టులో న్యాయమూర్తి ఎం.వెంకటరమణ తీర్పుచెప్పారు.జరిమానా చెల్లించకుంటే మరో ఆరునెలలు సాధారణ జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

2017 ఫిబ్రవరి 2న పచింత గ్రామం శివారులో కొయ్యూరు పోలీసులు తనిఖీలు చేస్తుండగా, నాలుగు గోనెసంచుల్లో 96కిలోల గంజాయితో నిందితుడు పట్టుబడ్డాడు.పోలీసుల విచారణలో ఏజెన్సీలో గంజాయి కొనుగోలు చేసి, తుని మీదుగా తమిళనాడు తరలిస్తున్నట్టు నిర్ధారణ కావడంతో నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా విచారణ అనంతరం ఈ మేరకు న్యాయమూర్తి తీర్పుచెప్పారు.

నేరాలు ఘోరాలు

హత్యాయత్నం కేసులో ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్‌పై హత్యాయత్నం కేసులో ఒక జువైనల్ సహ ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పైడయ్య తెలిపారు. విశాఖ నగరానికి చెందిన ఒక జువైనల్‌తో పాటు చెన్నా లోకేష్, కర్రి భానుప్రసాద్, సోమధుల శివకుమార్, కిల్లంపల్లి గోవిందరాజు ఈ నెల 22వ తేదీ రాత్రి శివాజీపాలెం సమీపంలోని రాయల్ హోటల్లో బర్త్ డే పార్టీ చేసుకున్నారు. వీరితో పార్టీకి హాజరైన వారి స్నేహితురాలు తనను భీమిలి ప్రాంతానికి చెందిన వాసుపల్లి రాము వేధిస్తున్నాడని మిత్రులకు చెప్పారు. కోపోద్రిక్తులైన మిత్రులు అతనిని చంపేందుకు పన్నాగం పన్ని ఉదయం 3 గంటలకు ప్రాంతంలో జెవిఎమ్ కాలనీ వెనక ఉన్న నీటి ట్యాంకు కొండపైకి రమ్మని పిలిచారు. వాసుపల్లి రాము అతని స్నేహితుని యశ్వంత్‌తో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లాడు. అప్పటికే పథకం వేసి ఉన్న నిందితులు ఐదుగురు రాముపై బీరు బాటిళ్, కర్రలతో దాడిచేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఒక జువైనల్‌తో పాటు నలుగురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు మొబైల్ ఫోన్లు, యమహా బైక్ స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధి మద్దిలపాలెం చైతన్యనగర్‌లో గడుపు శ్రీకాంత్ (31) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తమ కుమారుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తన బంధువు రమేష్ ద్వారా సమాచారం అందిందని మృతుడి తండ్రి గడుపు నాగరాజు సోమవారం ఎంవిపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసుల కథనం ప్రకారం... మృతుడు శ్రీకాంత్, అతని భార్య జ్యోతితో కలిసి ఏడాదిన్నర కాలంగా చైతన్య నగర్‌లో నివాసముంటున్నారు. ప్లంబింగ్ పనిచేసే శ్రీకాంత్ నెల రోజులుగా పనులకు వెళ్లడం లేదు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవి. ఆదివారం ఉదయం జ్యోతి బట్టలు ఉతకడానికి బయటకు వెళ్లినప్పుడు ఇంట్లో శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీకాంత్ మెడపై గీతలు కనిపించడంతో వారి తల్లిదండ్రుల అనుమానం మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదుచేశారు. కేసును ఎస్ఐ జి.ధనుంజయనాయుడు దర్యాప్తు చేస్తున్నారు.

పైడిమాంబ ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని చినప్పన్నపాలెం పైడిమాంబ ఆలయంలో రెండు హుండీలు పగలగొట్టి నగదును, అమ్మవారి మెడలోని 50 తులాల వెండి ఆభరణాలను అపహరించుకుపోయారు. సోమవారం ఉదయం గేట్లు పగలగొట్టి, హుండీలు చెల్లాచెదురుగా ఉండడంతో కమిటీ సభ్యులు రమేష్, రాము, వర్రప్రసాద్ బుచ్చయ్యపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలయ గేట్లు పగలగొట్టి లోపలికి ప్రవేశించి సీసీ కెమెరాలు ధ్వంసం చేసి చోరీకి పాల్పడ్డారు.

బైకుల దొంగ అరెస్ట్

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ఐదు బైకులను దొంగిలించిన కసింకోట మండలం చరకం గ్రామానికి చెందిన రెడ్డి పైడం నాయుడును అరెస్ట్ చేసినట్లు ట్రైనింగ్ సెంటర్ డిఎస్పి మోహన్‌రావు తెలిపారు. అచ్యుతాపురం జంక్షన్‌లో సోమవారం సిఐ ఎం గణేష్, ఎస్సై కే సుధాకర్ వాహనాలు తనిఖీ చేస్తున్నారు. పరవాడ నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న రెడ్డి పైడిమినాయుడు పోలీసులను చూసి వాహనం విడిచిపెట్టి పరుగు తీయడంతో అతన్ని పోలీసులు పట్టుకున్నారు. పైడం నాయుడును విచారించగా, అచ్యుతాపురం, అడ్డురోడ్డు, పరవాడ, శంఖవరం తుని ప్రాంతాల్లో ఐదు బైకులను దొంగిలించినట్లు తేలింది.బైకులను స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేశారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.
E.P. 21/2020 in O.S. 1127/2016

Between:
1.Sri Gembali Naga Raju
2. Sri Silla Govinda Rao
. . . D.hrs / Plaintiffs
And:
Sri Golagana Ravi Shankar
. . . J.dr / Defendant
NOTICE
To
Golagana Ravi Shankar, S/o. Malleswara Rao, Hindu, D.No. 22-73-26, Seetamaswamy Temple Street, Visakhapatnam.

Please take notice that the above named D.Hr/Plaintiff filed the above E.P. against you and the matter coming for your appearance and stands posted to **21-07-2025,** on that day your personally or through advocate attend before the Hon'ble Court at **10-30 A.M.** failing which the Hon'ble Court is decided under the Court of Law.

KANDREGULA JAGADHESWARA RAO
Advocate, Visakhapatnam.
Cell : 9848062634, 8886329999

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
E.P.188/2024 in O.S.866/2018

Between:
Kollati Narayan Rao ...D.Hr/Plaintiff
And:
Jayanti Sanyasi Rao (died) & 2 others ...J.Drs/Defendants
NOTICE
To
JDR-2: Jayanti N. Indira Devi, W/o. Late Jayanti SanyasiRao, age about 52 years, R/o.Q.No.307/A, Sector-6, Ukkunagaram, Visakhapatnam-32
JDR-3: Jayanti Venkata Nagavalli Swathi, D/o. Late Jayanti Sanyasi Rao, age about 27 years, Rest-do-.

Take notice that the Dhr/Plaintiff has filed the above Execution Petition seeking attachment of death benefits of deceased 1st defendant i.e. Jayanti Sanyasi Rao, to a tune of Rs. 8,58,149/- payable by his garnishee, the General Manager, Finance, Visakhapatnam Steel Plant, Visakhapatnam. You are hereby required to appear before the above mentioned Court on **16-07-2025** at **10:30 A.M.** in person or through an Advocate duly instructed to answer all the material questions relating to the above matter or else the matter will be heard and determined in your absence.

(By Order of the Court)
T. PARTHA SARADHI,
Advocate
Visakhapatnam, Cell: 9885787734

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
E.A.199/2024 in E.P. 188/2024 in O.S.866/2018

Between:
Kollati Narayan Rao
...Petitioner/D.Hr/Plaintiff
And:
Jayanti Sanyasi Rao (died) & 2 others
...Respondents/J.Drs/Defendants
NOTICE
To
R-2: Jayanti N. Indira Devi, W/o. Late Jayanti SanyasiRao, age about 52 years, R/o.Q.No.307/A, Sector-6, Ukkunagaram, Visakhapatnam-32
R-3: Jayanti Venkata Nagavalli Swathi, D/o. Late Jayanti Sanyasi Rao, age about 27 years, Rest-do-.

Take notice that the Petitioner/D.Hr/ Plaintiff has filed the above E.A. 199/ 2024 praying the Hon'ble Court to execute the decree passed in O.S.866/2018 on the file of the Hon'ble Court against the legal representatives of the deceased defendant Jayanti Sanyasi Rao. You are hereby summoned to appear before the above mentioned Court on **16-07-2025** at **10:30 A.M.** in person or through an Advocate duly instructed to answer all the material questions relating to the above matter or else the matter will be heard and determined in your absence.

(By Order of the Court)
T. PARTHA SARADHI, Advocate
Visakhapatnam, Cell: 9885787734

IN THE HON'BLE COURT OF THE I ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S.90/2023

Between:
Sri Bhamidimarri Vasudeva Rao
...Plaintiff
And:
Smt. Sesesetty Prasanna & 13 others ... Defendants
SUMMONS
To,
D-6: Sri Yerramsetty Naga Raju, S/o. Sanni Babu, R/at D.No.6-43, Vellanki Village, Anandapuram Mandal, Visakhapatnam District.
D-10: Sri Yerramsetty Prasanna Bhargavi, W/o. Simhachalam, D/o. Late Pydiraju, R/at D.No.2-1-1, Gollapeta, Bapatla, Guntur District.

Whereas the above named plaintiff has filed the above suit against you for Declaration and others reliefs. The same stands posted to **16-07-2025 at 10:30 A.M.** for your appearance, on that day you are personally or through an Advocate shall attend before the Hon'ble Court at **10:30 A.M.,** failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

C.S. SEKHAR, C. SYAMALA, B.A. SRIDHAR, Advocates,
Flat No.205, Sarada Towers, Facor Layout, Ram Nagar, Visakhapatnam. Cell: 99481 16888.

IN THE HON'BLE COURT OF THE I ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
I.A.425/2023 in O.S.90/2023

Between:
Sri Bhamidimarri Vasudeva Rao
...Petitioner/Plaintiff
And:
Smt. Sesesetty Prasanna & 13 others ...Respondents/Defendants
NOTICE
To,
R-6: Sri Yerramsetty Naga Raju, S/o. Sanni Babu, R/at D.No.6-43, Vellanki Village, Anandapuram Mandal, Visakhapatnam District.
R-10: Sri Yerramsetty Prasanna Bhargavi, W/o. Simhachalam, D/o. Late Pydiraju, R/at D.No.2-1-1, Gollapeta, Bapatla, Guntur District.

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above I.A. against you and the same stands posted to **16-07-2025 at 10:30 A.M.** for your appearance, on that day you are personally or through an Advocate shall attend before the Hon'ble Court at **10:30 A.M.,** failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

C.S. SEKHAR, C. SYAMALA, B.A. SRIDHAR, Advocates,
Flat No.205, Sarada Towers, Facor Layout, Ram Nagar, Visakhapatnam. Cell: 99481 16888.

జర్నలిస్ట్ దివాకర్‌కు కన్నీటి వీడ్కోలు

పాడె మోస్తున్న ప్రజాశక్తి జనరల్ మేనేజర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి- సీతమ్మధార : అనారోగ్యంతో ఆదివారం మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు పైలా దివాకర్ అంత్యక్రియలు సోమవారం నిర్వహించారు. తాటిచెట్లపాలెం 80 అడుగుల రోడ్డులోని వారి ఇంటి నుంచి జ్ఞానాపురంలోని శ్మశానవాటిక వరకూ అంతిమయాత్ర సాగింది. అనంతరం జ్ఞానాపురం శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. దివాకర్ ప్రజాశక్తి ఎడ్వర్‌టైజ్‌మెంట్ విభాగంలో విధులు నిర్వహించారు. వైసిపి ఆవిర్భావం అనంతరం విశాఖలో ఆ పార్టీ పిఆర్‌ఒగా పనిచేస్తున్నారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసి నివాళులర్పించారు. వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కెకె.రాజు దివాకర్ పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, వైసిపి సమన్వయకర్త మొల్లి అప్పారావు, పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, బొల్లవరపు జాన్‌వెస్లీ, పేర్ల విజయ్‌చంద్ర, పివిఎస్ఎన్ రాజు (పుడా రవి), అల్లంపల్లి రాజబాబు, ద్రోణంరాజు శ్రీ వాస్తవ, పివి. సురేష్, శశికళ, పళ్ళ దుర్గ, మారుతీ ప్రసాద్, బొండా ఉమామహేశ్వరరావు, రాయపురెడ్డి అనిల్‌కుమార్, శ్రీదేవి వర్మ, రాధ, పైడి రమణ,.పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎపి పిజిసెట్-2025లో బుల్లయ్య కాలేజీకి ఉత్తమ ర్యాంకులు

ఉత్తమ ర్యాంకర్లను అభినందిస్తున్న ప్రిన్సిపల్, తదితరులు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎపిపిజిసెట్-2025లో డాక్టర్ లంకాపల్లి బుల్లయ్య కళాశాల యుజి విభాగం విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. మానసిక శాస్త్ర విభాగంలో డి. మేఘనాలక్ష్మి మొదటి ర్యాంక్ సాధించగా, పి. బెన్నీ పాల్ నాలుగోర్యాంకుం, ముస్కాన్ 16వ ర్యాంక్ సాధించాడు. అలాగే రాజకీయ శాస్త్ర విభాగంలో కె. కుసుమ 16వ ర్యాంక్, ఎకనామిక్స్ విభాగంలో అశ్విని 9వ ర్యాంకు సాధించింది. ఉత్తమ ర్యాంకర్లను కళాశాల యాజమాన్యం ప్రతినిధులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

5న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : జాతీయ, రాష్ట్రీయ న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం ఈనెల 5న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు విశాఖపట్నం జిల్లా న్యాయ ప్రాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసి నాయుడు జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి బీమా కంపెనీల ప్రతినిధులు, వారి న్యాయవాదులతోను, ఉమ్మడి విశాఖజిల్లా పోలీస్ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించారు. లోక్‌అదాలత్‌లో సాధ్యమైనన్ని ఎక్కువ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

గాజువాక : 5న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై సోమవారం గాజువాక కోర్టు ప్రాంగణంలో పోలీస్ అధికారులతో 13వ అదనపు జిల్లా జడ్జి జి.షణ్ముఖరావు సమావేశం నిర్వహించారు.వీలైనన్ని ఎక్కువ కేసుల పరిష్కారం ద్వారా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. అదనపు జిల్లా జడ్జి ఎస్ కవిత, అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్లు వి పల్లవి, వై శ్రీలక్ష్మి, ఎసిపి త్రినాథ్ పాల్గొన్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలని ధర్నా

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న ఆటో కార్మికులు

ప్రజాశక్తి-మధురవాడ : ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ఆటో రిక్షా కార్మికులను ఎలా ఆదుకుంటుందో చెప్పాలని ఆటో రిక్షా కార్మిక సంఘం, సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షుడు పి.రాజ్‌కుమార్ ప్రశ్నించారు. సోమవారం జివిఎంసి మధురవాడ జోనల్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ, తమను ఆదుకోలేదని ప్రభుత్వాన్ని నిందించకుండా, వడ్డీలకు అప్పులు చేసి ఆటోలు కొనుక్కుని స్వయంఉపాధి పొందుతున్న ఆటో రిక్షా కార్మికుల జీవనోపాధి మహిళలకు ఉచితప్రయాణంతో గండిపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సవాలక్ష ఆంక్షలతో దినదినగండంలా బతుకీడుస్తున్న ఆటోకార్మికులపై జిఒ21తో ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. ఇప్పటికే సరైన బేరాలు లేక, అప్పులకు నెలసరి వాయిదాలు కట్టలేక ఇబ్బందులు పడుతున్న ఆటోకార్మికులు, మహిళలకు ఉచిత ప్రయాణం అమలైన తర్వాత ఆదాయం మరింత తగ్గిపోవడం ఖాయమన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని తాము వద్దనడం లేదని, ఇదే సమయంలో జీవనోపాధి కోల్పోతున్న ఆటోకార్మికులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం అమలుకు ముందే అఖిలపక్ష ఆటో కార్మిక సంఘాల నేతలతో ప్రభుత్వం చర్చించి, వారిని ఏవిధంగా ప్రభుత్వం ఆదుకుంటుందో స్పష్టం చేయడంతోపాటు, దీనిపై అధికారికంగా ఉత్తర్వులు .జారీ చేయాలని డిమాండ్ చేశారు. 9న దేశవ్యాప్త సమ్మెలో ఆటోరిక్షా కార్మికులు పాల్గొంటారని స్పష్టం చేశారు. ధర్నాలో యూనియన్ నాయకులు జీ చిన్నారావు, ఎం రాము, ఎస్ బంగారాజు, కె.రాము, డి రవి,ప్రసాద్ పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి జగ్గయ్యమ్మ

సిపిఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

ఏచూరి భవనానికి విరాళమిస్తున్న జగ్గయ్యమ్మ కుటుంబసభ్యులు

ప్రజాశక్తి -ములగాడ : ఎకెసి ఆంధ్ర స్టీల్ కంపెనీ యాజమాన్యం నిర్బంధాలను దాడులు తట్టుకొని కార్మికుల పక్షాన ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన సిపిఎం సీనియర్ నాయకురాలు, ఐద్వా నేత జరగడం జగ్గయ్యమ్మ ఆదర్శనీయురాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అన్నారు సోమవారం 63వ వార్డు క్రాంతి నగర్‌లో జగ్గయ్యమ్మ ఆరో వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ అర్పించారు

ఈ సందర్భంగా సిపిఎం జోన్ నాయకులు ఎస్. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో జగ్గునాయుడు మాట్లాడుతూ, క్రాంతినగర్‌లో ఐద్వా ఏర్పాటుకు జగ్గయ్యమ్మ విశేషకృషి చేశారన్నారు. సారా ఉద్యమం, పేదలకు ఇళ్ళ స్థలాల భూపోరాటంలో నిబద్ధతతో పోరాడిన జగ్గయ్యమ్మ ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తనతోపాటు కొడుకులు, కోడళ్ళు, మనుమలను కూడా సిపిఎంలో చేర్పించి కుటుంబమంతా ప్రజాసేవకు అంకితమయ్యారని కొనియాడారు. కోలాటం, నృత్య ప్రదర్శన చేసిన విసిని బాలలను అభినందించారు. సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి. పైడిరాజు, సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్ష కార్యదర్శులు కె. పెంటారావు, ఆర్ లక్ష్మణమూర్తి, క్రాంతినగర్ గ్రామ సంఘం ప్రెసిడెంట్ పరదేశి నాయుడు భవన నిర్మాణ కార్మిక సంఘం మల్కాపురం జోన్ కార్యదర్శి ఎం ఆదినారాయణ, డివైఎఫ్ఐ క్రాంతి నగర్ అధ్యక్షులు సమీర్, ఐద్వా నేతలు వై కళ్యాణి, పి.వరలక్ష్మి, సిపిఎం మల్కాపురం జోన్ నాయకులు పివి భాస్కరరావు, పసిని. రామారావు, జగ్గయ్యమ్మ కుమారులు ఈశ్వరరావు లక్ష్మి, వాసవి మనవరాలు సౌజన్య అల్లుళ్ళు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గయ్యమ్మ కుటుంబసభ్యుల తరఫున కుమారుడు ఈశ్వరరావు సీతారాం ఏచూరి భవన నిర్మాణానికి రూ.పదివేల విరాళాన్ని జగ్గునాయుడుకు అందజేయగా, వారిని సిపిఎం జిల్లా కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

అక్కులు మాస్టారుకు ఘన సత్కారం



మాస్టారును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

ప్రజాశక్తి-పద్మనాభం. మండలంలోని పాండ్రంగి జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ చేసిన అక్కులు మాస్టారును సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. హైస్కూల్ హెచ్ఎం గిరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అక్కులు మాస్టారును సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అందరితో కలుపుగోలుగా ఉండటంతోపాటు, ఇతరుల క్షేమాన్ని కాంక్షించే అక్కులు మాస్టారు సేవలు మరువలేనివన్నారు..తన సొంత డబ్బులను వెచ్చించి, ఆనందపురం మండలం శిర్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ వచ్చేందుకు ఎంతగానో శ్రమించారని కొనియాడారు. కార్యక్రమంలో రామరాజు, అప్పలనాయుడు, అప్పల రమణ, అప్పారావు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాలో 215 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం నిర్వహించిన మెగాజాబ్‌మేళాలో 215 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని సంస్థ జిల్లా అధికారి చాముండేశ్వరరావు తెలిపారు. టెన్త్, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, బి.టెక్ చదివిన 680 మంది యువత జాబ్ మేళాకు హాజరుకాగా, 12 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికలు చేశారన్నారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ సిహెచ్.మురళీకృష్ణ మాట్లాడుతూ, జాబ్ క్యాలెండర్ ప్రకారం మరిన్ని ఉద్యోగమేళాలు నిర్వహిస్తామన్నారు. జిల్లా ప్లేస్ మెంట్ అధికారి రమేష్‌నాయుడు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తరలించాలని వినతి

మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న జెఎసి నేతలు

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 76వ వార్డులోని డంపింగ్ యార్డ్‌ను వేరే చోటికి తరలించాలని, గంగవరం పోర్టు కాలుష్యం నివారించాలని, పోరాట కమిటీ జెఎసి నాయకులు, వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మేయర్, కమిషనర్లకు సోమవారం వినతిపత్రం అందజేశారు. డంపింగ్ యార్డ్‌తో 16 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీంతోపాటు గంగవరం పోర్టు కాలుష్యం ప్రజలను తీవ్ర అనారోగ్యాలకు గురిచేస్తోందన్నారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళితే సానుకూలంగా స్పందించారన్నారు. వైసిపి నేత రంభ నారాయణమూర్తి, సిపిఎం నేత ఎం రాంబాబు, సిపిఐ నేత సత్యనారాయణ, జనసేన నేత గోవిందరావు, నావస్ అపార్ట్‌మెంట్ అధ్యక్షులు అశోక్, రామచంద్రనగర్ అధ్యక్ష కార్యదర్శులు, నారాయణరావు, డి రమణ, రమేష్‌గిరి, కమలాకర్ పాల్గొన్నారు..

సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో వార్డులోని ప్రజా సమస్యలపై స్థానిక టిడిపి నేతలు జెడ్‌సి బమ్మి అయ్యప్పనాయుడుకు సోమవారం జోనల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సంత పేట ఎస్‌సి కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం, గణేష్ థియేటర్ నుంచి పెద్ద చెరువు వరకు ఆక్రమణల తొలగింపు, పాత ఆంధ్రాబ్యాంక్ జంక్షన్ వద్ద బస్‌షెల్టర్ నిర్మాణం, పాత పోస్టాఫీస్ ఎదురుగా నిరుపయోగంగా ఉన్న బస్‌షెల్టర్ వినియోగంలోకి తేవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో టిడిపివార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు మద్దిల సుబ్బారావు, తెలుగు యువత సెక్రటరీ దండి వెంకటేష్ ఉన్నారు.

పిజిఆర్ఎస్‌లో 9 అర్జీలు

భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో 9 అర్జీలు అందినట్లు జెడ్‌సి బమ్మి అయ్యప్పనాయుడు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి 4, ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక విభాగానికి రెండేసి, యుసిడి విభాగానికి సంబంధించి ఒక అర్జీ వచ్చిందని, వాటిని తదుపరి చర్యలకు సంబంధిత విభాగాల అధికారులకు పంపించినట్లు తెలిపారు

కొండవాలు సమస్యలపై వినతి

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 48వ వార్డులో మౌలిక వసతులు కల్పించాలని ఆ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు యాదవ్ కోరారు.సోమవారం పిజిఆర్ఎస్‌లో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, మేయర్ పీలా శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు వార్డు పరిధిలోనికొండవాలు ప్రాంతంలో వీధి దీపాలు సరిగ్గా లేకపోవడం వలన చిల్లర దొంగతనాలు, ఆకతాయిలు, మందుబాబుల ఆగడాలు, విష సర్పాల సంచారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొండవాలు ప్రాంతంలో 20 రింగ్ పోల్స్, 50 సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇటీవల వాటర్ సప్లయ్ కార్మికులు సమ్మెతో కొండవాలులో కుళాయి నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఈ నేపథ్యంలో ఇలాంటి పరిస్థితుల్లో నీటి ఇబ్బందులు లేకుండా మంచినీటి బోర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందిరానగర్, బాపూజీనగర్, ,రామకృష్ణ నగర్, నీలకంఠనగర్, శివలింగపురం, పల్నాటి కాలనీ, శ్రీనివాస్‌నగర్, జై భారత్‌నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట మంచినీటి బోర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

పాండ్రంగిని సందర్శించిన పర్యాటక అధికారులు

ప్రజాశక్తి -పద్మనాభం: ఈనెల 4న అల్లూరి జయంతి నేపథ్యంలో ఆయన స్వగ్రామం. మండలంలోని పాండ్రంగిని సోమవారం టూరిజం అధికారులు సందర్శించారు. అల్లూరి జయంతి నిర్వహణ ఏర్పాట్లపై పరిశీలనకు వచ్చినట్లు తెలుస్తోంది. స్థానిక పంచాయతీ కార్యదర్శి, కూటమి నేతలు పాల్గొన్నారు. అయితే దీనిపై స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలు, ఇతర నేతలకు ఎటువంటి సమాచారం లేదని అంటున్నారు.

దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

ఫార్మాసిటీలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కోటేశ్వరరావు, గనిశెట్టి, కార్మికులు

ప్రజాశక్తి-పరవాడ : లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ జులై 9న జరుగు దేశవ్యాప్తంగా కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు పరవాడ ఫార్మాసిటీలో సమ్మె జయప్రదానికై కార్మికుల జనరల్ బాడీ మీటింగ్ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్పులు చేసే చర్యలు విరమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, నాయకులు కె.పోతి నాయుడు, పి.చిన్నారావు,

రాంబిల్లిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వెంకనాయుడు, చిరంజీవి, రాము, వెంకట తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి : జులై 9న జరుగు దేశ వ్యాప్త సమ్మెపై ముద్రించిన వాల్ పోస్టర్‌ను సోమవారం రాంబిల్లిలో సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేవుడు నాయుడు, మండల కన్వీనర్ చందక రామకృష్ణ, ముఠా, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

అనకాపల్లి : 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం అనకాపల్లి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కాంట్రాక్ట్ వర్కర్స్, టైం స్కేల్ వర్కర్స్‌తో గేట్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు అనకాపల్లి మండల కన్వీనర్ పిఎస్‌వి.పరమేశ్వరరావు రైతు సంఘం నాయకులు కె.తేలయ్యబాబు, టైం స్కేల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వారాధి సత్యనారాయణ, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

భోజన కార్మికుల సమ్మె నోటీసు

ఆనందపురం : లేబర్ కోడ్స్ రద్దు, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌తో ఈనెల 9న దేశవ్యాప్త కార్మిక సమ్మెలో పాల్గొంటున్నట్లు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం, సిఐటియు నేతలు వెల్లడించారు. సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇఒకు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్ నారాయణమ్మ, దొంతల రాము, రత్నం, మాధవి, అప్పలనారాయణమ్మ, త్రినాథ్,

మాట్లాడుతున్న సిఐటియు నేత పరమేశ్వరరావు

ప్రమీల, బి లక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు మెడికల్ రిప్స్ మద్దతు

విశాఖ కలెక్టరేట్ : దేశవ్యాప్తంగా ఈ నెల 9వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ మద్దతు తెలిపింది. ఈ మేరకు మెడికల్ రిప్స్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పి.వి.సుధాకర్ ఆధ్వర్యాన పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి డి.స్రవంత్, రాష్ట్ర కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి పాల్గొన్నారు.

ఎంఇఒకు సమ్మె నోటీసు ఇస్తున్న మిడ్డేమీల్స్ కార్మికులు

జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం అమలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి : మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం పథకం అమలు చేయాలని, లేకుంటే పర్మినెంట్ చేయాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 27లో పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం అమలు చేయాలని ఇచ్చిందని, దీనికి భిన్నంగా మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా సచివాలయం డేటాలో ఉండడంతో తల్లికి వందనం అమలు కావడం లేదని వాపోయారు. తక్షణమే ఔట్ సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగి అనే పదాన్ని తొలగించాలని, తల్లికి వందనం, పెన్షన్ వంటి సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జోనల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై శివ, అజయ్, బి రాము, నూకరాజు, సంతోష్, అమ్మాజీ కార్మికులు పాల్గొన్నారు.

నూతన విద్యార్థులకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రైవేట్ విద్యాసంస్థలను విడిచిపెట్టి మామిడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరిన 47 మంది విద్యార్థులకు సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి గులాబీ పువ్వు ఇచ్చి స్వాగతించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం హెచ్‌బి.శ్రీధర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో తమ పాఠశాలలో 160 మంది విద్యార్థులు ప్రవేశం పొందగా, వారిలో 47 మంది వివిధ ప్రైవేట్ విద్యాసంస్థలను విడిచిపెట్టి ఇచ్చిన వారు ఉన్నారని తెలిపారు. తమ పాఠశాల ఉపాధ్యాయులు చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేస్తున్నారని చెప్పారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయ్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటు తమ హైస్కూల్‌లో విద్యాబోధన కొనసాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు, నారాయణరావు, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, కరుణ జ్యోతి, వసంతరావు, లక్ష్మి, జి.లక్ష్మి, శ్రీను, వరప్రసాద్, ఈశ్వర్ బాబు, నాగమణి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎఎంఎఎల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయబాబు అన్నారు. కళాశాలలో సోమవారం మాదకద్రవ్యాల నిరోధంపై అనకాపల్లి సీడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఉంటామని విద్యార్థులంతా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ డి అడిక్షన్ సెంటర్ ప్రాజెక్టు ఇన్చార్జ్ వి. సూర్య ప్రకాష్, కోఆర్డినేటర్లు నాగేశ్వరరావు, శ్యామల, పాల్గొన్నారు.

జిల్లా అధికారుల సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా అధికారుల సర్వసభ్య సమావేశం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. వివిధ అంశాలపై చర్చ అనంతరం జిల్లా అధికారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా డిఆర్‌ఒ సత్యనారాయణ, అధ్యక్షులుగా ముఖ్య ప్రణాళికాధికారి జి.రామారావు, ఉపాధ్యక్షులుగా డిపిఒ సందీప్, ప్రధాన కార్యదర్శిగా డిఆర్‌డిఎ పీడీ శచీదేవి, జాయింట్ సెక్రటరీగా డ్వామా పీడీ పూర్ణిమాదేవి, కోశాధికారిగా జిల్లా పౌర సరఫరాల అధికారి కెవిఎల్ఎన్ మూర్తి, కార్యవర్గ సభ్యులుగా ఎస్‌డిసి రమామణి, డిఈఓ అప్పారావు నాయుడు, ఎపిఎంఐఎస్-ఎస్‌పి సూర్యప్రకాష్ ఎంపికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌ను కలిశారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కార్యవర్గం

కెజిబివి ప్రిన్సిపల్‌ను అవమానించిన చోడవరం ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం వడ్డాది కెజిబివి ప్రిన్సిపాల్ అన్నపూర్ణపై మానసిక వేధింపులు చేసిన, అవమానించిన చోడవరం ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థినులకు అత్యధికంగా సీట్లు ఇచ్చినట్లు ప్రిన్సిపల్ తెలియజేశారని పేర్కొన్నారు. కాని సిఫార్సు చేసిన వారికి సీట్లు కేటాయించలేదని చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు ప్రిన్సిపల్ అన్నపూర్ణను తన ఆఫీసుకు పిలిపించుకొని 50 మంది తన అనుచరుల మధ్యలో సుమారు 4 గంటల పాటు నిలబెట్టి ఇష్టానుసారంగా అవమానకరంగా మాట్లాడడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆమె అక్కడికక్కడే కళ్ళు తిరిగిపడిపోయారని తెలిపారు. ఒక ప్రజా ప్రతినిధిగా అధికార దుర్వినియోగంతో ఒక మహిళా అధికారి గౌరవాన్ని దెబ్బతీయడం సరికాదన్నారు. అడ్మిషన్లు మెరిట్ ప్రాతిపదికన జరగకపోతే డిపార్ట్‌మెంట్ అధికారులతో ఎంక్వైరీ చేయించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి తప్ప ఇలా ఎమ్మెల్యే చట్టాన్ని తన చేతిల్లోకి తీసుకొని వ్యవహరించడం తగదన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకొని ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని, మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని లోకనాథం డిమాండ్ చేశారు.

భారీ వాహనాలను నియంత్రించాలి

ప్రజాశక్తి-మునగపాక : అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు మార్గంలో భారీ వాహనాల రాకపోకలను నియంత్రించి ప్రమాదాలను అరికట్టాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ డిమాండ్ చేశారు. మునగపాకలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భారీ లోడుతో వచ్చే వాహనాల వల్ల గతంలో ప్రమాదాలు జరిగి చాలా మంది క్షతగాత్రులు కావడం, ప్రాణాలు కోల్పోవడం జరిగిందని గుర్తు చేశారు. దీనిపై అఖిలపక్షం పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో రాత్రి 10 నుండి ఉదయం 7 గంటల వరకు మాత్రమే భారీ వాహనాలు తిరిగేందుకు అనుమతినిస్తూ హామీ ఇచ్చారని, రెండు నెలల గతకముందే ఆ హామీను ఉల్లంఘించి వాహనాలు తిరుగుతున్నాయని పేర్కొన్నారు. దీనిపై పోలీసు, ఆర్టీవో అధికారులు స్పందించి గతంలో ఇచ్చిన సమయాలలోనే వాహనాలు తిరిగేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వైసిపి నాయకులు దిమ్మల అప్పారావు, భీశెట్టి గంగ అప్పలనాయుడు, కాండ్రేగుల జగన్, నరాలశెట్టి సత్యనారాయణ, ఆడారి కాశీబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ ఆత్మీయ సత్కారం

సోషల్ ఫారెస్టు అధికారి లక్ష్మణ్ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్

అనకాపల్లి జిల్లా సోషల్ ఫారెస్ట్ అధికారి గంపా లక్ష్మణ్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. పెంటకోట కన్వెన్షన్ హాల్లో సోమవారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారిగా 40 ఏళ్ల పాటు విశేష సేవలు అందించారని కొనియాడారు. వనశౌర్య పతకంతో పాటు అనేక అవార్డులు అందుకోవడం అతని పనితీరుకు నిదర్శనమని చెప్పారు. లక్ష్మణ్‌తో పాటు ఆయన సతీమణి లక్ష్మిని సిబ్బంది, అధికారులు ఘనంగా సత్కరించారు.

అనకాపల్లి : జిల్లా పోలీసు శాఖలో సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందిన ఎలమంచిలి రూరల్ అదనపు ఎస్సై ననేపల్లి సత్యనారాయణ, సిసిఎస్ ఎస్సై నట్టి సత్యనారాయణ, అనకాపల్లి ట్రాఫిక్ అదనపు ఎస్సై షేక్ రషీద్, పి.సి.ఆర్ ఎస్సై షేక్ మదీనా వల్లి, డిసిఆర్‌బి ఏఎస్సై జి.అర్జున రావు, పరవాడ ఏఎస్సై బి.ఎర్రు నాయుడు, జిల్లా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బి.వరలక్ష్మి తదితరులకు ఎస్పీ తుహిన్ సిన్హా దుస్సాలువలు కప్పి జ్ఞాపికలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, ఏఓ ఏ.రామ్‌కుమార్, ఇన్స్పెక్టర్లు ఎస్.లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, ఎస్.బాలసూర్యరావు, టి.లక్ష్మి, కె.అప్పలనాయుడు, బి.రామకృష్ణ, ఎస్సైలు బి.సురేష్ బాబు, పి.రమేష్, పి.కామేశ్వరరావు, ఎస్.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూనియర్ అసిస్టెంట్ చెక్క అప్పారావు పదవీ విరమణ సందర్భంగా ప్రిన్సిపల్ సీతాలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవి, డాక్టర్ నివేదిత, వివిఎస్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లారెన్స్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులను సన్మానిస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

అప్పారావు దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

కెజిబివి ప్రిన్సిపల్ అన్నపూర్ణకు జెడ్‌పిటిసి పరామర్శ

ప్రజాశక్తి-వడ్డాది : ఉద్యోగులపై కూటమి నాయకుల వేధింపులు, బెదిరింపులు తగవని జెడ్పిటిసి దొండా రాంబాబు, వైస్ ఎంపిపి దొండా నారాయణ మూర్తి, డిసిసిబి మాజీ డైరెక్టర్ కోవెల జనార్ధనరావు పేర్కొన్నారు. మూడు రోజుల క్రితం కూటమి నేతల వేధింపుల వల్ల తీవ్ర అస్వస్థతకు గురైన వడ్డాది కెజీబీవీ ప్రిన్సిపల్ అన్నపూర్ణను సోమవారం వారు అనకాపల్లిలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని కూటమి నేతలు మహిళా ఉద్యోగుల పట్ల అనుచితంగా ప్రవర్తించి మానసిక క్షోభకు గురిచేస్తే వైసిపి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కూటమినేతలు ఇప్పటికైనా ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలని సూచించారు.

నిర్వాసితులకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఇవ్వాలి

ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి, అనకాపల్లి రూరల్

అనకాపల్లి- అచ్యుతాపురం రోడ్డు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పూర్తి స్థాయి నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ బాధితుల సంఘం ఆధ్వర్యాన సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. వీరికి మద్దతు తెలియజేసిన సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరావు మాట్లాడుతూ విఎంఆర్డీఏ నిర్వహించిన గ్రామ సభల్లో స్థలాలు, ఇల్లు, షాపులకు టీడీఆర్‌లు వద్దని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని చేసిన తీర్మానాలను పక్కనపెట్టడమంటే గ్రామ సభలకు విలువలేకుండా చేయడమేనని పేర్కొన్నారు. తమ అనుయాయులను టీడీఆర్‌లకు ఒప్పించి నిర్వాసితుల ఐక్యతను దెబ్బతీయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వం గజానికి రూ.15వేలు నుండి రూ.25వేలు ఇస్తామని నిర్వాసితుల నుండి సంతకాలు తీసుకుందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు గత ప్రభుత్వం కంటే ఎక్కువ ప్రయోజనం కల్పించకపోగా, మరింత నష్టం తెచ్చిపెడుతోందని విమర్శించారు. నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించకుండానే రోడ్డు విస్తరణ పనులు చేయడం అన్యాయమన్నారు. టీడీఆర్ బాండ్లు ఆలోచన మానుకొని నగదు చెల్లింపులు చేయకపోతే నిర్వాసితులతో కలిసి రోడ్డు విస్తరణ పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం

ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

కన్వీనర్ ఆర్.రాము, కో కన్వీనర్ కే.రామ సదాశివరావు, రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, ఎస్.బ్రహ్మాజీ, బుద్ధ రంగారావు, శరగడం జగ్గారావు, ఆడారి శివ, రామకృష్ణ, సరిస శివ, ఎస్.కనుమనాయుడు పాల్గొన్నారు.

ప్రోగ్రెసివ్ డిజైన్ థింకింగ్‌తో దేశాభివృద్ధి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రోగ్రెసివ్ డిజైన్ థింకింగ్‌తో దేశ అభివృద్ధి సాధ్యమని హైదరాబాద్ డెల్టా మార్ఫ్ టెక్నాలజీస్ చీఫ్ స్ట్రాటజీ అండ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ చంద్రశేఖర్ దర్శక అన్నారు. స్థానిక దైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎఐసిటి ఈ సహకారంతో అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం జూన్ 30 నుంచి జూలై 5 వరకు జరుగుతుంది. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్ర శేఖర్ దర్శక మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా టీచింగ్‌లో ఇంకా మెళుకువలు మెరుగుపరుచుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ అసోసియేట్ డైరెక్టర్ అఫ్ అసెంచర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్ సురేష్ అడిగా, ఎఫ్‌డిపి కోఆర్డినేటర్, సిఎస్ఈ విభాగం అధిపతి డాక్టర్ కె.సుజాత, వివిధ రాష్ట్రాల నుంచి 50 మంది ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు 313 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు 313 అర్జీలు వచ్చాయి. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, డిఆర్ఒ వై.సత్యనారాయణరావు, కెఆర్ఆర్‌సీ పత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్ సుబ్బలక్ష్మి, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామమణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా గృహ నిర్మాణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస్, శచిదేవి, పూర్ణిమదేవి, డిఇఒ జి. అప్పారావు నాయుడు, ఎక్సైజ్ అధికారి వి.సుదీర పాల్గొన్నారు.

ఎస్పి కార్యాలయంలో 25 ఫిర్యాదులు

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 25 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వారితో చర్చించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఎస్ఐ డి.వెంకన్న, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పాడి రైతులకు పశుదాణా గిన్నెలు పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలం మల్లాం గ్రామంలో 300 మంది పాడి రైతులకు విశాఖ డెయిరీ సమకూర్చిన పశుదాణా గిన్నెలను సోమవారం చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ, ఎంపిపి దాకారపు నాగేశ్వరిదేవి, టిడిపి మండల అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ గోలగాన రాజారావు, సర్పంచ్ బర్ల శివ, ఎంపిటిసి కంచిపటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని ఆర్.శివరాంపురం పంచాయతీ పరిధి అప్పంపాలెం గ్రామంలో నూతనంగా 20 వేల లీటర్ల సామర్థ్యం గల మంచి నీటి ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ, ఎంపీపీ దాకారపు నాగేశ్వరి దేవి, టిడిపి మండల అధ్యక్షులు కోటేశ్వరరావు, నాయకులు దేవర తాతారావు పాల్గొన్నారు.

నవోదయకు పిఎంఎన్ స్కూల్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం విజయ రామరాజు పేట గ్రాయానికి చెందిన రాపేటి హిమేష్ కొమ్మాది నవోదయ స్కూల్‌కు 2వ జాబితాలో ఎంపికైనట్లు పిఎమ్ఎన్ స్కూల్ ప్రిన్సిపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిఎంఎన్ స్కూల్‌లో చదువుతున్న హిమేష్ నవోదయకు ఎంపిక కావడం పట్ల యాజమాన్యం అభినందనలు తెలిపింది.

రేపు వైసిపి పెందుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం

ప్రజాశక్తి- సబ్బవరం : వైసిపి పెందుర్తి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జులై 2న ఇరువాడలోని జిఎస్ కన్వెంక్షన్‌లో జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి అన్నంరెడ్డి అదీప్ రాజ్ తెలిపారు. ఇరువాడలోని పార్టీ కార్యాలయంలో సోమవారం మండల నాయకులతో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బోకం రామునాయుడు, గండి రవికుమార్, కర్రి బాబు, అచ్చంనాయుడు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

3న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని నాగులపల్లి గ్రామంలో జులై 3న ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విశాఖ శంకర్ ఫౌండేషన్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జనసేన మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం పిలుపునిచ్చారు. జనసేన ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల కన్వీనర్ సుందరపు వెంకట సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు సందర్భంగా ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

నిరంతర విద్యుత్ సరఫరా

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు
ప్రజాశక్తి కథనానికి స్పందించిన ఎలక్ట్రికల్ ఎఇ

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని చౌడువాడ గ్రామంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేసి తాగునీటి పంపు హౌస్‌ల ద్వారా నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, వ్యవసాయ మోటార్లకు 9 గంటల విద్యుత్తు అందిస్తామని ఎలక్ట్రికల్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. చౌడువాడలో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడంతో తాగునీటి పంపు హౌస్‌ల ద్వారా గ్రామంలో కుళాయిల ద్వారా తాగునీటి సరఫరాకు అంతరాయం, పశువులకు కూడా నీటి కొరత ఏర్పడడంపై 'తరచూ విద్యుత్ నిలుపుదలతో తాగునీటి ఇబ్బందులు' శీర్షికన ప్రజాశక్తి ఆదివారం ప్రచురించిన కథనానికి ఎలక్ట్రికల్ ఎఇ స్పందించారు. ఇక నుండి అలా జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. చౌడువాడ గ్రామం నుంచి పంపు హౌస్‌లకు విద్యుత్ వెళ్లే లైన్‌లో చెట్లు ఉన్నాయని, ఏమాత్రం వర్షం పడినా, గాలి వీచిన విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. గ్రామంలో ఉన్న తమ సిబ్బంది గృహాలకు విద్యుత్ సరఫరా అందజేసి పొలాలకు వెళ్లే విద్యుత్తు పట్ల శ్రద్ధ తీసుకోకపోవడం ఇప్పటికే తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలకు విద్యుత్ వలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని తమ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు ఎలక్ట్రికల్ ఏఈ తెలిపారు.

ఎపిఆర్ఎస్ఎ భవన నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా కొత్తూరు ఎఎంఎఎల్ కళాశాల జంక్షన్ దగ్గర్లో అనకాపల్లి జిల్లా ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఎపిఆర్ఎస్ఎ) నూతన భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రజలకు చేరువగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎపిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ వైఎస్‌వికెజిఎస్ఎల్. సత్యనారాయణరావు, ఆర్‌డిఒ షేక్ ఆయిషా, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి రాజేష్, ఏపీ వీఆర్వో సంఘ రాష్ట్ర అధ్యక్షులు చంటి, ప్రధాన కార్యదర్శి జి.అనుపమ, ఏపీ జేఏసీ జిల్లా ఛైర్మన్ ఎస్ఎస్‌విఎస్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు పీవీ రత్నం, కార్యదర్శి ఎలమంచిలి శ్రీరామ్మూర్తి, ఏపీ వీఆర్వో సంఘ నాయకులు ఈర్లే శ్రీరామ్మూర్తి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

గంజాయి కేసులో 14 ఏళ్ల జైలు

ప్రజాశక్తి-అనకాపల్లి : గంజాయి కేసులో నిందితుడు నెల్ల తేజమూర్తికి 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక లక్ష 40 వేల రూపాయలు జరిమానా విధిస్తూ విశాఖపట్నం మెట్రోపాలిటన్ ఫస్ట్ అదనపు జిల్లా కోర్టు తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముద్దాయి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు బీడీ కాలనీకి చెందిన నెల్ల తేజ మూర్తి 2019 ఫిబ్రవరి 3న తుని నుంచి అనకాపల్లి వైపు వ్యాన్లో వస్తుండగా ఎలమంచిలి జాతీయ రహదారిపై బిపిసిఎల్ పెట్రోల్ బంకు వద్ద ఎస్సై నారాయణరావు వాహనాన్ని తమ సిబ్బందితో ఆపి తనిఖీ చేసారు. సుమారు 200 కిలోల గంజాయిని గుర్తించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నేరం రుజువు కావడంతో సదరు కోర్టు జైలు శిక్ష జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్టు ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

చిట్టీల పేరుతో మోసం కేసులో నిందితుల అరెస్టు

పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న బాధితులు

ప్రజాశక్తి-కె.కోటపాడు : చీటీల పేరుతో మోసం చేసి కోట్లాది రూపాయలతో ఉడాయించిన మహిళను, మరో ఇద్దరిని స్థానిక పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. మండలంలోని చౌడువాడలో పెద్దిరెడ్ల పద్మజ రకరకాల చీటీలు నిర్వహించి ఆ డబ్బుతో పరారు కావడంతో సుమారు 200 మంది బాధితులు పోలీసులను ఆశ్రయించిన విషయం విధితమే. దీనిపై కేసు నమోదు చేసిన కె.కోటపాడు పోలీసులు నిందితురాలు పెదిరెడ్ల పద్మజను, ఆమె కుమారుడిని, గ్రామంలో వారితో సన్నిహితంగా ఉన్న బాపనయ్య అనే వ్యక్తిని అరెస్టు చేశారు. నిందితులను సోమవారం పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన విషయం తెలుసుకున్న బాధితులు అక్కడకు చేరుకొని తమ సొమ్ము ఎలాగైనా ఇప్పించాలని ధర్నా చేపట్టారు. ఇదే సమయంలో నిందితురాలు పద్మజను అరెస్టు చేస్తే తనకు రావలసిన రూ.3 లక్షల సొమ్ము రాదన్న భయంతో బాధితుడు ఇసరపు పైడ అప్పారావు అనే వ్యక్తి ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పూనుకున్నాడు. తోటి బాధితులు ఆయన ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. తమ సొమ్ములు ఇప్పించాలని బాధితులు కోరడంతో సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, మరికొందరు పెద్దలు పద్మజతో మాట్లాడారు. తన వద్ద కేవలం కొద్ది మొత్తం మాత్రమే ఉందని, తకు కూడా అనేకమంది నుండి ఎక్కువ మొత్తంలో డబ్బులు రావాల్సి ఉందని, అవి వసూలు చేసుకుని బాధితులు తీసుకోవాలని కోరింది. విషయం తెలుసుకున్న అనకాపల్లి డిఎస్‌పి శ్రావణి, సిఐ పైడిపునాయుడు హుటాహుటిన వచ్చి బాధితులు ఎటువంటి ఆత్మహత్యలకు పూనుకున్నా మరో కేసు నమోదు అవుతుందని హెచ్చరించారు. ఆలస్యమైనా అందరికీ న్యాయం జరుగుతుందని వారు సర్దిచెప్పారు.

లా విద్యార్థిని సామూహిక అత్యాచారంపై నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : కలకత్తాలోని లా కాలేజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచార చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అనకాపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లా హర శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట సోమవారం నిరసన తెలిపారు. ఆడపిల్లలపై దారుణాలకు పాల్పడుతున్న వారిని ప్రభుత్వం చట్టపరంగా కఠిన శిక్షలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసిషన్ ఉపాధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు, సెక్రటరీ బంధం వెంకట రమణ, లైబ్రరీ సెక్రెటరీ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు ఎంజెవిఎన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర జిఎస్‌టి, రెవెన్యూ వసూలు వేగవంతం

సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్ర జిఎస్‌టి, రెవెన్యూ వసూలు వేగవంతం చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ వై కిరణ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాటడుతూ రాష్ట్ర వస్తూ సేవల పన్ను (జీఎస్టీ) రెవెన్యూ వసూళ్ల మరింత ప్రగతి సాధించాలనే ఉద్దేశంతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. జీఎస్టీ పరిధి వలయానికి వెలుపల ఉన్న వారిని పన్నుల పరిధిలోకి తీసుకురావడానికి వీలుగా జిల్లా పరిశ్రమల శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. పాత బకాయిదారులను తక్షణమే గుర్తించాలని, జిల్లాలో వస్తు సేవల పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని, బకాయిదారుల ఆస్తులను గుర్తించడంలో జీఎస్టీ అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ అపర్ణ, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుధీర్, జిల్లా స్టాంప్స్, రిజిస్ట్రేషన్ అధికారి మన్మధరావు, జిల్లా భూగర్భ గనులు శాఖ అధికారి ఎం. శ్రీనివాస్, జిల్లా పర్యాటక శాఖ అధికారి కె మనోరమ, జిల్లా పౌర సరఫరాల అధికారి కెవిఎల్ఎన్ మూర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ కె సత్యనారాయణ, ఎంపీడీఓలు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పిల్లా హర శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బంధం వెంకటరమణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బార్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులను గత పాలకవర్గం శాలువాతో సత్కరించింది. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ జగపతి, స్పోర్ట్స్ సెక్రటరీ మోహన్, లైబ్రరీ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ పిడిఎస్‌ఓ నాయకులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.భాస్కర్ మాట్లాడుతూ అనకాపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్సీ మహిళా వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

హోం మంత్రి అనిత

ప్రజాశక్తి -నక్కపల్లి:స్థానిక హోం మంత్రి క్యాంప్ కార్యాలయంలో నక్కపల్లి మండలానికి చెందిన అమలాపురం, కాగిత, వేంపాడు, డి.ఎల్.పురం, నెల్లిపూడి గ్రామాల రైతులు, మత్స్యకారులతో మంత్రి అనిత ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులతో అనేక అంశాలపై హోం మంత్రి అనిత చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక అని, వారి శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. తాను ఎల్లప్పుడూ పాయకరావుపేట నియోజకవర్గ అభివబుద్ధి కోసమే ఆలోచిస్తున్నానని చెప్పారు. 2014 నుండి 2019 వరకు టిడిపి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేసామన్నారు. అప్పట్లో 4 వేల ఎకరాల భూమిని అభివృద్ధి కోసం సమీకరించాం అని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి అంతరాయం కలిగిందని, ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సీఎం చంద్రబాబు నక్కపల్లి స్టీల్ ఫ్లాంట్ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నట్టు తెలియజేశారు. స్టీల్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు, ఆర్థికాభివృద్ధి జరుగుతుందన్నారు. అమరావతిలో రైతులు 33 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం సమర్పించిన త్యాగం అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.ప్రభుత్వం కాగిత, ఉద్ధండపురం గ్రామాల్లో టౌన్ షిప్‌ల నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, ప్రజల అమోదం తరువాతే భూములు తీసుకునే ప్రక్రియ కొనసాగుతుందనీ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని, అందుకే రైతులు, మత్స్యకారులు సహకరించాలని హెూం మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ రమణ , ఏపీఐఐసీ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ అనిత, తహసిల్దార్ నరసింహామూర్తి,నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అనిత

విత్తనాలు ఇస్తున్న నేతలు

వరి విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :మండలంలో చెట్టుపల్లి గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రం వద్ద వ్యవసాయ అధికారిని అహల్య, కూటమి నాయకుల చేతుల మీదగా వరి విత్తనాల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన విశాఖ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు చక్రవర్తి, వైస్ ఎంపీపీ రత్నం రమణ, సర్పంచ్ గజాల సూరిబాబు, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మట్టా సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కలిమి సత్తిబాబు పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలోని పప్పుశెట్టిపాలెం గ్రామంలో సోమవారం రైతులకు విత్తనాలను ఉప సర్పంచ్ మాకిరెడ్డి వరహాలబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లపు కొండలరావు, నానిబాబు, సన్యాసినాయుడు, రామకృష్ణ, మణికంఠ, నక్క అప్పలనాయుడు, అప్పారావు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారానికి చర్యలు

-కౌన్సిలర్ పద్మావతి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: స్థానిక మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న ధర్నాతో నర్సీపట్నంలో తాగునీటి సమస్యపై కౌన్సిలర్ పద్మావతి స్పందించారు. ప్రజాశక్తిలో ఈనెల 30న తాగునీటికి అవస్థలు కథనం ప్రచురణ కావడంతో సోమవారం జరిగిన సాధారణ మునిసిపల్ సమావేశంలో కార్మికుల విషయ పై చర్చించారు. అనంతరం కార్మికుల నిరసన దీక్ష శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లతో కలిసి సందర్శించి కార్మికులకు సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ విషయం గురించి ఇప్పటికే చర్చించడం జరిగిందని స్పీకర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లామన్నారు. దీంతో స్పీకర్ సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకెళ్తున్నారని త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం జరుగుతుందని ఆమె కార్మికులకు భరోసా కల్పించారు.

తడి,పొడి చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి -చీడికాడ:మండలంలోని పెద్దగోగాడ, జి కొత్తపల్లి పంచాయతీ గ్రామాలలో చెత్త సేకరణ, పారిశుధ్య పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.హేమసుందరరావు, డిప్యూటీ ఎంపీడీ చంద్రశేఖర్ పరిశీలించారు. ఓవర్ హెడ్ ట్యాంక్ లను పరిశీలించి క్లోరోనేషన్ ప్రక్రియపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం లో భాగంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కారణంగా వాటర్ ట్యాంకులో క్లోరైనేషన్ చేసి ప్రజలకు మంచినీటి సరఫరా చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పి. గోపి, ఏ సన్యాసిరావు, సిహెచ్. స్రవంతి పాల్గొన్నారు.

ఎంపిడిఒకు ఘన సత్కారం

ప్రజాశక్తి- కోటవురట్ల: మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు పలువురు అధికారులు, నాయకులు ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈవోపీఆర్డి రఘురాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు నాయకులు పాల్గొన్నారు. రెండు సంవత్సరాల పాటు ఎంపీడీవో పదవి చేపట్టి మండలానికి పలు సేవలు అందించిన ఆయనకు ఎంపీడీవో అప్పలనాయుడు సహా మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మండల టిడిపి అధ్యక్షులు లింగన్న నాయుడు, వైసిపి మండల అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ దత్తుడు రాజు సత్కరించారు. శేష జీవితం ప్రశాంతంగా కొనసాగించాలని పలువురు తెలిపారు.

2న వైసిపి సమావేశం

ప్రజాశక్తి- రావికమతం:రావికమతం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తత స్థాయి సమావేశం ఈనెల 2న నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మహలక్ష్మి నాయుడు, ఎంపీపీ పైల రాజు మాట్లాడుతూ జూలై 2న మండల కేంద్రం తిరుమల ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసే రావికమతం మండల కార్యకర్తల సమావేశానికి నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త, చోడవరం మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ హాజరు కానున్నారని ఆయన తెలిపారు.

మొక్కలు ఇస్తున్న సర్పంచ్

తట్టబందలో మొక్కల పంపిణీ

ప్రజాశక్తి- రావికమతం: మండలంలోని తట్టబంద గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పలు రకాల మొక్కలను సర్పంచ్ గోకివాడ రమణ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా పొలాలలో ఫారం పాండ్స్ ఏర్పాటు చేసుకున్న రైతులకు కొబ్బరి, సపోటా, మామిడి వంటి ఆరు రకాలు మొక్కలు అందించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. రైతులందరూ వీటిని నాటుకొని పూర్తి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వియ్యపు నూకరాజు పాల్గొన్నారు.

మాట్లాడతున్న ఎస్సై తారకేశ్వరరావు

వారపు సంతలో వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ మండలం కృష్ణదేవిపేట వారపు సంతలో కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వాహనాలను సీజ్ చేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మట్ ధరించాలని వివరించారు. వారపు సంతలో అధిక లోడింగ్ చేస్తున్న ఆటోలపై కేసులు నమోదు చేశారు.

రోలుగుంట రోడ్డులో గుంతలను కప్పండి

సిపిఎం ఆధ్వర్యంలో వినూత్న నిరసన

ప్రజాశక్తి-రోలుగుంట:మండల కేంద్రంలో బిఎన్ రోడ్డుపై ఏర్పడ్డ గొయ్యిలను పూడ్చాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఆ గోతుల్లో నీటిలో చేపల వేట సాగిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే.గోవిందరావు మాట్లాడుతూ, ఈ రోడ్డుపై చోడవరం నుండి నర్సీపట్నం, తుని వెళ్లే వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు రోజు ప్రయాణిస్తుంటారన్నారు. ఈ గొయ్యిలకు భయపడి ద్విచక్ర వాహనదారులు, ఆటోలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ గెలిసిన వెంటనే మొట్టమొదటిసారిగా బిఎన్ రోడ్డును వెంటనే నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని, ఆ హామీ అమలు చేయకపోవడంతో 108 వెళ్లడానికి అవకాశం లేదన్నారు. ఇప్పటికైనా తక్షణమే గొయ్యిలు పోల్చకపోతే అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. తక్షణమే అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలన్నారు. నేటికీ సంవత్సరం అవుతున్నా ఎటువంటి హామీని అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, గ్రీన్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గెమ్మెల వాసు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న సిపిఎం నేతలు

పాత సామగ్రి వేలం

ప్రజాశక్తి-మాడుగుల:స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తాగునీటి బోర్ల పాత సామానులను ఎంపీడీవో కొంకి అప్పారావు ఆధ్వర్యంలో సోమవారం వేలంపాట నిర్వహించారు. 5 వేలు రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించి ఆరుగురు ఈ వేలంపాటలో పాల్గొన్నారు. రావికమతం గ్రామానికి చెందిన బి.శ్రీను పాత ఇనప పైపులను కిలో 54 రూపాయలు, ఇత్తడి సామాను కిలో 450 రూపా యలు చొప్పున పాడి దక్కించుకున్నారు. మిగిలిన ఇనుప వ్యర్థాలను పోతనపూడి అగ్రహారం గ్రామానికి చెందిన ఎం. వెంకటరమణ కిలో 32 రూపాయల చొప్పున పాడుకున్నారు. వేలం పాట పాడుకున్న పాట దారులు ప్రభుత్వానికి నగదు చెల్లించి ఈ సామాన్లు తీసుకొని వెళ్లాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ.నాగమల్లేశ్వరి, ఏవో జీవీఎస్ గోపాలరావు, సీనియర్ అసిస్టెంట్ సురేష్ కుమార్ పాతదారులు పాల్గొన్నారు.

రమణకు జోగులు పరామర్శ

ప్రజాశక్తి-పాయకరావుపేట:మండలంలోని అరట్ల కోట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు తూము రమణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకి ఆపరేషన్ జరగడంతో ఇంటివద్ద చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే, వైసిపి పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు సోమవారం అరట్లకోటలోని రమణ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇసరపు తాతారావు, పార్టీ సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబూరావు, పార్టీ జిల్లా వైసిపి అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పాయకరావుపేట పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ జగతా శ్రీను, పెన్యుమత్సు నాగేశ్వరరావు, వార్డు మెంబరు వేముల బాబూరావు, గర్లంక వెంకటసూరి, తూము గోవిందు తదితరులు పాల్గొన్నారు.

క్వారీ రద్దు చేయాలి

దళిత రైతుల నిరసన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : మాకవరపాలెం మండలంలోని జి.కోడూరులో దళిత కుటుంబాలకు చెందిన సర్వే నెంబర్.332 లో గల సాగుభూముల పరిసరాలలో ఉన్న రాయి క్వారీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళిత రైతులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బహుజన నాయకులు బొట్టా నాగరాజు మాట్లాడుతూ, రైతుల సాగుభూములకు అతి సమీపంలో రాళ్లను పేలుస్తుండడంతో తీవ్ర భయాందోళనకి గురవుతున్నారని తెలిపారు. వ్యవసాయం భూములు పేలుళ్లతో నాశనం చేయడానికి కాదని మండిపడ్డారు. దళితులకు ఈ భూములే జీవనధారమని, వీటిని నమ్ముకొని బతుకుతున్నారని తెలిపారు. ఈ క్వారీ కారణంగా మట్టి,నీటి కాలుష్యంతో పాటు పంటలు కూడా నష్టపోతున్నారన్నారు. రైతులు మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిస్కార వేదిక వద్ద తహసీల్దార్ రామారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.కోడూరు, వెంకటాపురం, సుభద్రయపురం గ్రామాల రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న దళిత రైతులు

డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Narsipatnam Blood Centre
People live when people give
17-216, 2nd Floor, Petta Mutyalu Street,
Krishna Bazar, Narsipatnam, Anakapalli Dist-531116
Mobile : 83339 35766, 83339 35866

HAPPY DOCTORS' DAY
డాక్టర్స్‌డే సందర్భంగా సహచర వైద్యులకు, సహాయకులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
డా॥ ఎన్.మాధవి MBBS CAS మెడికల్ ఆఫీసర్, వడ్డాది
డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ టి.రమ్యదుర్గ MBBS M.D. (Path) CAS వడ్డాది
PHC సిబ్బంది, వడ్డాది
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

HAPPY DOCTORS' DAY
డాక్టర్స్‌డే సందర్భంగా సహచర వైద్యులకు, సహాయకులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ ఎల్.వి.ఎస్.ఎస్.ప్రసాద్‌పాత్రుడు MBBS
మెడికల్ ఆఫీసర్
ANM's, MLHP మరియు PHC సిబ్బంది
కె.జె.పురం పి.హెచ్.సి.
వి.మాడుగుల మండలం, అనకాపల్లి జిల్లా.

HAPPY DOCTORS' DAY
డాక్టర్స్‌డే సందర్భంగా సహచర వైద్యులకు, సహాయకులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ ఆర్. సోముదొర CAS మెడికల్ ఆఫీసర్, కింతలి
డా॥ టి.శ్రీను CAS మెడికల్ ఆఫీసర్, కింతలి
ANMs, MLHP మరియు PHC సిబ్బంది
కింతలి PHC
వి.మాడుగుల మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
ISO 9001:2015
HYMA NETHRALAYAM YOUR EYE IN SAFE HANDS
15 YEARS TRUST
హైమ నేత్రాలయం
సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి
మెయిన్ రోడ్, పాయకరావుపేట - 531126, అనకాపల్లి జిల్లా.
08854 - 256677, 9966049996, 8142256677
తుని - పాయకరావుపేట మరియు అనకాపల్లి జిల్లాలో
"ఎన్.టి.ఆర్. వైద్య సేవ",
ESI, EHS, WJHS మరియు ఆయుష్మాన్ భారత్
కలిగిన మొట్ట మొదటి కంటి ఆసుపత్రి
TPA హెల్త్ ఇన్సూరెన్స్ కలవారికి క్యాష్‌లెస్ సౌకర్యం కలదు
ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయబడును

డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
SAI VENKATA NURSING HOME
సాయి వెంకట నర్సింగ్ హోమ్
Dr.K.CHETANA
M.B.B.S DGO (AMC) DNB
Obstetrician & Gynaecologist
Dr.A.J.N.PRASAD
M.B.B.S DNB (Anaesthesia)
జనరల్ వైద్య నిపుణులు
అత్యవసర కేసులు అన్ని వేళలలో చూడబడును
83175 07558
88258 05299

ఉద్యోగ విరమణ మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ దర్శి శ్రీ జోష్ - విశాలాక్షి దంపతులు
B.SC., B.Ed.,
మండల విద్యాశాఖాధికారి-2, కోటవురట్ల
ఉద్యోగ నిర్వహణలో విశిష్ట సేవలందించి అందరి మన్ననలు పొంది "ఉద్యోగ విరమణ" సందర్భంగా
శ్రీ దర్శి శ్రీజోష్ - విశాలాక్షి దంపతులకు
"మా హృదయపూర్వకశుభాకాంక్షలు"
కుమార్తె అల్లుడు
శారా సుజశ్రీ - సందీప్
మనుమడు: సుహాన్ ఇవాన్స్
కుమారుడు : పాల్ జయానంద్
మరియు కుటుంబసభ్యులు
స్థలం : కె.బి.చర్చి వద్ద
మరియు మండల ఉపాధ్యాయులు

సర్వేను అడ్డుకున్న రైతులు

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి -కోటవురట్ల: మాకవరపాలెం మండలం రాచపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 737 లో గల ప్రభుత్వ భూమిని సోమవారం రెవెన్యూ అధికారులు తహసిల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తూ ఉండగా స్థానిక రైతులు అడ్డగించారు. ఏళ్ల తరబడి ఇందులో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, సర్వే నిర్వహించి అర్ధాంతరంగా తమ్మల్ని తరిమిస్తే మేమెలా బతికేదని అధికారులను నిలదీశారు. తహసిల్దారు వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ భూమి ప్రభుత్వ అవసరాలకు వాడుకుంటుందని జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. సాగు రైతులను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. వివిధ కంపెనీలు ఏర్పాటు అయితే గ్రామస్తులకు ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు, దీనిపై జిల్లా కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బొంతు రమణ మాట్లాడుతూ, గతంలో ఆన్‌రాక్ కంపెనీ ఏర్పాటు సమయంలో కూడా ఇలానే నమ్మబలికి భూములు లాక్కున్నారని, ఇటీవల మెడికల్ కాలేజీ పేరుతో 500 ఎకరాలు లాక్కున్నారని ఇలా భూములన్ని ప్రభుత్వ అవసరాలకు లాక్కుంటే గ్రామాల్లో ప్రజలు బతికేదెలా అని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు గ్రామ రెవెన్యూ అధికారి సాంబ పాల్గొన్నారు.

చోరీ సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి -కోటవురట్ల: మాకవరపాలెం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో 2023లో జరిగిన రెండు చోరీ కేసులు, 2024లో జరిగిన హౌస్ బ్రేకింగ్ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. విలేకర్లతో ఆయన మాట్లాడుతూ, కామిరెడ్డి, కచ్చల చిరంజీవి, సాయి, రవీంద్ర కుమార్‌ను అరెస్టు చేశామని, పట్టుబడ్డ సొమ్ము విలువ 18 లక్షల ఉంటుందని తెలిపారు. సిఐ రేవతమ్మ ఎస్ఐ దామోదర్ నాయుడు పాల్గొన్నారు.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సహాయకులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ కె.వెంకటకృష్ణ M.B.B.S., M.D.,
మెడికల్ ఆఫీసర్, బుచ్చయ్యపేట
మరియు పి.హెచ్.సి. సిబ్బంది
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
VISAKHA HOSPITAL
డాక్టర్స్ డే సందర్భంగా...
ఉచిత వైద్య శిబిరం
తేది: 01-07-2025 (మంగళవారం) ఉదయం 9 గం॥ల నుండి మధ్యాహ్నం 1.30 గం॥ వరకు
వేదిక : ప్రజాశక్తి కార్యాలయం, ప్లాట్ నెం.3, బి-బ్లాక్, ఆటోనగర్, గాజువాక, విశాఖపట్నం
ప్రారంభకులు-ముఖ్యఅతిథి
శ్రీ బి.ఆర్.ఎస్.శేషాద్రి గారు
జోనల్ కమిషనర్, జివియంసి, గాజువాక
గౌరవ అతిథులు
శ్రీ ఎం.వి.ఎస్ శర్మ గారు, మాజీ ఎమ్మెల్సీ, ప్రజాశక్తి ఎడిటోరియల్ బోర్డు గౌరవ సలహాదారు
డా॥ వై.ఎల్.నర్సింగరావు గారు, M.D.(Gync) Retd. Prof & HOD, KGH
డా॥ ఎం.రమేష్ కుమార్ గారు, మధుమేహ వ్యాధి నిపుణులు, గాజువాక
శ్రీ పి.వి.వి.సంతోష్ కుమార్ గారు, మేనేజింగ్ డైరెక్టర్, విశాఖ హాస్పిటల్, కూర్మన్నపాలెం.
శ్రీ టి.కామేశ్వరరావు గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రజారోగ్య వేదిక
శ్రీ ఎం.వెంకటేశ్వరరావు గారు, జనరల్ మేనేజర్ ప్రజాశక్తి, విశాఖపట్నం.
సభాధ్యక్షులు : శ్రీ ఎన్.మధుసూదనరావు, ప్రజాశక్తి బ్యూరో ఛీఫ్, విశాఖపట్నం.
అందరూ ఆహ్వానితులే !
ప్రజాశక్తి సాహితీ సంస్థ, విశాఖపట్నం

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
Advt. Feature
1 Doctor's Day
డాక్టర్స్ డే
ప్రత్యేక అనుబంధం

అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా | మంగళవారం 01-07-2025 | 12 పేజీలు

సమాజ సేవకులు.. వైద్యులు

◆ ప్రాణదాతలుగా గుర్తింపు ◆ నేడు డాక్టర్స్ డే

ప్రజాశక్తి - అనకాపల్లి

కష్టకాలంలో సమస్త ప్రజానికానికీ వైద్యులే ప్రాణ రక్షకులు. విధి నిర్వహణలో వారు చూపుతున్న అంకితభావం చిరస్మరణీయం. యావత్తు ప్రపంచం కోవిడ్ వంటి మహమ్మారితో విలవిల్లాడుతున్న సమయంలో వారు ప్రాణాలకు తెగించి వ్యాధి నివారణకు చేసిన కృషి అభినందనీయం. సమాజంలో వైద్యుల బాధ్యత అత్యంత పెద్దది. అందుకే వారిని ఆరోగ్య పరిరక్షకులుగా, ప్రాణదాతలుగా, సమాజ సేవకులుగా సమాజం గుర్తించింది. మానవాళి ఆరోగ్యానికి అవసరమైన సూచనలు, సలహాలిస్తూ సమాజంలో వారు కీలకపాత్ర పోషిస్తున్నారు. అటువంటి సేవకులకు కూడా వృత్తిలో అనేక ఆటుపోట్లు ఎదురౌతున్నాయి. వాటిని ఎదుర్కొంటూ.. సవాళ్లను అధిగమించేందుకు వారంతా నిరంతరం శ్రమిస్తున్నారు. ఆరోగ్యకర సమాజాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అలా శ్రమిస్తున్న వైద్యులందరికీ జేజేలు. వైద్య వృత్తిలో విశిష్ట సేవలందించిన డాక్టర్ బిదన్ చంద్రరాయ్ పుట్టిన తేదీ, మరణించిన తేదీ జూలై 1. ఆయన గుర్తుగా ఏటా ఆ రోజున డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు. వృత్తిలో ఎదురౌతున్న ఇబ్బందులను సమిష్టిగా చర్చించుకుని, వాటి పరిష్కార మార్గాలు వెతుక్కునేందుకు డాక్టర్స్ డే తోడ్పడుతోంది. ఈ క్రమంలో వైద్యుల సేవలను తెలుపుతూ, ఆరోగ్యకర సమాజానికి వారిచ్చే సలహాలు, సూచనలను తెలియపరుస్తూ 'ప్రజాశక్తి' ఈ ప్రత్యేక సంచికను తీసుకొస్తోంది. విధి నిర్వహణలో వైద్యులు ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. మనిషి ప్రాణం కాపాడడమే వైద్యుల పని. ఇందుకు ఎంతో నేర్పు, ఓర్పు అవసరం. నిర్దిష్టమైన సమయంలో పని పూర్తి చేయకపోయినా, ఏమరుపాటు వహించినా ప్రాణానికే ముప్పు వాటిల్లుతుంది. కొన్ని సందర్భాల్లో ఎంత కష్టపడినా రోగికి ప్రాణాపాయం వాటిల్లుతుంది. ఇటువంటి సందర్భాల్లో రోగుల బంధువులు వైద్యులపై దాడి చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఆయా సమయాల్లో రోగి బంధువులకు ఆసుపత్రి యాజమాన్యం కన్నా వైద్యులే జవాబుదారీగా వ్యవహరిస్తారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం అధునాతన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా వైద్య రంగంలో ప్రయివేటు సేవలు విస్తరించాయి. పాత కాలంలో వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు చేయించుకునేందుకు చాలామంది వెనుకడుగు వేసేవారు. ఆధునిక వైద్య పరికరాలు, టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ప్రస్తుతం ఆ పరిస్థితి మారింది. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. కొన్ని ఆసుపత్రులు సామాజిక దృక్పథంలో పేదలకు రాయితీలు ఇస్తున్నాయి. వీటిని మిగిలిన ఆసుపత్రులు ఆదర్శంగా తీసుకోవాల్సివుంది.

వైద్య రంగంలో మేటి ఉమ్మడి విశాఖ

స్మార్ట్‌సిటీగా పేరు పొందిన విశాఖ వైద్యపరంగా రాష్ట్రంలోనే ఎంతో ఉన్నతమైనదిగా ఎదుగుతోంది. రాష్ట్రానికి తలమానికమైన కెజిహెచ్ దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం నుంచే విశిష్టమైన వైద్యసేవలను అందిస్తోంది. ప్రభుత్వ రంగంలో అరడజనుకు పైగా అతిపెద్ద ఆసుపత్రులు విశాఖలో ఉన్నాయి. రాష్ట్రంలో మరెక్కడా లేని ఆసుపత్రులు విశాఖలో ఉన్నాయి. అపోలో, కేర్, సెవెన్‌హిల్స్, ఎన్ఆర్ఐ, ఇండస్, పినాకిల్, మెడికవర్ వంటి ప్రయివేటు ఆసుపత్రులు కూడా ఉన్నాయి. వీటిలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయి.

జిల్లా విడువడిన తరువాత అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లోనూ పలు ఆసుపత్రులు ఏర్పాటయ్యాయి. పాడేరుకు మంజూరైన మెడికల్ కళాశాల ఆరోగ్య సంజీవినిగా నిలువనుంది.







Doctor's Day Greeting...
Shree Krishna Children Hospital
Skill to Heal, Spirit to Care
జనపరెడ్డి హాస్పిటల్
Facilities
Neonatal Intensive Care
Paediatric Emergency Care
Bubble CPAP
Neo Puff
Ventilator
Open Care Warmers
Phototherapy Unit
Multi para Monitors
Syringe Pumps
Infusion Pumps
Vaccination
NICU
PICU
Warmer
Incubator
Phototherapy
Dr.Janapareddy Srinivasa Krishna
M.B.B.S., M.D (Pediatrics)
చిన్నపిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు
24 HOUR SERVICE
బజాజ్ షోరూం ఎదురుగా, పూడిమడక రోడ్, అనకాపల్లి

వైద్య రంగానికి వన్నెతెచ్చిన బిసి.రాయ్

జులై1న ఆ మహనీయుని జయంతి, వర్ధంతి జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి - కలెక్టరేట్

వైద్యోనారాయణ హరి అనేది నానుడి. తల్లి జన్మనిస్తే, తర్వాత పునర్జన్మనివ్వ గలిగిన సత్తా ఉన్నది వైద్యుడికి మాత్రమే. ఈ రోజున వైద్యులు చేయలేనిది లేదు. మానవ శరీరంలోని అన్ని అవయువాలనూ మారుస్తున్నారు. మృత్యువు అంచులలోకి వెళ్లిన వారికి కూడా చికిత్స చేసి మరో జన్మను ప్రసాదిస్తున్నారు. ఇలాంటి వైద్యులకు సంవత్సరానికి ఒకసారైనా కృతజ్ఞతలు తెలియ జేసేందుకే 1991 నుంచి మన దేశంలో జులై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం.

సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ (బిసి రాయ్) జయంతి, వర్ధంతి రోజైన జులై 1న, ఆయనకు నివాళిగానే భారత ప్రభుత్వం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. వైద్యునిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా, ముఖ్యమంత్రి (పశ్చిమబెంగాల్)గా రాయ్ తన సర్వస్వాన్ని సమాజాభ్యున్నతికి వెచ్చించారు. ప్రజలకు విశేష సేవలందించి దేశంలోని వైద్యులందరికీ ఆదర్శ ప్రాయంగా నిలిచారు. వైద్య వృత్తి పట్ల నిబద్ధత, సేవానిరతి, నిరాడంబరత, నిజాయతీ బిసి రాయ్‌లోని అద్వితీయ గుణాలు. డాక్టర్ రాయ్ 1882 జులై 1న పాట్నాలో జన్మించారు. 1929లో అఖిల భారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కొల్‌కతా విశ్వ విద్యాలయ ఉపకులపతిగా పని చేశారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో ఆయనకు భారతరత్న పురస్కారం లభించింది. 1962 జూలై 1వ తేదీన 80 ఏళ్ల వయస్సులో భౌతికంగా దూరమయ్యారు.

ప్రస్తుతం వైద్యం వ్యాపారమయం

నాడు వైద్యుడంటే దేవుడితో సమానం. రోగి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా, రోగాన్ని నయం చేయడంపైనే వైద్యులు దృష్టి సారించారు. కానీ నేడు నగదు ఉంటేనే నాడి పడుతున్నారు. వైద్యం వ్యాపారమై పోయింది. వైద్యుడు-రోగి సంబంధం వాణిజ్య అంశంగా మారింది. డాక్టర్ రాయ్‌ను వైద్యులు ఆదర్శంగా తీసుకుని వైద్య వృత్తిని సేవా దృక్పథంతో, నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తించడానికి కృషి చేయాలి. జీవితంలో ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం బాగా లేకపోతే అన్నీ వృథానే. ఆరోగ్య పరిరక్షణ పట్ల ఆధునిక సమాజంలో చైతన్యం పెరుగుతోంది. అందుకే మనిషి దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణ కోసం ఖర్చు చేయడంలోనూ, సమయాన్ని వెచ్చించడంలోనూ పెద్దపీట వేస్తున్నాడు. ఆధునిక టెక్నాలజీ వైద్య రంగం స్వరూపాన్నే సమూలంగా మార్చేసింది. శరీరంలోని ప్రతి అవయవాన్నీ, ప్రతి భాగాన్నీ శోధించి రోగానికి కారణమేమిటో కచ్చితంగా కనిపెట్టగలిగే యంత్ర పరికరాలు వచ్చేశాయి. దీంతో, వైద్యుని పాత్ర కూడా వేగంగా మారింది. స్పెషలైజేషన్ బాగా పెరిగింది. మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు పెరుగుతున్నాయి.

ఆస్పత్రిలో చేరిన రోగి ఆరోగ్యంగా తిరిగి వెళ్లే పరిస్థితులు మెరుగుపడ్డాయి. మరో వైపు కుటుంబ వైద్యులు కనుమరుగ వుతున్నారు. రోగికీ, వైద్యునికీ మధ్య అంతరం పెరుగుతోంది. వైద్యంలో ఆధునీకరణ ఫలితాలు సామాన్యులకు అందడం లేదు. ప్రపంచీకరణ విధానాలు వైద్య రంగాన్ని బాగా దెబ్బ తీశాయి. ప్రభుత్వ వైద్యాన్ని పాలకులే నాశనం చేస్తున్నారు.

ఈ రంగంలో ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ వేగంగా అభివృద్ధి అవుతోంది. వైద్య విద్యాభ్యాసం దగ్గర నుండే ఇది ప్రారంభమవుతోంది. రోగ నివారణా చర్యలకు ప్రభుత్వాలు మంగళం పాడాయి. నివారణ కన్నా చికిత్సకు ప్రాధాన్యత పెరిగింది. అనేక సమస్యలు కూడా వైద్య రంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. వైద్య రంగంలో అభివృద్ధిని రెండు పార్శ్వాలుగా చూడొచ్చు. మంచి చెడూ రెండూ ఉన్నాయి. వాటిపై సమాజంలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
సాయితేజ హాస్పిటల్
శారద కాలనీ, అనకాపల్లి
అల్ట్రా సౌండ్ స్కానింగ్ సౌకర్యం కలదు.
ఎమర్జెన్సీ కేసులు అన్ని వేళల చూడబడును
పిల్లలు పుట్టనివారికి ప్రత్యేకముగా చూడబడును
Dr.G.P.Divya Teja
M.B.B.S., Dip. Diab
Sonologist
Dr.S.Yaminin Kumari
M.B.B.S., Dip. Diab
Gynaecologist
Ph: (08924)-225059 Cell : 8331873468

Doctor's Day Greetings
REGD.NO. : 19250
Dr. G.VENKATESHWARA RAO,
M.B.B.S., D.O.,
Physician, Sugeon & Eye Specialist
SRI VENKATESWARA NURSING HOME & EYE CLINIC
STD : 08924 : 248231 (NH),
PH: 248371 (RES.), CELL: 9885248371,
SABBAVARAM-531035

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Dr. Jagan Mohan Rao
Skin Specialist
Kranti Nagar, Anakapalli

శ్రీ ఖ్యాతి డెంటల్ & కాస్మెటిక్ కేర్
డా॥ కొణతాల అర్చన
BDS, MPh (Australia), Fellowship in Facial Aesthetics
మా వద్ద అన్ని రకముల దంత, జుట్టు మరియు ముఖం (ఫేస్) కి సంబంధించిన సమస్యలు పరిష్కరించబడును

Our Treatments
Any Dental Problems | Dental Implants & Braces | Facial Fractures | Glowing Skin | Uneven Skin Tone
Botox Fillers | PRP, PRF Injections for Hair | Wart Removal | Chemical Peels | Acne, Spots / Scars Reduction
Beside Vikram Hospital, Satya Sai Baba Mandiram Road, Opp. Complex out Gate, Anakapalli
Cell : 79930 66369

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ కె.గున్నేశ్వరసాయి
M.S.(Ortho), D.N.B.
Consultant Orthopedic Surgeon,
Formerly Clincial Registrar, NMS, HYD
ఎముకల వ్యాధుల స్పెషలిస్టు
రాజా థియేటర్ వెనుక, న్యూకోలనీ,
అనకాపల్లి. సెల్ : 99631 68672

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డా॥ఎ.మనిషా, వైద్యాధికారి
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
తాళ్ళపాలెం, కశింకోట మండలం, అనకాపల్లి జిల్లా

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

SRI AMRUTA HOSPITAL
Dr.SHANMUKH, MD,Dip.Diab
Regd : 100581
General Physician & Diabetologist
Ph : +91 9666900083
Sriamrutahospital@gmail.com
పాత రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గర
చోడవరం రోడ్, సబ్బవరం, అనకాపల్లి జిల్లా

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, డాక్టర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు
డా॥ నాగిరెడ్డి వెంకటరమణ
M.B.B.S., D.C.H
ఫిజీషియన్ అండ్ సర్జన్
చిన్నపిల్లల వైద్య నిపుణులు
తల్లీ పిల్లల ఆసుపత్రి
చోడవరం రోడ్, సబ్బవరం, అనకాపల్లి జిల్లా

పరిశుభ్రతతో ఆరోగ్యం

డాక్టర్ మనీషా, తాళ్లపాలెం పిహెచ్‌సి వైద్యాధికారిణి

ప్రజాశక్తి -కశింకోట : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం కాపాడుకోవచ్చని తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎ.మనీషా అన్నారు డాక్టర్ డే సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడుతూ మూడు రోజుల పాటు జ్వరం ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలన్నారు. దోమలు ద్వారా డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, వైద్యపరీక్షల అనంతరం డాక్టర్ల సూచనలతో మందులు వేసుకోవడం మంచిది. బయట మందులు కొని వేసుకోవడం మంచిది కాదని సూచించారు. పోషక విలువలున్న తాజా ఆహారం తీసుకోవాలి. ఇంటి పరిసరాలు రోజూ శుభ్రం చేసుకోవడం, నీటి నిల్వ లేకుండా చేయడం ద్వారా దోమలు ద్వారా వచ్చే వ్యాధులు దరిచేరకుండా చేసుకోవచ్చు.

ఎన్‌టిఆర్ జిల్లా ఆసుపత్రిలో

డి అడిక్షన్, డయాలసిస్ కేంద్రాలు

- వందలాది రోగులకు ఉపయుక్తం
- సేవలు విస్తృతం చేయాలని ప్రజల వినతి

సేవలు పొందుతున్న రోగులు

ప్రజాశక్తి - అనకాపల్లి రూరల్: ఎన్‌టిఆర్ జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డి అడిక్షన్ , డయాలసిస్ వైద్య కేంద్రాలు రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి. ఇప్పటికే అనేకమందికి సేవలందించడం లో ఇక్కడ వైద్యులు ముందుంటున్నారు. గతంలో వ్యయప్రయాసలకు ఓర్చి దూరప్రాంతాలకు ప్రధానంగా విశాఖ కెజిహెచ్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ శ్రమ తగ్గింది. అదే సమయంలో ఆయా కేంద్రాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని రోగులు కోరుతున్నారు. వ్యసనాలకు బానిసైన వారిని మార్చే డి అడిక్షన్ కేంద్రాలకు ప్రాముఖ్యత ఏర్పడింది. గతంలో దూరప్రాంతాల్లో ఎక్కడో ఉండేది. అయితే ప్రభుత్వం రాష్ట్రంలో 11డి అడిక్షన్ సెంటర్లు కల్పించడంలో భాగంగా అనకాపల్లి హాస్పిటల్‌లో ఒక కేంద్రం ఏర్పాటు చేయడంతో ఎంతోమందికి ఉపయోగపడుతోంది. ఇప్పటికే రోజుకు సరాసరి 40 మంది వరకూ రోగులు వస్తున్నట్లు అంచనా. మెడికల్ ఆఫీసర్, ముగ్గురు కౌన్సిలర్స్, ఇద్దరు స్టాఫ్‌నర్స్‌లు తదితర సిబ్బందితో సేవలందిస్తున్నారు. వారం నుంచి నాలుగు వారాల్లోపు వ్యసనాలకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే సుమారు 140 మంది ఈ కేంద్రంలో విజయం సాధించారు కూడా. దీంతో పాటు హాస్పిటల్లో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రం చాలా ఉపయోగకరంగా ఉంటోంది. ప్రస్తుతం 5 బెడ్లతో పిపిఎం పద్ధతిలో వైద్యసేవలు అందిస్తున్నారు. నెట్‌వర్క్ ఆస్పత్రులు కెజిహెచ్ వంటి ఆసుపత్రిలో తొలి వైద్యసేవలు పొందిన తరువాత ఇక్కడికి షిఫ్ట్ అయితే తరచూ వైద్యసేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ రోజుకు 15 మంది వరకూ డయాలసిస్ సేవలు అందుకుంటున్నారు.

డయాలసిస్ సేవలు పెంచుతున్నాం

ప్రస్తుతం డయాలసిస్ రోగులు ఎక్కువ అవతున్నారు. గతంలో దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ సమస్య లేదు. ప్రస్తుతం ఐదు బెడ్‌లు ఉన్నాయి. మరో 10 బెడ్‌లను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వైద్యుల పర్యవేక్షణలో ప్రామాణికమైన సేవలు అందిస్తున్నాం.

– డాక్టర్ కె.కృష్ణారావు,
మెడికల్ సూపరింటెండెంట్, ఎన్టీఆర్ ఆస్పత్రి

'డి అడిక్షన్'తో వ్యసనాలకు దూరం కావచ్చు



మత్తుపదార్థాలకు బానిసై అనేకమంది తమతో పాటు తమ కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ప్రధానంగా యువతను అలవాటు నుంచి దూరం చేసే ప్రక్రియను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనిలో భాగంగా ఎన్టీఆర్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన డిఅడిక్షన్ సెంటర్ అనేకమందికి ఉపయోగంగా ఉంది.

–డాక్టర్ శ్రీనివాసరావు,
డిసిహెచ్, అనకాపల్లి జిల్లా







హృద్రోగులకు సంజీవని 'టెనెక్ట్ ప్లస్'

◆ ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉచితంగా ఇంజిక్షన్లు
◆ గుండెజబ్బు బాధితులు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - చోడవరం రూరల్: జీవనశైలిలో మార్పులకు అనుగుణంగా శారీరక శ్రమ లేకపోవడం, పని ఒత్తిడి కారణాలతో గుండెజబ్బు బాధితులు పెరిగిపోతున్నారు. ఒకప్పుడు 50 ఏళ్లు దాటిన వారికి వచ్చే గుండెపోటు, ఇపుడు పాతికేళ్లు నిండని వారుకూడా హృద్రోగం బారిన పడుతున్నారంటే అతిశయోక్తి కాదు. విశాఖలోని కెజిహెచ్‌లోనే నెలసరి సగటున 150మంది వరకు గుండెపోటు బాధిత కేసులు నమోదౌతున్నాయని గణాంకాల ద్వారా తెలుస్తోంది. ఇక మిగిలిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో బాధితులు వేలల్లోనే చికిత్స పొందుతున్నారు. ఏటా పాతిక వేలమందికి పైగా హృద్రోగం బారిన పడడం ఆందోళన కలిగించే అంశం. సకాలంలో గుండెపోటును గుర్తించలేక ప్రాణాలు కోల్పోయిన వారు ఎందరో ఉన్నారు. హృద్రోగ మరణాల నియంత్రించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రభుత్వాసుపత్రుల్లోనూ తక్షణం వైద్యం అందించేందుకు 'స్టెమి'పేరిట సేవలు అందుబాటులోకి తీసుకువచ్చింది దీని ద్వారా గడచిన ఎనిమిది నెలల్లో 249 మందికి ప్రాణాలను కాపాడ గలిగారు.

సకాలంలో గుర్తిస్తే ప్రాణాలకు రక్షణ

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు లక్షణాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం. గుండె దడగా ఉండడం, ఎడమవైపు భుజం లాగడం, ఛాతి నొప్పి, ఉన్నట్టుండి ఆయాసం పెరగడం స్పృహ తప్పి పడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్తే వైద్యులను సంప్రదించాలి. రోగి లక్షణాలను బట్టి అక్కడి వైద్యులు వివరాలను నమోదు చేసి విశాఖపట్నం కెజిహెచ్ సర్వజన ఆసుపత్రి గుండె వైద్యవిభాగం నిపుణులను సంప్రదించి, వారి నిపుణుల సూచనల మేరకు 'టెనెక్టి ప్లస్' ఇంజిక్షన్ ఇస్తారు. దీని విలువ బయటమార్కెట్‌లో సుమారు రూ.45 వేలవరకు ఉంటుంది. కానీ ప్రభుత్వాసుపత్రిలో అవసరమైన వ్యాధిగ్రస్తులకు ఉచితంగా అందజేస్తారు. ఈ ఇంజిక్షన్ చేయించుకున్న కొద్దిసేపటికే రక్తం గడ్డ కట్టకుండా చేస్తుంది. తర్వాత రోగికి మెరుగైన వైద్యం అందించడానికి తగినంత సమయం లభిస్తుంది. ఇంజిక్షన్ ఇచ్చిన తర్వాత బాధితులు కోలుకున్న వెంటనే కెజిహెచ్‌కు తరలిస్తారు. అక్కడ కార్డియాలజీ విభాగంలో వైద్యనిపుణులు పర్యవేక్షణలో వైద్యసేవలు అందడం ద్వారా ప్రాణాపాయం నుంచే కాకుండా పక్షవాత సమస్యలు రాకుండా బయట పడొచ్చు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రాంతీయ ఆసుపత్రులు, సిహెచ్‌సిలు, కొన్ని పిహెచ్‌సిల్లో 'టెనెక్టి ప్లస్' ఇంజిక్షను అందుబాటులో ఉన్నాయి. చోడవరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఈ ఇంజిక్షన్లు అందుబాటులో ఉన్న నేపథ్యంలో చోడవరం, పరిసర ప్రాంతాల వ్యాధిగ్రస్తులు వినియోగించుకోవాలని డాక్టర్ సూచించారు.

- డాక్టర్ సిహెచ్.దినేష్‌కుమార్
మెడికల్ సూపరింటెండెంట్, సిహెచ్‌సి - చోడవరం

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత

◆ డాక్టర్ తిరుపతిరావు, పిహెచ్‌సి, కశింకోట

ప్రజాశక్తి-కశింకోట : వాతావరణ మార్పులతో సీజనల్‌గా వచ్చే వ్యాధులపట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కశింకోట కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తిరుపతిరావు సూచించారు. డాక్టర్స్‌డే సందర్భంగా ప్రజాశక్తితో ప్రత్యేకంగా మాట్లాడారు. వర్షాల సీజన్‌లో నీటి కాలుష్యం, పారిశుధ్యం క్షీణించడం వంటి కారణాలతో డయేరియా,జలుబు, దగ్గు, మలేరియా ఇతరత్రా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు దోమలు, వాటి లార్వాలకు ఆవాసంగా ఉండే నీటితొట్టెలు, పూలకుండీలు, ఇతరత్రా చోట్ల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. కలుషితనీరు, ఆహారం తీసుకోవడం వల్లే డయేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున కాచిన గోరువెచ్చనినీరు తాగడం మంచిది. నిల్వ ఉన్న పదార్థాలు కాకుండా వేడి ఆహారం భుజించాలి. జ్వరం, జలుబు, దగ్గు ఉంటే సమీప ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి పరీక్షలు చేయించుకుని వైద్యసేవలు పొందడం ద్వారా ఉపశమనం పొందొచ్చు. చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు, వృద్ధులు మరింత అప్రమత్తంగా ఉండాలి.

తలనొప్పిని అశ్రద్ధ చేయొద్దు

డాక్టర్ ఎల్.హరిబాబు, ఆరోగ్య హాస్పిటల్

ప్రజాశక్తి- చోడవరం రూరల్: ఆరోగ్య హాస్పిటల్ డాక్టర్ ఎల్. హరిబాబు డాక్టర్ లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ .ఈ డాక్టర్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ

నేటితరానికి తలనొప్పి తరచుగా బాధించే సాధారణ సమస్యగా మారిపోయింది. ప్రతి ఇద్దరిలో ఎవరో ఒకరు తలనొప్పితో బాధపడుతున్నా రంటే అతిశయోక్తి కాదు. తలనొప్పి అనేది వయసు తో సంబంధం లేకుండా అందరినీ ఇబ్బంది పెట్టే శారీరక రుగ్మత. ముఖ్యంగా మహిళలు ఎక్కువగా తలనొప్పితో బాధపడుతున్నారు.

ప్రపంచ జనాభాల్లో 48.9 శాతం మంది తలనొప్పితో ఇబ్బంది పడుతున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇంటర్నేషనల్ హెడేక్ సొసైటీ తలనొప్పిని ప్రైమరీ, సెకెండరీ అంటూ రెండు విధాలుగా విభజించింది. ప్రైమరీ తలనొప్పులు ప్రాణాంతకమైనవి కావు. సకాలంలో లక్షణాలు, వ్యాధినిర్ధారణను బట్టి వటిని నివారించొచ్చు. మైగ్రేన్ తలనొప్పి, టెన్షన్ తలనొప్పి, క్లస్టర్ తలనొప్పి ఇవన్నీ ప్రైమరీ తలనొప్పి విభాగంలోకొస్తాయి. సెకండరీ తలనొప్పులు అనేవి కొంచెం క్రిటికల్, ప్రాణాంతకమైనవిగా చెప్పొచ్చు. వీటిలో సకాలంలో గుర్తించి, తగు చికిత్స చేయకపోతే ప్రాణానికే ప్రమాదం పొంచిఉంటుంది. దీర్ఘకాలంగా తలనొప్పితో బాధపడుతున్న వారు అశ్రద్ధ చేయకుండా సకాలంలో వైద్యుల్ని సంప్రదించి, చికిత్స పొంది నివారించుకోవాలి.

గొప్ప భరోసా నర్సీపట్నం ఆసుపత్రి

ప్రజాశక్తి - నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తోంది. వారి ఆరోగ్యాలకు గొప్ప భరోసానిస్తోంది. ఏజెన్సీ ముఖ ద్వారంలో 20 పడకల నుండి 150 పడకలుగా అభివృద్ధి చెంది ఆరోగ్య ప్రదాయినిగా నిలుస్తోంది. రోజూ 5 వందలు మంది ఇన్ పేషెంట్లకు ఈ ఆసుపత్రిలో సేవలు అందుతున్నాయి. నాలుగు అంతస్తుల విశాలమైన భవనంలో అత్యాధునిక వైద్య పరికరాలు, కార్డియాలజీ, డయాలసిస్ వంటి మెరుగైన సేవలతో గ్రామీణ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పెద్దదిక్కుగా ఉంది. గర్భిణీలతో పాటు నవజాత శిశువులకు సేవలు అందిస్తూ అండగా నిలుస్తోంది. అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం చుట్టూ ఉన్న పది మండలాల నుంచే కాకుండా అల్లూరి ఏజెన్సీ నుంచీ ప్రజలు ఎక్కువగా ఏరియా ఆసుపత్రికి వస్తుంటారు. కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ వార్డు, అప్పుడే పుట్టిన బిడ్డకు కామెర్లు సోకితే వెంటిలేటర్, ఐదు పడకల ఎస్ఎంసియు వార్డు, అంగవైకల్య లోపాలతో ఉన్న ఆరు నెలల నుంచి ఏడాది వయసులోపు పిల్లలకు ఆర్బిఎస్కే బాలల సత్వర చికిత్స కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. అంగవైకల్యంతో పుట్టిన పిల్లలకు లోపాలను సరిదిద్ది వైద్యం అందించేందుకు ఇక్కడ అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాలు ఉన్నాయి. క్షయ వ్యాధి రోగులకు ప్రత్యేక వార్డు ఏర్పాటుతో పాటు వీరి నుంచి సేకరించిన వ్యాధి నిర్ధారణ నమూనాలను నిల్వ ఉంచే సౌకర్యం కూడా అందుబాటులో ఉంచారు. గైనకాలజీ, ఇఎన్‌టి, డెంటల్, ఆర్థోపెటిక్, డెర్మటాలజీ, రేడియాలజీ, ఎనస్తీషియా ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు సిబ్బంది ఇక్కడ అందుబాటులో ఉన్నారు. ప్రస్తుతం 150 పడకలతో వైద్య సేవలు అందిస్తున్నారు. ఇక్కడికి వచ్చే రోగుల అవసరాలను బట్టి ఈ ఆసుపత్రి స్థాయిని 200 పడకల వరకు పెంచాల్సి ఉంది.

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి

నర్సీపట్నం ఎమ్మెల్యే, ప్రస్తుత స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రు హయాంలో గతంలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వారికి రక్తం అందించే సదుపాయాలు కల్పించారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని అనేకమంది పేదలకు ఆపద్బాంధవిగా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి ఉంది. ఏరియా ఆస్పత్రిలో ఓపీ విభాగాన్ని రూ.8.85 కోట్ల నాబార్డు నిధులతో గత ప్రభుత్వం ప్రారంభించింది. ప్రత్యేకంగా ఓపీ విభాగం కోసం జీ ప్లస్ టు భవనాన్ని నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్లో పార్కింగ్, మొదటి అంతస్తులో వైద్య నిపుణుల ఓపీ చికిత్స గదులు, రెండో అంతస్తులో పరిపాలనా విభాగం ఏర్పాటు చేశారు. అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ సుధా శారద తెలిపారు.

ఒపి విభాగం భవనం

నిరుపేదలకు అండ.. యూనిటీ ఫర్ ఛారిటీ ట్రస్ట్

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: మండల పరిధి అరకు వారపు సంతలోని యూనిటీ ఫర్ ఛారిటీ ట్రస్ట్, లైఫ్ లైన్ జీవన్ రేఖ క్లినిక్ నిర్వాహకులు నిరుపేద చిన్నారులకు, విద్యార్థులకు, గిరిజనులకు పలు సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం బట్టలతో పాటు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్నారు. అరుకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలను ప్రతి ఏడాదీ ఉచితంగా అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతూ పరీక్ష ఫీజులు కట్టలేని నిరుపేద విద్యార్థులకు పరీక్ష ఫీజులను కూడా ట్రస్టునే చెల్లిస్తోంది. తల్లి లేని చిన్నారులకు ఉచితంగా పాల డబ్బాలను అందిస్తున్నారు. ఈ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సుమారు పదేళ్లు అవుతుంది. అప్పటినుంచి ఇప్పటివరకు అరకు అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని అనంతగిరి, అరకులోయ, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లోని పలు గ్రామాల్లో తల్లి లేని చిన్నారులకు పిల్లలు ఎదిగేంత వరకు పాల డబ్బాలను అందిస్తూ వస్తోంది. లైఫ్ లైన్ జీవన్ రేఖ క్లినిక్ నడుపుతూ అందులో నుంచి వస్తున్న కొంత సొమ్మును నిరుపేదలకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గిరి విద్యార్థులు గంజాయి, మద్యం, సిగరెట్ వంటి చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. ఈ విధంగా స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ గిరిజనుల మన్ననలను ఈ ట్రస్టు పొందుతోంది.

సేవా కార్యక్రమాల్లో ట్రస్టు ప్రతినిధులు

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
శ్రీ ధన్వి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్
A Complete High Quality Treatment with High Equiped Multi Speciality Dental Hospital
డా॥ మైనం రామ్ సతీష్‌బాబు, B.D.S. M.D.S
రూట్ కెనాల్ స్పెషలిస్ట్
Dr.M.Ram Sateesh Babu, B.D.S., M.D.S
Aesthetic Dentist & Endodontist
హెడ్ పోస్టాఫీస్ ఎదురుగా, శారదానగర్, నర్సీపట్నం.
సెల్ : 7382194379, 8639468814

Doctor's Day Greetings...
వేణుగోపాల మణి హాస్పిటల్
VENUGOPALA (MANI) HOSPITAL
సౌత్‌సెంట్రల్ ఎదురుగా, మెయిన్‌రోడ్, నర్సీపట్నం
ఫోన్ : 9991126789, 7036280600
ఆర్థోపెడిక్స్
గైనకాలజీ
జనరల్ మెడిసిన్
ALL SUPER SPECIALITY
ఈ.ఎన్.టి.
జనరల్ సర్జరీ
పిడియాట్రిక్
Dr. Sridhar Rayapureddy

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
శ్రీకర్ స్కాన్స్ & డయాగ్నొస్టిక్స్
డా॥ అధికారి గోపాలరావు హాస్పటల్ ఎదురుగా, మెయిన్‌రోడ్, నర్సీపట్నం.
సెల్: 9951956788, 9010377799
మన నర్సీపట్నంలో అత్యాధునికమైన టెక్నాలజీతో అందరికీ అందుబాటులో...
మా ప్రత్యేకతలు:
1.5 TMRI Scan
32 SLICE CT Scan
Mamogram
OPG (Dental X-Ray)
3D, 4D అల్ట్రా సౌండ్ స్కానింగ్
కలర్ డాప్లర్
ఎనామిలి స్కానింగ్
అడ్వాన్స్‌డ్ ECG
కంప్యూటరైజ్డ్ ల్యాబ్
యూరాలజీ ఇన్వెస్టిగేషన్
డా॥ డి. మహేష్
MBBS, MDRD

Doctor's Day Greetings...
SRI VINAYAKA CHILDREN'S CLINIC
శ్రీ వినాయక చిన్న పిల్లల క్లినిక్
మసీదు దగ్గర, బుచ్చిరాజు కొట్టువైపు-నర్సీపట్నం
అప్పుడే పుట్టిన పిల్లలకు వచ్చు పచ్చకామెర్లు, లోబర్త్ వెయిట్ (బరువు తక్కువుగా పుట్టుట), మరియు శ్వాస సంబంధ వ్యాధులు
పిల్లల ఎదుగుదల, బరువు, ఆకలి సంబంధించిన సమస్యలు
ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీ, జీర్ణకోశ, ఎముకల సమస్యలు
మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, ఫ్లూ మొ॥ జ్వరాలు
వ్యాక్సినేషన్ (టీకాలు) సదుపాయం
Dr. Kuracha Ayyappa
MBBS, DNB, (Pediatircs)
Neonatologist & Child Specialist
Regd. No. 86411 Cell : 91007 46654
గమనిక : అత్యవసర విభాగంలో 24/7 గంటలు అందుబాటులో ఉంటారు. Contact : 9100 746654

కొద్దిపాటి జాగ్రత్తలతో వ్యాధులు దూరం

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
కృష్ణ ప్రథమ చికిత్స కేంద్రం

ఎల్.రామకృష్ణ, R.M.P
రూరల్ మెడికల్ పాక్టీషనర్
సెల్ : 9441019907
సంప్రదించు వేళలు
ఉ॥ 9గం॥ల నుండి మ॥ 2గం॥ల వరకు
సా॥ 4గం॥ల నుండి రాత్రి 8గం॥ల వరకు
పాత బస్టాండ్ దేవితల్లి గుడి దగ్గర, చోడవరం

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

ప్రో॥ బి.డి.నాయుడు
శ్రీ అనన్య మెడికల్స్ & జనరల్ స్టోర్స్ కెమిస్ట్ & డ్రగ్గిస్ట్
మా వద్ద ఆయుర్వేదిక్ మందులు లభించును.
మెయిన్‌రోడ్, చీడికాడ.
సెల్ : 9849767874, 8978871476

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

ఆర్.గోవిందరావు, R.M.P. DOCTOR
శ్రీ శ్రీనివాస పద్మావతి మెడికల్స్ & జనరల్ స్టోర్స్
మెయిన్‌రోడ్, వెంకన్నపాలెం, చోడవరం మండలం.
సెల్ : 9959793598

డాక్టర్ పాంగి రాంబాబు, డుంబ్రిగుడ పిహెచ్‌సి వైద్యాధికారి

ప్రజాశక్తి డుంబ్రిగుడ: ప్రస్తుత ఎపిడమీక్ సీజన్ లో గిరిజన గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై డుంబ్రిగుడ ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి పాంగి రాంబాబుతో ప్రజాశక్తి ఇంటర్వ్యూ.

ఎపిడమిక్ సీజన్‌లో ప్రబలే వ్యాధులు?

మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు,పచ్చకామెర్లు, టైఫాయిడ్, వాంతులు విరోచనములు,(అతిసారం) జలుబు దగ్గు జ్వరం వంటివి ప్రబలుతాయి.

వర్షా, చలికాలంలో వ్యాధులకు కారణాలు

పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవటం, గుంటలలో నీరు నిలువ ఉండటం, నీటి నిలువలు కలుషితం అవడం వంటి కారణాలు వ్యాధులు ప్రబలడానికి కారణం, కాచి చల్లార్చిన నీటిని తాగక పోవటం, ఆహార పదార్ధాలపై మూతలు పెట్టక పోవడంతో ప్రబలే అవకాశం ఉంది.

ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఆహార పదార్ధాలు వేడిగా ఉంచుకోవాలి. గుంటలు లేకుండా చూసుకోవాలి(నీరు నిలువ లేకుండా)

చిన్నపిల్లలు, వృద్ధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఎండాకాలంలో ఎండలో తిరగ కూడదు. వర్షం లో ఎక్కువగా తడవకూడదు. దుస్తులు పూర్తిగా ధరించాలి. నియమము ప్రకారం ఆహారం తీసుకోవాలి.

తీసుకోవాల్సిన పదార్థాలు

వర్షాకాలంలో వేడి వేడి పదార్ధములు తీసుకోవలెను. ఏ ఆహారమైనా అతిగా తీసుకోరాదు. నిలువ ఉన్న పదార్ధాలు తినకూడదు.

ఇంట్లో శుభ్రత ఎలా ఉండాలి

నీరు నిలువ ఉన్న పాత్రలపై మూతలు పెట్టాలి. మంచి నీటి నిలువలలో కలుషిత నీరు చేరకుండా చూడాలి. ప్రతి 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చెయ్యాలి. కుళాయి గొట్టాలు లీకేజీలు లేకుండా చూసుకోవాలి.

ఇంట్లోనే సులభమైన చిట్కాలు ఏవి ?

కాచి చల్లార్చిన నీరు తాగాలి. వర్షంలో తడవ కూడదు. జలుబు చేసినప్పుడు ఆవిరి పీల్చాలి.

వ్యాధులు రాకుండా ఏమి చేయాలి?

నీటి నిలువలు కలుషితం అవడం గమనించాలి.
ఏ ప్రాంతంలో అయినా జ్వరానికి సంబంధించిన లక్షణాలు గల వారు ఉంటే వారిని ఆసుపత్రికి పంపించాలి. అతిసారం లక్షణాలు ఉంటే వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

వ్యాధుల నివారణకు చర్యలు

మలేరియా నివారణలో భాగంగా దోమలు నివారణకు ప్రతీ ఇంటిలోపల పిచికారీ చేయాలి. లార్వా దశలో దోమలను నివారించడానికి ఏఎల్ఓ ఆపరేషన్ లు చేయడం, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు క్లోరినేషన్ చేయాలి. వ్యాధిని గుర్తించి చికిత్సకు సరిపడా మందులు నిలువ ఉంచడం జరుగుతుంది. హైరిస్క్ గ్రామాలను గుర్తించి ముందస్తు చర్యలుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తాం.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డాక్టర్ కె.సునీల్ M.S.
Consultant General Surgeon
లత హాస్పిటల్
Cell : 7799303531
8978984444
ప్రభాకర్‌పాన్‌షాపు దగ్గర
కో-ఆపరేటివ్ కోలనీ,
పార్క్, గ్రంథాలయం దగ్గర
చోడవరం, అనకాపల్లి జిల్లా.
ప్రతి శనివారం, ఆదివారం అందుబాటులో ఉంటారు

డాక్టర్స్ డే సందర్భంగా
వైద్యులకు,
మెడికల్ సిబ్బందికి,
ప్రజలకు,
అధికారులకు,
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు

డా॥ సిహెచ్.వి.రమణ, R.M.P
Cell : 9966398443
హనుమాన్ క్లినిక్
ఫస్ట్ ఎయిడ్ సెంటర్
బుక్కా వీధి, చోడవరం

Doctor's Day Greetings
Dr. S.L.N. ARAVIND
B.H.M.S., P.G.D.,
(Emergency Medicine) Regn.No. 8179
Dr. S.ATHIYA BANU
B.H.M.S.,
Regn.No. 8179
24/7 Emergency Services
SRI CLINIC
7-87, Venkannapalem Road, K.Kotapadu,
Anakapalli Dist - 531034.
Cell : 8106050326, 8885997896, 9177158571

ఎముకల ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు!

● డాక్టర్ హనుతేజ్, కీళ్ల వైద్య నిపుణులు

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : మానవునికి ఎముకల గూడు అనేది ప్రధానం. ప్రతి ఒక్క ఎముక జాయింట్లగా అమర్చబడి శరీరానికి ఆధారంగా నిలబడుతుంది. అటువంటి ఎముకలపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన భౌతిక కదలిక అనేది ప్రధానంగా ఉండాలి. అధిక బరువు వల్ల మోకాలు, మెడ, వెన్నుముకపై ఒత్తిడి పెరుగుతుంది. ఆ సందర్భంలో అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. సమస్యను అధిగమించాలంటే ఆహారపు అలవాట్లు నియంత్రణ, వ్యాయామం చేయాల్సి ఉంటుంది. యువకులు బలంగా తయారవాలంటే సూర్యరశ్మి ద్వారా పొందవచ్చును అలాగే వయస్సు పెరిగే కొద్దీ మెకాలు, నడుము సమస్యలు ఎదురవుతాయి. అటువంటి సమయంలో డాక్టర్లను సంప్రదించడం అవసరం. ఎముకల ఆరోగ్యం అనేది మన జీవనశైలిపైనే ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు నర్సీపట్నంలో మోకాలి మార్పిడికి ప్రత్యామ్నాయంగా అధునాతన చికిత్స అందుబాటులో ఉంది. అవి ప్లేట్‌లెట్ -రిచ్ ప్లాస్మా (పిఆర్పి), స్టెమ్ సెల్ థెరపీ ద్వారా చికిత్స చేస్తారు. మోకాళ్ల నొప్పులు 45 ఏళ్ల పైబడిన మగ, ఆడ ఇద్దరిలోనూ వచ్చే చాలా సాధారణ సమస్య. మోకాలి ఆర్థరైటిస్ నాలుగు దశల్లో పురోగమిస్తుంది. దశను బట్టి, వ్యాధి మరింత పురోగతిని ఆపడం లేదా తగ్గించడం సాధ్యమవుతుంది. ప్లేట్‌లెట్ -రిచ్ ప్లాస్మా (పిఆర్పి) థెరపీ అనేది ఇతర ఇన్వాసివ్ పద్ధతులతో పోలిస్తే తక్కువ దుష్ప్రభావాలతో కూడిన సురక్షితమైన, నొప్పి లేకుండా ఉండే ప్రక్రియ. ఈ ప్రక్రియలో రోగి సొంత రక్తం నుండి అవసరమైన ప్లాస్మా కణాలను సంగ్రహిస్తారు. ఇవి మృదులాస్థి పునరుత్పత్తికి ప్రయోజనకరంగా ఉంటాయి. అప్పుడు ప్లాస్మా కణాలు ప్రభావిత జాయింట్లోకి ఇంజెక్ట్ చేయబడతాయి. వ్యాధి అధునాతన దశలకు స్టెమ్ సెల్ థెరపీ ఒక అద్భుతమైన ప్రత్యామ్నాయం. దెబ్బతిన్న మృదులాస్థిని తొలగించడానికి, మృదులాస్థి పెరుగుదలను పెంచే కొండ్రాల్ పిక్ అని పిలవబడే ప్రక్రియను నిర్వహించడానికి ఉమ్మడిగా ఒక చిన్న కెమెరాను ప్రవేశపెట్టి చికిత్స చేస్తారు. ఇది డే కేర్ విధానం. రోగులు 2-4 రోజుల్లో నడక ప్రారంభించవచ్చు. జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకోవడానికి ఇష్టపడని వ్యక్తులకు ఇది ఒక ఆచరణీయ ఎంపిక. రోగి కీళ్లను రక్షించేందుకు, తగిన చికిత్స ఎంపికలను అన్వేషించడానికి కీళ్లనొప్పుల దశను తెలుసుకోవడం చాలా ముఖ్యం.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
SR
డయగ్నోస్టిక్ సెంటర్
కంప్యూటర్ రైజ్‌డ్
ఇచ్చట అన్ని రక్త పరీక్షలు చేయబడును.
ECG సౌకర్యం కలదు.
షుగర్, కిడ్నీ, లివర్, కామెర్లు,
థైరాయిడ్, కోలెస్ట్రాల్, ప్రెగ్నెన్సీ
మలేరియా, టైఫాయిడ్,
డెంగ్యూ మొదలగు
అన్ని రకముల రక్త పరీక్షలు
చేయబడును.
ఫోన్ : 9550077781
ఆనందపురం గ్రామం,
కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు,
మెడికల్ సిబ్బందికి, ప్రజలకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

ఎస్.రమేష్
R.M.P. DOCTOR
సప్తగిరి మెడికల్స్
వెంకన్నపాలెం, చోడవరం మండలం
సెల్ : 8790647887

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి,
ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డాక్టర్ వి.చంద్రశేఖరరావు
M.B.S.
శ్రీ మహేశ్వరి క్లినిక్
Regd. No. 4647 Cell : 9908342876
సాయి మెడికల్స్
ప్రొ ॥ వి.వెంకటరమణ
B.Sc., D.Pham.,
వడ్డాది గ్రామం, బుచ్చయ్యపేట మండలం

డాక్టర్స్ డే సందర్భంగా
వైద్యులకు,
సిబ్బందికి, ఏజెంట్లకు,
మిత్రులకు,
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
ఆరిపాక రాజబాబు RMP
ఆరిపాక ధర్మ BHMS
రాజబాబు క్లీనిక్
మెయిన్‌రోడ్డు, చోడవరం రోడ్, దేవరాపల్లి గ్రామం
దేవరాపల్లి మండలం, అనకాపల్లి జిల్లా

డాక్టర్స్ డే సందర్భంగా
వైద్యులకు,
సిబ్బందికి, ఏజెంట్లకు,
మిత్రులకు,
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
డా॥ సిహెచ్.అప్పారావు
రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్
డా॥ సిహెచ్.వి.ఎల్. స్రవంతి
BDS
స్రవంతి క్లీనిక్
మెయిన్‌రోడ్డు, రావికమతం, అనకాపల్లి జిల్లా

అక్షయలో అత్యుత్తమ సేవలు

ప్రజాశక్తి - నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లిలో సువిశాలమైన ప్రాంగణంలో కొలువైన అక్షయ హాస్పిటల్ పేదలకు గొప్ప ఆరోగ్య భరోసాగా నిలుస్తోంది. కీళ్ళ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నర్సీపట్నంలో ఎన్‌టిఆర్ వైద్య సేవ పథకం ద్వారా నిబంధనల ప్రకారం వైద్య సేవలు అందిస్తోంది. ప్రత్యేకంగా జనరల్, సర్జికల్ విభాగాలను పురుషులు, మహిళలకు వేర్వేరుగా ఏర్పరిచి ఎన్‌టిఆర్ వైద్య సేవలో అర్హులైన వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తోంది.

అక్షయ ఆసుపత్రి

అక్షయ హాస్పిటల్ నర్సీపట్నంలో ఉత్తమ ఆసుపత్రిగా పేరుగాంచింది. ప్రత్యేకమైన వార్డులలో రోగులకు వసతి సౌకర్యాలను కల్పించడంతో పాటు నిరంతర వైద్యులు, సిబ్బంది పర్యవేక్షణలో మెరుగైన సేవలను అందిస్తున్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా ఎంతో కృషితో అక్షయ ఆస్పత్రిని నిర్మించినట్లు ఆస్పత్రి ఫౌండర్ మల్లిక్ సుర్ల తెలియజేశారు. థైరాయిడ్, ఆర్థోపెడిక్ సేవలు, ఎముకల గాయాలతో బాధపడే రోగులకు సిమెంట్ కట్లు, ఇంప్లాంట్, రిమూవల్ ఆర్థోపెడిక్, అపెండిక్స్, హెర్నియా, హైడ్రోసెల్, వివిధ రోగులకు సంబంధించి జనరల్ సర్జరీ సేవలను అందిస్తున్నట్లు వెల్లడించారు. గతకాలంలో ఆర్థోపెడిక్ సర్జరీలకు విశాఖపట్నం, కాకినాడ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, అటువంటిది ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత వైద్యం అక్షయలోనే అందిస్తున్నామని తెలిపారు. పదేళ్ల నుండి పేద ప్రజలకు, కీళ్ళ వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. నర్సీపట్నం, పరిసర ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే పనిలేదన్నారు. ఆసుపత్రిలో నిరంతరం ఇన్, అవుట్ పేషెంట్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లలో కీళ్ల వ్యాధులకు చికిత్స అందిస్తున్నామన్నారు.

మధుమేహాన్ని అదుపు చేయొచ్చు

ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు రమేష్‌కుమార్



ప్రజాశక్తి - గాజువాక : నిరంతర వ్యాయామం, మంచి ఆహారపు అలవాట్లతోనే మధుమేహం (సుగర్ వ్యాధి)ని నియంత్రించవచ్చని ఎంవిఆర్ డయాబెటిస్ ఫుడ్‌కేర్ ఆసుపత్రి ప్రముఖ సుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎం.రమేష్‌కుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మధుమేహం (సుగర్) వ్యాధిపై ప్రజలపై అవగాహన కల్పిస్తూ పలు అంశాలను వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే... సుగర్ వ్యాధి రెండు రకాలుగా ఉంటుంది. టైప్-1, టైప్-2 డయాబెటిస్. ఇప్పుడు టైప్-2 డయాబెటిస్ ఎక్కువగా ఉంది.

సుగర్ వ్యాధికి కారణాలు

- వంశపారంపర్యం, స్థూలకాయం, మానసికఒత్తిడి, శారీరక శ్రమ లోపించడం
- ఆహారపు అలవాట్లలో మార్పు వల్ల సుగర్ వ్యాధి వచ్చే అవకాశాలున్నాయి.

వేగంగా వ్యాధి విస్తరణ

1970లో 50ఏళ్లు పైబడిన వారికి మాత్రమే వచ్చే మధుమేహ వ్యాధి, ఇప్పుడు 30, 40 ఏళ్ల మధ్య ఉన్న వారికి ఎక్కువగా వస్తోంది. దీంతో వ్యాధిపీడితుడు శక్తిసామర్థ్యాలు తగ్గి ఆర్థిక, ఆరోగ్య సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. దేశంలో 1990 నుంచి 2013 సంవత్సరం వరకూ సుగర్ వ్యాధి బాధితులు విపరీతంగా పెరిగారు. 1990 వరకూ సుగర్ వ్యాధి ప్రపంచ గణాంకాల్లో చూస్తే అప్పట్లో 10వ స్థానంలో కూడా లేని వ్యాధి, 2013 లెక్కల ప్రకారం చూస్తే 8వ స్థానానికి చేరుకుంది. సుగర్ వ్యాధి రావడానికి అనుకూలమైన వాతావరణాన్ని మనుషులే సృష్టిస్తున్నారు. ఉదాహరణకు ఒక తుపాకీలో టిగ్గర్ నొక్కితే గాని బుల్లెట్ బయటకు రాదు. అదే విధంగా సుగర్ వ్యాధి రాకుండా టిగ్గర్ నొక్కాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. సుగర్ వ్యాధి రావడానికి శరీరంలో ఆ అవకాశాలను మనుషులే కల్పిస్తున్నారు. శుభకార్యాల్లోనూ, పర్వదినాల్లోనూ, పుట్టినరోజుల్లో, శుభాకాంక్షలు తెలిపే సమయాల్లోనూ విపరీతమైన ఖర్చు చేసి స్వీట్లు, కూల్‌డ్రింక్లు సేవిస్తున్నారు. దీంతో ఈ వ్యాధి వేగంగా వస్తోంది. ఇలాంటి సమయాల్లో పళ్లు, మజ్జిగ, కొబ్బరినీరు వంటివి తీసుకుంటే మంచిది. వీటి ద్వారా సుగర్ వ్యాధి రాదు. పెళ్లిళ్లు చేసేటప్పుడు అతిథులకు బాగా మర్యాద చేయాలనే తపనలో అధికంగా వంటకాలతో భోజనం ఏర్పాటు చేస్తున్నాం. ఇది ఎంత మాత్రం మంచిది కాదు. ఆ భోజనాలు చేయడంతో సుగర్, బిపి, గుండెపోటు, పక్షవాతం వంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సంప్రదాయ బద్దంగా ఉండే పండ్లు, కాయగూరలతోనే భోజనం చేయడం మంచిది.

మంచి ఆహార అలవాట్లతో సంపూర్ణ ఆరోగ్యం

సుగర్ వచ్చింది కదా అని నిరుత్సాహపడాల్సిన పని లేదు. ఆహారపు అలవాట్లు మార్చుకుంటే ఆరోగ్యంగా జీవిస్తారు. పాలిష్ పట్టిన బియ్యం తినకూడదు. ముడి బియ్యం తినాలి. పీచుతో ఉన్న గోధుమపిండిని తినాలి. కొవ్వు ఎక్కువగా ఉన్న తీపి పదార్థాలను తినకూడదు. సంప్రదాయబద్ధమైన (మిగతా 8లో..)

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
సెల్ : 9542175592
ప్రొ॥ బి.కె.నాయుడు
శ్రీ వెంకటేశ్వర మెడికల్ & జనరల్ స్టోర్స్
మా వద్ద అన్ని రకముల మందులు అమ్మబడును.
రామాలయం దగ్గర, తెనుగుపూడిరోడ్, దేవరాపల్లి

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డా॥ డి.సంధ్యారాణి M.B.B.S. మెడికల్ ఆఫీసర్, తురకలపూడి
డా॥ఎస్.సునీల్‌మాధవ్ M.B.B.S. తురకలపూడి PHC
మరియు పి.హెచ్.సి. సిబ్బంది - తురకలపూడి
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ ఎ.నారాయణరావు జిల్లా అధ్యక్షుడు, గ్రామీణ జిల్లా సంపూర్ణ సంరక్షణ సంఘం
డా॥ ఎ.అమరనాథ్ D.M.L.T, D.M.P.H.A. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్
శ్రీసాయి విజయలక్ష్మి మెడికల్ సెంటర్
మెయిన్‌రోడ్, రావికమతం మండలం, అనకాపల్లి జిల్లా.
సెల్ : 9985191318

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ దినేష్‌కుమార్ చిరికి
MBBS., M.D. (జనరల్ మెడిసిన్) KGH
MRCP (లండన్), గోల్డ్ మెడలిస్ట్,
డయాబెటాలజిస్ట్ క్లినికల్ కార్డియాలజిస్ట్ రిజిష్టర్ నెం. 74473
న్యూ లైఫ్ హాస్పటల్
కొత్తూరు జంక్షన్, మెయిన్‌రోడ్, చోడవరం-531036.
సెల్ : 7997597994, 9440557477
చిరంజీవి మెడికల్ షాపు
కొత్తూరు జంక్షన్, చోడవరం

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
Abhay Arogya Hospital
అత్యుత్తమ వైద్యం మీ చేరువలో...
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, తోటి మిత్రులకు, అధికారులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
Dr. LAKKARAJU HARI BABU
MBBS, PGC (Clinical Neurology), BLS, ACLS, ATLS
Medical Office at Chodavaram Cooperative Sugar Factory Ltd.
Ex Jr. Consultant (Neurology) Indus Hospital, Vizag
Ex. Medical Officer NTPC (PSU)
General Physician & Civil Assistant Surgeon
& Clinical Neurologist
D.No. 18-127, Co-operative Colony, Besides Mahati Public School, Chodavaram
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి.
8074288865 / 6302456995
e-mail : hariprince104@gmail.com

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా సహచరవైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, తోటి మిత్రులకు, అధికారులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ కె.ఉషాచైతన్య MBBS
మెడికల్ ఆఫీసర్, పెదగోగాడ పి.హెచ్.సి.
చీడికాడ మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Dr. U.PRADEEP C.A.S.
Dr. M.BHARATHI C.A.S.
Dr. M.SATYA DEEPIKA C.A.S.
Dr. K.SUMEDHA MEGHANA C.A.S.
మరియు గవరవరం పి.హెచ్.సి. సిబ్బంది
పిహెచ్.సి. గవరవరం
చోడవరం మండలం, అనకాపల్లి జిల్లా.

HAPPY DOCTORS' DAY
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డాక్టర్ బి.శ్రీరామమూర్తి (BSC, LA, MS)
శ్రీ కనకమహాలక్ష్మి క్లినిక్ రిజిష్టర్ నెం. 4764
వడ్డాది, బుచ్చెయ్యపేట మండలం. సెల్ : 9491551592
బావిశెట్టి రమణబాబు కాంపౌండర్

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగం : ఆరోగ్య హక్కు చట్ట అవసరం

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇవి రాష్ట్ర శ్రేయస్సు, మానవ వనరుల అభివద్ధిని దెబ్బతీస్తున్నాయి. మహిళలు, పిల్లల ఆరోగ్యం, పోషకాహార లోపం, శిశు మరణాలు, అసురక్షిత తాగునీటి కారణంగా డయేరియా వ్యాధులు, గ్రామీణ ఆరోగ్య మౌలిక సదుపాయాల కొరత, సంస్థాగత ప్రసవ సౌకర్యాల అవసరం, క్యాన్సర్ కేసుల పెరుగుదల, తక్కువ ఆరోగ్య బడ్జెట్ వంటి సమస్యలు సమగ్ర సంస్కరణల అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. 2025 ప్రపంచ ఆరోగ్య దినోత్సవ థీమ్, "ఆరోగ్యకర ప్రారంభం - ఆశాజనక భవిష్యత్తు" (హెల్దీ బిగినింగ్స్ - హోప్‌ఫుల్ ఫ్యూచర్స్), పిల్లలు, సమాజానికి ఆరోగ్యకరమైన పునాదులను నిర్మించడం ద్వారా సుస్థిర భవిష్యత్తును సాధించే దిశగా మార్గదర్శనం చేస్తుంది. ఈ థీమ్‌కు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను విడనాడి, ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా నిర్ధారించే చట్టాన్ని అమలు చేయాలి, తద్వారా ప్రతి వ్యక్తికి ఆరోగ్యకరమైన ప్రారంభం లభించి, ఆశాజనక భవిష్యత్తు ఏర్పడుతుంది.

మన రాష్ట్రంలో మహిళలు, పిల్లల ఆరోగ్యం ఆందోళనకర స్థితిలో ఉంది. ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 (2019-20) నివేదిక ప్రకారం, 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 31.2 శాతం మంది కుంగిపోయారు, 29.6 శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారు, 63 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. గర్భిణీ కాని మహిళలలో 59 శాతం, గర్భిణీ మహిళలలో 54 శాతం మంది రక్తహీనతతో ఉన్నారు. 2024లో శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి జననాలకు 25గా నమోదైంది. ఈ గణాంకాలు దక్షిణాది రాష్ట్రాలలోకెల్లా మన రాష్ట్రంలోనే అత్యధికంగా ఉండడం ఆందోళన కల్గిస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు వంటి గిరిజన జిల్లాల్లో ఈ సమస్యలు మరింత తీవ్రంగా ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడం, రక్తహీనత నివారణ కోసం ఐరన్ సప్లిమెంట్లను సమర్థవంతంగా అందించడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తరించడం ఈ సమస్యలను తగ్గించడంలో కీలకం. అయితే ఈ సమస్యలను పరిష్కరించడానికి ఆరోగ్య బడ్జెట్‌ను రాష్ట్ర డిజిపిలో 6 శాతానికి పెంచాలని ప్రజా ఆరోగ్య వేదిక డిమాండ్ చేస్తోంది. ఎందుకంటే ప్రస్తుత 1.24 శాతం కేటాయింపు జాతీయ ఆరోగ్య విధానం 2017లో సిఫార్సు చేసిన 2.5 శాతం కంటే చాలా తక్కువ.

అసురక్షిత తాగునీరు ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్యానికి పెను సవాలుగా మారింది. 2024లో విజయనగరం జిల్లా గుర్ల మండలంలో డయేరియా వ్యాధి వ్యాప్తి చెంది, సుమారు 140 మంది ఆసుపత్రిలో చేరారు. 8 మంది మరణించారు. ఈ సంఘటనకు కలుషిత తాగునీరే కారణమని గుర్తించిన అధికారులు, గ్రామంలోని బోరుబావులను మూసివేసి, నీటి నమూనాలను పరీక్షలకు పంపారు. ఇలాంటి సంఘటనలు చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు వంటి జిల్లాల్లో కూడా నమోదయ్యాయి. ఇక్కడ డయేరియా కేసులు అధికంగా ఉన్నాయి. ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 ప్రకారం, రాష్ట్రంలోని 60 శాతం కంటే ఎక్కువ గ్రామీణ గహాలకు పైప్‌లైన్ ద్వారా సురక్షిత నీటి సరఫరా లేదు. జల జీవన్ మిషన్ ద్వారా 2019లో 16 శాతం నుండి 2023లో 62 శాతం గహాలకు నీటి సరఫరా పెరిగినప్పటికీ, నీటి నాణ్యత, స్థిరమైన సరఫరా ఇంకా సవాళ్లుగా ఉన్నాయి. ఫ్లోరైడ్, ఆర్సెనిక్ వంటి రసాయన కలుషితాలు, బాక్టీరియా కల్మషాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ప్రభుత్వం 2025లో అందరికీ సురక్షిత తాగునీటిని నిర్ధారించేందుకు నీటి నాణ్యత పరీక్షలను బలోపేతం చేయడం, క్లోరినేషన్ వంటి చర్యలను విస్తరించడం, గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన నీటి సరఫరా వ్యవస్థలను నిర్మించడం అత్యవసరం.

గ్రామీణ ఆరోగ్య మౌలిక సదుపాయాలు కూడా అనేక లోపాలతో సతమతమవుతున్నాయి. నెల్లూరు జిల్లాలో 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై నిర్వహించిన అధ్యయనం ప్రకారం, ఈ కేంద్రాలలో పరికరాలు, సిబ్బంది, మందుల కొరత ఉంది. 53.3 శాతం కేంద్రాలలో వీల్‌చైర్ స్లోప్‌లు లేవు. ఇది వికలాంగుల అవసరాల పట్ల సదుపాయాలు కల్పించడంలో లోపాన్ని సూచిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల కొరత వల్ల గర్భిణీ స్త్రీలు సకాలంలో ఆసుపత్రులకు చేరుకోలేకపోతున్నారు. ఇది మాతా-శిశు మరణాలకు దోహదపడుతోంది. ఏజెన్సీలో అనేక ప్రాంతాలలో రవాణా సదుపాయాల లోపం కారణంగా నేటికి ప్రసవ సమయంలో మహిళలను డోలీలలో తీసుకు వెళ్లే పరిస్థితి ఉంది. సరైన సదుపాయాలు కల్పించి సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడం ఈ మరణాలను తగ్గించడంలో కీలకం. అందుకోసం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో లేబర్ రూమ్‌లను మెరుగుపరచడం, నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బందిని నియమించడం, గ్రామీణ రవాణా సౌకర్యాలను బలోపేతం చేయడం అవసరం. జననీ సురక్ష యోజన వంటి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, గర్భిణీ స్త్రీలలో అవగాహన పెంచడం కూడా అత్యవసరం. రూరల్ ఎమర్జెన్సీ హెల్త్ ట్రాన్స్‌పోర్టేషన్ స్కీమ్‌ను ప్రవేశపెట్టడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా కొండ ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ సామర్థ్యాన్ని పెంచవచ్చు.

క్యాన్సర్ కేసుల పెరుగుదల ఆంధ్రప్రదేశ్‌లో మరో తీవ్రమైన ఆరోగ్య సవాలుగా మారింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత, తెలంగాణలో ఎంఎన్‌జె ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ వంటి ప్రముఖ క్యాన్సర్ చికిత్సా సంస్థ ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో సమానమైన (మిగతా 12లో..)

- టి.కామేశ్వరరావు
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
ప్రజా ఆరోగ్య వేదిక
(జన్ స్వాస్థ్య అభియాన్ అనుబంధ సంస్థ).

మధుమేహాన్ని అదుపు చేయొచ్చు

(7వ పేజీ తరువాయి..) స్వీట్లు అంటే బూరెలు వంటివి తినవచ్చు.

శారీరక శ్రమ ఉత్తమమార్గం

శారీరక శ్రమను నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలి. అవకాశమున్నప్పుడు సైకిల్ తొక్కేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రతిఒక్కరూ ఎవరి పనులు వారే చేసుకోవాలి. టివి చూసేటప్పుడు రిమోట్ సంస్కృతి విడనాడాలి. ప్రతి రోజూ వ్యాయామంలో మొదట యోగా అత్యుత్తమమైనది. తర్వాత సైకిల్ తొక్కడం, ఈత, డ్రిల్, నడక తదితరాలు వీలును బట్టి చేస్తే మంచిది. అవకాశమున్న వారు ఇంట్లో మొక్కలు, కాయగూరలు పెంచే కార్యక్రమం చేపట్టాలి. దీంతో శారీరక శ్రమ లభించడంతోపాటు మంచి కూరగాయల్ని కూడా తినవచ్చు.

మానసిక ఒత్తిడి ఒద్దు

పిల్లలు మంచి మార్కులు తెచ్చుకోవాలని తల్లిదండ్రులు ఒత్తిడి చేస్తుంటారు. దీంతో వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇటీవల కాలంలో 20 నుంచి 30 ఏళ్ల మధ్య ఉన్న వారు కూడా సుగర్‌వ్యాధికి గురవుతున్నారు. పెద్దవాళ్ల విషయానికొస్తే కుటుంబ అవసరాలకు సరిపడా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో ఆదాయం పెరగడానికి విశ్రాంతి లేకుండా ఒత్తిడికి గురవుతున్నారు.

ఆ ఒత్తిడిలో వారు ఎక్కువగా తినడంతో ఈ వ్యాధి వస్తోంది. ఒత్తిడిని తగ్గించుకుంటే సుగర్ వ్యాధి దరిచేరకుండా చేయొచ్చు. మనిషి ఎత్తును బట్టి వారి బరువును ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలి. స్థూలకాయాన్ని తగ్గించుకుంటే ఈ వ్యాధి బారిన పడకుండా చూసుకోవచ్చు.



ప్రజారోగ్యం - దాని ప్రాముఖ్యత

ఆరోగ్యమే మహాభాగ్యం అనేది నానుడి. మనిషి శారీరకంగా, మానసికంగా, సామాజికంగా, ఆర్థికంగా తను ఉన్న పరిసరాలలో హాయిగా జీవించడాన్ని ఆరోగ్యం అంటారు. ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలి. ఆరోగ్యంగా ఉండేందుకు ప్రయత్నించాలి. మంచి ఆరోగ్య పరిసరాలను కల్పించుకోవాలి. ఆరోగ్యంగా ఉండమని ఇతరులకు సలహా ఇవ్వాలి. మనిషి శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా స్వల్పంగా మార్పును తన జీవన పరిస్థితులలో గమనిస్తే దానినే వ్యాధి లేక అనారోగ్యం అంటారు.

అరోగ్యవంతుని శారీరక లక్షణాలు ఏమిటంటే వయస్సుకు తగ్గ బరువు, అన్ని శరీర అంగములు పనితీరు అనుకొన్న స్థాయిలో ఉండటం, రక్తంలో చక్కెర స్థాయి మామూలుగా ఉండటం, బిఎమ్ఆర్ సరైన రీతిలో ఉండటం. దేశాభివద్ధికి, సౌభాగ్యానికి ఆరోగ్యం ముఖ్యమైనది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం ఆరోగ్యం అంటే శారీరక, మానసిక, సాంఘిక, ఆధ్యాత్మిక కుశలత. అంతే కాని కేవలం ఏదైనా ఒక వ్యాధి కాని, వైకల్యం కాని, లేకపోవడం మాత్రమే కాదని వివరిస్తుంది. ఒక వ్యక్తి సామర్థ్యం గురించి తెలుసుకొని ఉండటం, జీవితంలో సంభవిస్తూ ఉండే సాధారణ శ్రమ, ఒత్తిడికి తట్టుకొని ఉండగలగడం, ఉత్పాదకశక్తితో పనిచేయగలిగి ఉండటం, అతను లేక ఆమె సమాజానికి తన వంతు తోడ్పాటును అందించడంతో వుండే మానసిక ఆరోగ్యాన్ని ఒక మనోకుశలతగా ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్ణిస్తుంది. వాస్తవిక దష్టితో చూసినపుడు మానసిక ఆరోగ్యం అనేది ఒక వ్యక్తి మానసిక శ్రేయస్సుకు పునాది వంటిది. వ్యక్తి సమర్థవంతంగా పని చేయడానికి ఉపయోగపడేది. అలాంటి ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు పౌష్టికాహారం, శారీరక వ్యాయామం, మానసిక వ్యాయామం (ధ్యానం) మొదలైనవి క్రమం తప్పకుండా చేయాల్సి ఉంటుంది. చక్కని ఆరోగ్యం కోసం మనం ఎన్నో రకాలైన నివారణ పద్ధతులను అవలంబించాల్సి ఉంటుంది. అందుకు ప్రజా ప్రభుత్వాలు, ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు, సమాజంలోని అన్ని సంయుక్తంగా సమర్థవంతంగా కలిసి పనిచేయాల్సి వుంటుంది. ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించాల్సి ఉంటుంది. కానీ దురదష్టవశాత్తు అత్యల్ప నిధులు ఈ రెండు రంగాలకే కేటాయించబడుతున్నవి. విద్య లేనిదే వివేచనరాదు. వివేచన లేనిదే విచక్షణ రాదు. విచక్షణ లేనిదే వ్యాధి నివారణపై అవగాహన, ఆచరణ వుండదు. సంపూర్ణ ఆరోగ్యం కోసం వ్యాధి నివారణ నియంత్రణ ఎంతో అవసరం. ఈ వ్యాధి నివారణ పద్ధతులు పలురకాలు.

1.ఆదిమ వ్యాధి నివారణ: సామాజిక పర్యావరణ పరిస్థితులను బట్టి ప్రమాద కారకాలను గుర్తించి, వాటిని ఆదిలోనే నివారించటం. ఇలాంటి వాటి గురించి ప్రజలలో అవగాహన కల్పించాలంటే కొన్ని చట్టాలు, విధి విధానాలు అవసరం. ఈ పద్ధతిని ముఖ్యంగా పిల్లలలో అన్వయించాల్సి వుంటుంది. ఎందుకంటే కొన్ని సామాజిక పరిస్థితుల వల్ల వ్యాధులు విస్తరించే అవకాశం వుంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో పార్కులు, రోడ్లకి ఇరువైపులా కాలి బాటలు నిర్మించడం వల్ల పిల్లలు కూడా శారీరక శ్రమ అలవాటు చేసుకుంటారు. దీని వలన ఊబకాయం, గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధులను అరికట్టవచ్చు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం, బహిరంగ మూత్రవిసర్జన చేయకుండటం, ఇంటి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకపోవడం వంటి వాటి వల్ల అ వ్యాధులను ఆదిలోనే నివారిం చవచ్చు.

2.ప్రాథమిక వ్యాధి నివారణ : హానికరమైన సూక్ష్మజీవుల వలన వ్యాధులు రాకుండా ఉండేందుకు ఈ ప్రాథమిక వ్యాధి నివారణ చాలా అవసరం. ఆరోగ్యకరమైన వ్యక్తులతో వ్యాధి నిరోధకశక్తిని పెంపొందించే పద్ధతులపై అవగాహన కల్పించటం, క్రమం తప్పకుండా ఆయా సీజన్లో వచ్చే వ్యాధులకు వ్యాక్సిన్స్ వేయించటం చేయాల్సి వుంటుంది. సరైన జీవనశైలి, సరిపడ నిద్ర, మంచి ఆహారపు అలవాట్లను గురించి ప్రజలలో చైతన్యం తేవాల్సి వుంటుంది.

3.ద్వితీయ వ్యాధి నివారణ : ఇందులో వ్యాధులను మొదటి దశలోనే గుర్తించి నియంత్రించటం అంటే క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర శాతం కనుక్కొనే పరీక్షలు చేయించుకోవడం. స్త్రీలలో 'పాప్ స్మియర్' (మామోగ్రామ్) వంటి స్క్రీనింగ్ పరీక్షల ద్వారా గర్భాశయ ముఖద్వార సంబంధ కేన్సర్ (సర్వైకల్ కేన్సర్), రొమ్ము కేన్సర్ వంటివి నివారించవచ్చు. ఆహారంలో అధిక ఉప్పు, నూనె, మసాలాలు తగ్గించి తినటం ఎంతో అవసరం.

4.తృతీయ వ్యాధి నివారణ: ఈ పద్ధతిలో వ్యాధి నుండి ఎంత త్వరగా లేదా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా బయట పడాలి అనేది ప్రాముఖ్యం. ఈ పద్ధతిలో వ్యాధి ప్రభావాన్ని తగ్గించే చర్యలు చేపట్టడం, భవిష్యత్తులో ఏమైనా వుంటే దానికి సంబంధించిన పునరావాస పద్ధతులు (రిహాబిలిటేషన్) పాటించడం అనేది ముఖ్యం.

ప్రస్తుత వైద్య ప్రక్రియలో చాలా సందర్భాలలో జరుగుతుండే పొరపాటు ఏమిటంటే అధిక మోతాదులో మందులు అవసరానికి మించి వాడటం (ఓవర్ మెడికేషన్). చిన్నపాటి జలుబుకు కూడా పెద్ద యాంటీబయాటిక్స్ వాడటం, శారీరక శ్రమ వల్ల వచ్చే కండరాల నొప్పులకు కూడా పెయిన్ కిల్లర్స్ వాడటం సర్వసాధారణం అయింది. ఇలాంటివి మారాలి. వీలైనంత వరకు చిట్కాల ద్వారానే రోగాలు నయం చేసుకోగలం అనే ధకృధం కూడా చాలా వరకు హాని చేస్తుంది. కావున స్వంత వైద్యాలు, నాటు వైద్యాలు పక్కన పెట్టి వైద్యుల సలహా మేరకు ఆరోగ్య సంరక్షణ చేసుకోవడం మంచిది. ఎడాపెడా వాడే యాంటిబయాటిక్స్ వలన యాంటిబయాటిక్ రెసిస్టెంట్ సూక్ష్మజీవులు ప్రబలి ప్రాణాంతక వ్యాధులు వస్తాయి. కనుక వాటిని జాగ్రత్తగా వాడాలి. కొన్ని దేశాలలో వ్యాధి నివారణ పద్ధతుల కోసం టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేసి వున్నాయి. ప్రభుత్వ విధానాలు ఇలాంటివి ఎన్ని వున్నా ప్రజలలో చైతన్యం లేకుంటే వీటిని అమలు చేయడం కష్టం. ఎందుకంటే ఇలాంటి నివారణ పద్ధతులన్నీ ఆరోగ్యవంతులకే చేస్తాం కనుక ఈ పద్ధతులపై ప్రజలలో ఒక రకమైన నిర్లిప్తత వుంటుంది. ప్రభుత్వం కల్పించే ఈ సౌకర్యాలు అన్నింటినీ రకరకాల కారణాల వల్ల ప్రజలందరూ ఉపయోగించుకోలేక పోతున్నారనేది వాస్తవం. ఈ నివారణ పద్ధతులు ప్రజల మనస్సులలోనికి చొచ్చుకుపోవాలన్నా, సరైన రీతిలో పాటించాలన్నా ప్రభుత్వం కొన్ని నియమ నిబంధనలు విధించాల్సి వుంటుంది. అవి పొగాకు సంబంధ ఉత్పత్తులపై (చుట్ట, సిగరెట్, బీడి, పాన్) పన్నులు ఎక్కువగా విధించటం, అలాంటి ఉత్పత్తుల ప్రకటనలు నిషేధించడం, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందే ఏర్పాట్లు చేయడం, రోడ్లకు ఇరువైపుల కాలి బాటలు నిర్మించడం, సరైన సమయాల్లో వ్యాక్సిన్స్ వేయడం, పొగాకు వాడకాన్ని తగ్గించే కార్యక్రమాలు చేయడం, సూక్ష్మపోషక మందులను అందించడం, గర్భాశయ క్యాన్సర్లు పసిగట్టే పరీక్షలను 25 సంవత్సరాలు దాటిన ప్రతి స్త్రీకి చేయడం, మామోగ్రామ్, కాలనోస్కోపినిర్ధారించే పరీక్షలు చేయడం, అధిక రక్తపోటును గుర్తించే ప్రోగ్రాం చేయడం వలన ప్రజలలో చైతన్యం వచ్చి ఆరోగ్య సంరక్షణ చేసుకొనే వీలుంటుంది. కనుక ప్రజలందరూ వ్యాధి నివారణపై అవగాహన కలిగి వ్యాధిరహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి. – డాక్టర్ పి.శ్రీనివాసులు రెడ్డి,





ప్రజల మనిషి కొరటాల

- నేడు ఆయన వర్ధంతి

కామ్రేడ్ కొరటాల తొలి తరానికి చెందిన కమ్యూనిస్టు. స్వాతంత్ర్యానికి ముందే విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా ఉంటూ తదనంతరం కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా, పొలిట్‌బ్యూరో సభ్యునిగా బాధ్యతలు నిర్వహించిన కొరటాల వ్యవసాయ కార్మిక, రైతు ఉద్యమాల్లో గణతికెక్కారు. వృత్తిదారుల సమస్యలపై అవిరళ కృషి జరపడం ఆయనలోని ప్రత్యేకత. ఏ సమస్యనైనా లోతుగా అధ్యయనం చేసి, డిమాండ్లు రూపొందించి, వాటి సాధనకు పోరాట, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టేవారు. తద్వారా ఆయా వర్గ ప్రజల మన్ననలను చూరగొనేవారు. చేనేత సమస్యలను చేపట్టి వారిలో ఒకరిగా మారిపోయారు. గీత కార్మికుల సమస్యలపైనా ఆయనకు సమగ్ర అవగాహన ఉంది. జులై 1న ఆయన వర్ధంతి. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు.. ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.

రాష్ట్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) బాధ్యతలు చేపట్టడానికి 1984లో నేను నాటి రాష్ట్ర కేంద్రమైన విజయవాడ వచ్చినప్పటి నుంచి కొరటాలతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పడ్డాయి. పార్టీ తరపున ఆయన యువజనోద్యమాన్ని గైడ్ చేసేవారు. ఆయనిచ్చిన ప్రోత్సాహంతోనే బహుముఖ కార్యక్రమాలు చేపట్టి డివైఎఫ్ఐని చురుకైన రాష్ట్రవ్యాపిత సంఘంగా రూపొందించగలిగాం. సంక్రాంతి ఆటల పోటీలను రాష్ట్రవ్యాపిత ఉద్యమంగా మార్చడంలో ఆయన పాత్ర చాలా ఉంది. నిరుద్యోగ సమస్యపై వినూత్నంగా అంచెలంచెల ఉద్యమం చేపట్టాం. దాని కొనసాగింపుగా చలో హైదరాబాద్‌కి వేలాది మందిని కదిలించి ఆఖరికి ప్రభుత్వోద్యోగాలపై అప్పటి వరకున్న నిషేధాన్ని తొలగింపు చేసుకోగలిగాం. యువజనోద్యమ చరిత్రలో నిలిచి పోయే విధంగా రెండుసార్లు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర యువజనోత్సవాలు నిర్వహించాం. కామ్రేడ్ కొరటాల ప్రోద్బలంతో అంతర్జాతీయ యువజన సంవత్సరాన్ని దీనికి ఆలంబనగా చేసుకున్నాం. తుపాను, వరదలు, కరువు వంటి ప్రకృతి బీభత్సాలు జరిగినప్పుడు వెనువెంటనే రంగంలోకి దిగి సహాయ కార్యక్రమాలు అందించే విధంగా యువజన సంఘాన్ని ఆయన గైడ్ చేశారు. ఇలాంటి సహాయ కార్యక్రమాల నిమిత్తమే మావోయిస్టుల నిర్బంధం దారుణంగా ఉన్నప్పుడు భద్రాచలం డివిజన్ చింతూరు ప్రాంతంలో వరద సహాయ కార్యక్రమాల్లో అమరజీవి కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డితో కలసి ప్రత్యక్షంగా 20 రోజులు పాల్గొన్నాను. అదొక మరుపురాని అనుభవం. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆకలి చావులు సంభవించినప్పుడు కూడా ఇలాగే యువజన సంఘం కార్యకర్తలను అంబలి కేంద్రాల నిర్వహణకు ఆయన సూచన మేరకే పంపాం. యువజనోద్యమంలో పని చేసిన కాలంలో ఇలాంటి అనుభవాలెన్నో కామ్రేడ్ కొరటాలతో కలసి పెనవేసుకుపోతాయి.

ఆ తర్వాత యువజన సంఘం నుంచి రైతు సంఘానికి మారాక కామ్రేడ్ కొరటాలతో కలసి ప్రత్యక్షంగా పనిచేసే అవకాశం వచ్చింది. అప్పుడే ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి వరకు ఆయనే రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి. యువజన సంఘంలో ఉండగానే రైతాంగానికి సంబంధించిన అనేక సమస్యలపై మమ్మలను కూడా భాగస్వాములను చేసేవారు. ప్రకాశం జిల్లా రైతుల ఆత్మహత్యలను వెలుగులోకి తెచ్చి దానిపై నాటి ఎన్‌టిఆర్ ప్రభుత్వం కదిలేలా ఉద్యమం చేపట్టారు. అందులో ఆయన ప్రత్యక్ష పాత్రధారి. గ్రామ గ్రామాన జాతాలు నిర్వహించి ఆ సమస్యకు ప్రాధాన్యతను కల్పించారు. మొదట అంగీకరించక పోయినా తదుపరి ప్రభుత్వం దిగొచ్చింది. నాటి జిల్లా కలెక్టర్ జయప్రకాశ్ నారాయణ దీనిపై ప్రభుత్వానికి నివేదిక పంపారు. తర్వాత నీటి వనరుల కల్పనకు అనేక ఎత్తిపోతల పథకాలను చేపట్టడంతో రైతాంగానికి కొంత ఊరట లభించింది. ఇలాంటి ఉద్యమాల ఫలితంగానే నాటి విపి సింగ్ ప్రభుత్వం వామపక్షాల మద్దతుతో రుణమాఫీ పథకం ప్రకటించింది. దీన్ని అమలు చేయించడంలో కొరటాల తీవ్రంగా ప్రయత్నించారు. 1991లో పివి.నరసింహారావు సంస్కరణలను ఆరంభించి రైతాంగంపై అనేక భారాలు మోపారు. ప్రకాశం జిల్లాలో ఆరంభమైన ఆత్మహత్యలు తదనంతరం రాష్ట్రవ్యాపితమయ్యాయి. సంస్కరణల మొదటి దెబ్బ రైతాంగంపైనే పడింది. ఎరువులపై సబ్సిడీ తగ్గించి రేట్లు పెంచారు. అవీ దొరక్క రైతాంగం ఆందోళనకు దిగితే చిలకలూరిపేటలో కాల్పులు జరిగి ఇద్దరు రైతులు మరణించారు. అవే సంస్కరణలను మరింత వేగంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక కొనసాగించారు. వాటి ఆరంభమూ రైతాంగంపైనే పడింది. 1997లో విద్యుత్, నీటితీరువా రేట్లు పెంచారు. నాడు పశ్చిమగోదావరి జిల్లా కాల్దారిలో కాల్పులు జరిగి ముగ్గురు రైతులు ప్రాణాలు కోల్పోయారు.

కొరటాల సూచనపై కామ్రేడ్ బోడేపూడితో కలసి వెంటనే దుర్ఘటన స్థలానికి చేరుకొని రైతులకు సంఘీభావంగా నిలబడ్డాం. ఇలాంటి సందర్భాలలో రైతాంగాన్ని కదిలించి రాష్ట్రవ్యాపితంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాం. అన్ని రైతు సంఘాల్లా కాకుండా మన రైతు సంఘం పేద రైతుల సమస్యలపై ప్రత్యేక కృషి చేయాలనేవారు. అందులో భాగంగానే కౌల్దార్ల సమస్యలు, పాల రైతుల, కూరగాయల రైతుల సమస్యలు తీసుకొని కృషి చేయాలనుకున్నాం. ఇలా రైతాంగ సమస్యలను అధ్యయనం చేయడంలో, వాటికి పరిష్కారాలు చూపించడంలో ఆయనకు ఆయనే సాటి. ప్రజలు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టీ పట్టనట్లు వ్యవహరించేవారిని సున్నితంగా మందలించి కార్య రంగంలోకి దించడానికి ప్రయత్నించేవారు. రైతు సంఘ నిర్మాణాన్ని విస్తరింప చేసుకోవాలంటే దానికి ప్రత్యేకంగా కేడర్ కావాలి. వారిని రోజువారీ పనిలో భాగస్వాముల్ని చేయాలి. నిర్మాణంలో ఇముడ్చు కోవాలి. ఈ కృషిలో కొరటాల తోడ్పాటు అద్భుతం.

2000 సంవత్సరంలో రైతు సంఘం నుండి ప్రజాశక్తి బాధ్యతల్లోకి మారాను. అప్పుడు కూడా ఆయనతో సన్నిహితంగా మెలిగే అవకాశం వచ్చింది. నాడు ఆయన ప్రజాశక్తి సాహితీ సంస్థకు ఛైర్మన్‌గా ఉండేవారు. చాలా చురుగ్గా ఉండేవారు. రాజకీయ కార్యకలాపాలతో ఎంత బిజీగా ఉన్నా ప్రజాశక్తికి తగినంత సమయం కేటాయించేవారు. పత్రిక అభివృద్ధిలో ఆయన పాత్ర ఎన్నదగింది. సుందరయ్య, మోటూరు హనుమంతరావుల తర్వాత ప్రజాశక్తి పెరుగుదలలో కొరటాల పాత్రనే చెప్పుకోవాలి. కొత్త ఎడిషన్లు, జిల్లా టాబ్లాయిడ్స్, సబ్ సెంటర్లు పెట్టడంలో ఆయన పాత్ర చాలా ముఖ్యమైంది. సర్క్యులేషన్ పెంపుదలకు నిరంతరాయంగా తపన పడేవారు. ప్రజాశక్తి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోకుండా నిలదొక్కుకోవడంలో ఆయన పాత్రను విశేషంగా చెప్పుకోవాలి. ఇలా ఆయన ఏ రంగంలో ఉన్నా ఇది తన పని, ఇది తన పని కాదు అనుకుంటూ యాంత్రికంగా వ్యవహరించేవారు కాదు. ఎక్కడ తన అవసరం ఉన్నా అక్కడ ఆయనుండేవారు.

కామ్రేడ్ కొరటాల ఎమ్మెల్యేగా చేశారు. సీనియర్ రాజకీయ నాయకుడు. అనేక మంది ఉన్నతాధికారులతో, రాజకీయవేత్తలతో మంచి సంబంధాలుండేవి. అనేక మంది ముఖ్యమంత్రులు ఆయనకు బాగా తెలుసు. కానీ అహంకారం ఆయన దరిదాపుల్లోకి కూడా రాలేదు. ఎప్పుడూ నవ్వుతూ, స్నేహంగా ఉండేవారు. చాలా మంది తమకన్నా జూనియర్లతో స్నేహంగా ఉండలేరు. కాని కొరటాలకు వయసుతో నిమిత్తం లేదు. ఎంత చిన్న పిల్లలైనా భుజంపై చేయేసి ఏరా బాబూ అంటూ పలకరించేవారు. అవతలవారు పులకరించి పోయేవారు. ఆయన చిన్నవాళ్లను ఏరా అంటే ఎవరూ అమర్యాదగా తీసుకునేవారు కాదు. అలా పిలవకపోతేనే బాధపడేవారు. అదే ఆయనలోని ప్రత్యేకత. అందరితో వ్యక్తిగతంగా మంచి సంబంధాలుండేవి. కలివిడిగా ఉండేవారు. కార్యకర్తల పట్ల ఆపేక్ష ప్రదర్శించేవారు.

ఎవరికైనా ఏదైనా సమస్య వస్తే కొరటాల దగ్గర స్వేచ్ఛగా చెప్పుకోవచ్చనే భరోసా ఉండేది. అలాంటి చనువును ఆయనిచ్చేవారు. అదే సమయంలో నిర్మాణ చట్రాన్ని దాటేవారు కాదు. తప్పు చేసిన వారిని ఓపిగ్గా సరిదిద్దడానికి ప్రయత్నించేవారు. ఎవరు ఇబ్బంది పడుతున్నా –అది ఆర్థిక సమస్యే కావచ్చు లేదా వ్యక్తిగత, కుటుంబపరమైన సమస్య కావచ్చు– వాటిని పరిష్కరించడానికి తోడ్పడేవారు.

నిరంతరాయంగా ప్రజల మధ్యనే ఉండటం, వారి గురించే ఆలోచించడం, వారి సమస్యలు తెలుసుకోవడం, వాటికి పరిష్కారాలు వెతకడం కొరటాల నిత్యకృత్యం. అందుకే ఆయన్ను ప్రజల మనిషి అనొచ్చు. పదవున్నా లేకున్నా ఆయన వైఖరిలో ఎలాంటి మార్పూ ఉండేది కాదు. పదవుల కోసం ఏనాడూ తపన పడలేదు. కార్యకర్తలతో సన్నిహితంగా మెలగడం, వారు చెప్పే విషయాలు వినడం, పరిష్కారాలు సూచించడం కమ్యూనిస్టుగా ఆయనలోని ఒక ప్రత్యేకత. ఇన్ని సుగుణాలున్న కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ పేరు విశాఖ ఎడిషన్ భవనానికి పెట్టడం శుభపరిణామం. జులై 1న ఆయన వర్ధంతి సందర్భంగా ప్రజాశక్తి విశాఖ ఎడిషన్ ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత

◆ చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ అయ్యప్ప

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : సీజన్ నుంచి మరో సీజన్‌లోకి ప్రవేశించే ముందు రకరకాల ఇన్‌ఫెక్షన్లు దాడి చేస్తాయి, చల్లని వాతావరణం వైరస్‌ల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుంది. అందువల్ల ప్రస్తుత సీజన్‌లో వైరల్ ఇన్‌ఫెక్షన్లు, జ్వరాల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ప్రతి పది మందిలో ముగ్గురు లేదా నలుగురికి జలుబు, ఇద్దరు లేదా ముగ్గురికి జ్వరంతో కూడిన వైరల్ ఇన్ఫెక్షన్లు సాదారణంగా వస్తుంటాయి. ఈ నేపథ్యంలో సీజన్ మార్పులో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అయ్యప్ప డాక్టర్స్ డే సందర్భంగా ముచ్చటించి పలు సూచనలు చేశారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

వైరల్ ఫీవర్స్ ఎందుకు వస్తాయి ?

కలుషిత నీరు, ఆహారం తీసుకున్నప్పుడు కూడా వైరల్ ఫీవర్స్ విజంభిస్తాయి. రక్తంలో ఉండే తెల్లరక్త కణాల సంఖ్య క్రమంగా తగ్గడంతో శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. ఈ ఇన్ఫెక్షన్లు, జ్వరాలు, పిల్లల్లో చాలా త్వరగా వ్యాప్తి చెందుతాయి. జన సముదాయం ఎక్కువగా ఉన్నచోట వైరస్ ఎక్కువగా ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే జ్వరాలు పిల్లల్లో త్వరగా వ్యాప్తి చెందుతాయి. వైరల్ ఫీవర్ గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్నిసార్లు శ్వాసనాళాల ద్వారా కూడా వ్యాపిస్తుంది.

వైరల్ ఫీవర్ లక్షణాలు ఏమిటి?

వైరల్ ఫీవర్ సోకితే ఒళ్లు నొప్పులు, జ్వరం, నీరసం, నిస్సత్తువ, స్కిన్ రాషెస్, వికారం, తలనొప్పి, ఆకలి మందగించడం, గొంతునొప్పి, ముక్కు కారడం, దగ్గు, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. లక్షణాల తీవ్రత తగ్గడానికి వ్యాధి నుంచి ఉపశమనం కలగడానికి మాత్రమే మందులు ఉపకరిస్తాయి.

వైరల్ ఫీవరు ప్రథమ చికిత్స ఏమిటి?

వైరల్ ఫీవర్ లక్షణాలలో రెండు మూడు కనిపించినా ఎక్కువగా నీళ్ల - తాగించాలి. దీని వల్లన శరీరం డిహైడ్రాషన్కు గురికాకుండా ఉంటుంది. త్వరవాత తగినంత విశ్రాంతి ఇవ్వాలి. తేలికపాటి ఆహారం ఇవ్వాలి. తాజా మెంతి వాటర్ తాగించాలి. దీంతో వైరస్ నాశనం అవుతుంది. ఇది వైరస్ ను ఎక్కువ కాలం బతకనివ్వదు. వెంటనే వైద్యులను సంప్రదించాలి, సాధారణంగా వర్షాల సీజన్‌లో కనిపించే 'గొంతు నొప్పి'కి 90శాతం వైరస్ కారణం, దీన్ని తగ్గించేందుకు గోరు వెచ్చటి నీటిలో ఉప్పు వేసుకొని తరుచుగా పుక్కిట పట్టటం, లేదా మార్కెట్లో లభించే యాంటీసెప్టిక్ లోషన్ల నీటిలో వేసుకొని పుక్కిట పట్టడం మంచిది. కొద్దిమందికి స్ట్రెప్టోకాకల్ వంటి బ్యాక్టీరియా వల్ల గొంతునొప్పి రావచ్చు. గొంతు నొప్పి, తగ్గకున్నా, తెల్లటి చీము పొక్కుల వంటివి కనబడుతున్న వైద్యులను సంప్రదించాలి.

రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ఎలా ?

వ్యాధి నిరోధక శక్తిని మెరుగ్గా ఉంచడంలో మనం తీసుకునే ఆహారం ఎంతో ప్రధానం. పిల్లలకు చాయ్, బిస్కెట్, సమోసా వంటివి అలవాటు చేయొద్దు. స్నాక్స్ బదులుగా పండ్లు తినిపిస్తే వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. నిమ్మ, నారింజ వంటి సిట్రస్ జాతి ఫలాలను ఇవ్వడం వల్ల ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

వైరల్ ఫీవర్ ఇన్ఫెక్షన్ చాలా త్వరగా వ్యాప్తి చెందుతుంది. కాబట్టి ఆహారం షేర్ చేసుకోవద్దు. సాధారణ వైరల్ ఫీవర్ తొమ్మిది రోజులపాటు ప్రభావం చూపిస్తుంది. చల్ల దనానికి శరీరభాగాలు శక్తీహీనంగా మారి సూక్ష్మ క్రిములు సులువుగా శరీరంలోకి ప్రవేశిస్తాయి. చల్లదనం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షంలో వెళ్తే గొడుగు, రెయిన్ కోట్స్ తప్పనిసరిగా వాడాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి. పిల్లల లంచ్ బాక్సో పండ్లు ఎక్కువగా పెట్టాలి. నూనె పదార్థాలు తక్కువగా ఇవ్వాలి. వర్షంలో తడిసినప్పుడు జలుబు చేస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలి.

ఆరోగ్యంపై అవగాహన అవసరం

ఇష్టారాజ్యంగా మందులు వేసుకోవడం ప్రాణాంతకం

డాక్టర్ అమర్‌నాథ్

ప్రజాశక్తి- రావికమతం: గ్రామీణ ప్రాంతాలలో రోగులు అందుబాటులో ఉన్న ఆర్ఎంపి వైద్యుల వద్ద వైద్యం పొందాక ఒకటి రెండురోజుల్లో జబ్బు నయం కాకపోతే తక్షణమే మెరుగైన వైద్యం కోసం వైద్య నిపుణులను సంప్రదించాలని రావికమతం రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ డాక్టర్ అమర్‌నాథ్ సూచించారు. చాలా మంది వ్యాధి తీవ్రత ఎక్కువై ఆరోగ్యం విషమించే వరకు గ్రామాల్లోనే ఉండిపోవడం, చివరి దశలో వైద్యనిపుణులను సంప్రదించడం ద్వారా ఇబ్బందులుపడే పరిస్థితి ఉందన్నారు. వైద్యసేవల్లో నిర్లక్ష్యం వల్ల సాదారణ జ్వరాలు, వ్యాధులు సైతం ప్రాణాంతక మయ్యే ప్రమాదం ఉంది. సీజన్‌లో వచ్చే అనారోగ్య సమస్యలపై నిపుణులైన వైద్యులతో మెరుగైన వైద్యం పొందడం మంచిది.

ఒక్కొక్క వైద్యునికి ఒక్కొక్క స్థాయి ఉంటుందని, దాన్ని మించి వైద్యం చేస్తే అనేక అనర్ధాలకు దారి తీసి ప్రాణాల మీదకు వస్తుందని హెచ్చరిం చారు. వ్యాధి లక్షణాలు, తీవ్రతను బట్టి తగిన వైద్యనిపుణు లను సంప్రదించి మెరుగైన వైద్యం పొందాలి. గ్రామాల్లోని ప్రయివేటు వైద్యులు సైతం తమ స్థాయికి మించిన వ్యాధిగ్రస్తులను వెంటనే రిఫర్ చేయాలన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలందరూ సీజనల్‌గా వచ్చే జ్వరాలు, వైద్య ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాల న్నారు. చిన్న సమస్య అయినా అందుబాటులో ఉన్న మందుల దుకాణాలను నేరుగా సంప్రదించి మందులు కొని తెచ్చి వేసుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరం కాదన్నారు. వీటి వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వచ్చి, కిడ్నీ, కాలేయం, గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. వైద్యుల సూచనల మేరకు మందులు వాడడం మంచిది.

ప్రస్తుతం వయస్సుతో సంబంధం లేకుండా అనేక మంది మోకాలు, కీళ్ల నొప్పుల్ను వంటి సమస్యలతో బాధ పడుతూ, పెయిన్‌కిల్లర్లు, యాంటీ బయాటిక్స్ ను మందుల షాపులకు వెళ్లి కొని తెచ్చుకుని ఇష్టానుసారం వాడేస్తున్నారని, తద్వారా మూత్రపిండ సంబంధిత వ్యాధులకు గురౌతున్నాం న్నారు. నర్సీపట్నం, విశాఖపట్నం, అనకాపల్లి తదితర ప్రాంతాలలో ఆసుపత్రులలో డయాలసిస్ చేయించు కోవాల్సిన పరిస్థితి ఉత్పన్నమౌతుం దన్నారు. నొప్పుల నుంచి ఉపశమనా నికి వాడే పెయిన్ కిల్లర్స్, స్టెరాయిడ్ మందుల వాడటం వల్లే కిడ్నీ వ్యాది గ్రస్తులుగా మారే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.



ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగం : ఆరోగ్య హక్కు చట్ట అవసరం

(8వ పేజీ తరువాయి..) సౌకర్యం లేకుండా పోయింది. తూర్పు గోదావరి జిల్లాలోని బలభద్రపురం గ్రామంలో ఒకే గ్రామంలో 200 మందికి పైగా క్యాన్సర్ నిర్ధారణ అయింది. వీరిలో 31 మంది వ్యాధి చివరి దశలో ఉన్నారు. 23 మంది కీమోథెరపీ తీసుకుంటున్నారు. 15 మంది ఈ వ్యాధితో ప్రాణాలు కోల్పోయారు. ఈ గణాంకాలు పర్యావరణ కాలుష్యం లేదా జీవనశైలి కారకాలు క్యాన్సర్ వ్యాప్తికి కారణమవుతున్నాయనే ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రత్యేక క్యాన్సర్ ఆసుపత్రి లేకపోవడం వల్ల, గ్రామీణ ప్రాంతాల్లోని రోగులు దూర ప్రాంతాలకు వెళ్లలేక, సకాలంలో చికిత్స పొందలేకపోతున్నారు. ఇది వ్యాధి తీవ్రతను, మరణాలను పెంచుతోంది. ప్రజారోగ్య వేదిక, జన్ స్వాస్థ్య అభియాన్ అనుబంధ సంస్థగా, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను రాష్ట్రంలో సూపర్–స్పెషాలిటీ క్యాన్సర్ ఆసుపత్రి, పరిశోధన కేంద్రాన్ని స్థాపించేందుకు నిధులు కేటాయించాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను సాకుగా చూపుతున్నందున, కేంద్ర సహాయం లేకుండా ఈ సమస్యను పరిష్కరించడం కష్టం. కడపలో రూ.105 కోట్లతో 100 పడకల క్యాన్సర్ ఆసుపత్రి, కర్నూలులో రూ.120 కోట్లతో 200 పడకల స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ స్థాపన ప్రారంభం మంచి పరిణామం అయినప్పటికీ, రాష్ట్రవ్యాప్త అవసరాలను తీర్చడానికి ఇవి సరిపోవు. ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి, కాకినాడలో సూపర్–స్పెషాలిటీ క్యాన్సర్ ఆసుపత్రిని అభివద్ధి చేయడం, విశాఖలో విమ్స్‌ను పరిశోధనా కేంద్రంగా, మంగళగిరిలో ఎయిమ్స్‌ను సమగ్ర ఆసుపత్రిగా బలోపేతం చేయాలి. ప్రైవేటీకరణ విధానాలు ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం మధ్య, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు కీలకమైన మద్దతును అందిస్తోంది. కానీ దీనిని ప్రైవేట్ బీమా నమూనాతో భర్తీ చేయాలనే ప్రతిపాదనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రైవేట్ బీమా కంపెనీలు లాభాపేక్షతో క్లెయిమ్‌లను తిరస్కరించవచ్చు, ఇది సామాన్య ప్రజలకు ఆరోగ్య సంరక్షణను దూరం చేస్తుంది. పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) నమూనాలు కార్పొరేట్ లాభాలను పెంచుతాయి, కానీ ప్రజల ఆరోగ్య హక్కును దెబ్బతీస్తాయి. ఆరోగ్యశ్రీని బలోపేతం చేయడం, ప్రైవేట్ ఆసుపత్రులపై సమర్థవంతమైన నియంత్రణను అమలు చేయడం అవసరం. ప్రస్తుతం, కుటుంబాలు నెలకు సగటున రూ.2,250 మందులపై ఖర్చు చేస్తున్నాయి. ఇది ఆర్థిక భారాన్ని పెంచుతోంది. ఈ భారాన్ని తగ్గించడానికి, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత మందుల సరఫరాను విస్తరించాలి.

ఆరోగ్య సంరక్షణను ప్రతి పౌరుని ప్రాథమిక హక్కుగా నిర్ధారించే ఆరోగ్య హక్కు చట్టం తక్షణం అమలు చేయాలి. ఈ చట్టం ప్రభుత్వ బాధ్యతను స్పష్టం చేస్తుంది. ప్రైవేట్ ఆసుపత్రుల నియంత్రణను బలోపేతం చేస్తుంది.

కోవిడ్–19 మహమ్మారి తర్వాత, క్యాన్సర్, టీబీ, గుండె జబ్బులు వంటి అంటువ్యాధేతర వ్యాధులు పెరిగాయి. ఇవి ఆరోగ్య వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి. వ్యాధి నివారణకు సురక్షిత తాగునీరు, టీకాలు, ఆరోగ్యకర జీవనశైలి ప్రచారంపై దష్టి పెట్టాలి. కనీస వేతనాలు, ఉపాధి భద్రత, కాలుష్య నియంత్రణ వంటి సామాజిక–ఆర్థిక కారకాలు కూడా ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఉదాహరణకు... బలభద్రపురంలో క్యాన్సర్ కేసులకు గల కారణాలను విచారించడానికి పర్యావరణ కాలుష్యంపై పరిశోధనలు చేపట్టాలి. పరిశ్రమల నుండి విడుదలయ్యే రసాయనాలను నియంత్రించాలి.

ఆరోగ్యం మార్కెట్ వస్తువు కాదు, ప్రజల హక్కు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుహెచ్ఒ) థీమ్‌ను స్ఫూర్తిగా తీసుకొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర సంస్కరణల ద్వారా సురక్షిత తాగునీరు, గ్రామీణ ఆరోగ్య మౌలిక సదుపాయాలు, సంస్థాగత ప్రసవ సౌకర్యాలు, మహిళలు, పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించాలి. అదే సమయంలో, క్యాన్సర్ వంటి అంటువ్యాధేతర వ్యాధులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఆసుపత్రుల స్థాపన, పర్యావరణ కాలుష్య నియంత్రణ, ఆరోగ్య స్క్రీనింగ్‌లను విస్తరించడం అత్యవసరం. ఆరోగ్య హక్కు చట్టం ద్వారా సమానత్వంతో కూడిన ఆరోగ్య వ్యవస్థను నిర్మించడం ఇప్పుడు రాష్ట్రం ముందున్న అతి ముఖ్యమైన లక్ష్యం.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ కె.వి. దుర్గాప్రసాద్
రి. నెం. 18802
ఎం.డి., జనరల్ మెడిషన్
ఫిజిషియన్ మరియు
డయాబెటాలజిస్ట్
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు,
మిత్రులకు, డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
డా॥ యస్.శ్రీకర్ M.D., D.M
Consultant Interventional Cardiologist
గుండె వైద్య నిపుణలు (ప్రథమ హాస్పిటల్)
అన్ని రకముల గుండెకు సంబంధించిన సమస్యలు చూడబడును.
ప్రతి బుధవారం ఉ॥ 11 నుండి మ॥ 1 గం॥ వరకు
డా॥ యం.కిషోర్ M.S., M.Ch(Ortho)
ఎముకలు అండ్ కీళ్ళ వైద్యనిపుణులు Omni RK Hospital
అన్ని రకముల కీళ్ళు, నడుము నొప్పులు మరియు అన్ని రకముల ఎముకలకు సంబంధించిన సమస్యలు చూడబడును.
ప్రతి గురువారం సా॥ 3 గం॥ నుండి 5 గం॥ వరకు

డా॥ ఎం. రాధిక
రి. నెం. 35423
ఎం.బి.బి.ఎస్. డి.జి.ఓ
ప్రసూతి మరియు
స్త్రీ వైద్య నిపుణులు
శ్రీ వెంకట హర్షిత నర్సింగ్ హోమ్
కాలేజీ రోడ్,చోడవరం, ఫోన్ నెం : 08934 - 245880

శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
SBI ప్రక్కన, మెయిన్‌రోడ్
పాడేరు, అల్లూరి జిల్లా.
డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...

శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి
పాడేరు మాజీ శాసనసభ్యురాలు
వై.ఎస్.ఆర్.సి.పి. అల్లూరి జిల్లా అధ్యక్షురాలు

డాక్టర్ తమర్భ నర్సింగరావు
రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు,
ఆంధ్రప్రదేశ్

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు,
మెడికల్ సిబ్బందికి, ప్రజలకు,
అధికారులకు, సిబ్బందికి
డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
అక్షయ హాస్పిటల్స్
అక్షయ హాస్పిటల్స్
ఎన్.టి.ఆర్. వైద్యసేవ ద్వారా పూర్తి ఉచిత వైద్య సేవలు
❖ ఆర్థోపెడిక్స్ ❖ జనరల్ సర్జరీ
❖ పాలీట్రామా

పెదబొడ్డేపల్లి జంక్షన్, చోడవరం రోడ్, నర్సీపట్నం.
ఫోన్ : 08932-224009, సెల్ : 98492 13676

అనకాపల్లిలో అత్యాధునిక పరికరాలతో
పండూరి డెంటల్
గణేష్‌స్కాన్ సెంటర్ ఎదురుగా, ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్‌గేట్ ఎదురుగా,
అనకాపల్లి జిల్లా. సెల్ : 9390355143

డా॥ పి.హెచ్.గణేష్‌బాబు BDS
కాస్మోటిక్ డెంటల్ సర్జన్
Regd.No. A-10774
మా ప్రత్యేకతలు
◂ యాక్సిడెంట్ దవడ ఎముకులు సరి చేయుట రూట్ కెనాల్ చికిత్స
◂ చిగుళ్ళ వాపును సరిచేయుట (ఫ్లాప్ సర్జరీ)
◂ ఫిక్సిడ్ డెంచర్స్ మరియు పళ్ళసెట్లు కట్టుట క్లీనింగ్ మరియు బ్లీచింగ్ చికిత్స

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి,
ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డా॥ రాజాన అప్పలనాయుడు
అధ్యక్షులు, ఐ.ఎం.ఎ. చోడవరం బ్రాంచి
డా॥ బండారు సత్యనారాయణ కార్యదర్శి
ఐ.ఎం.ఎ. చోడవరం బ్రాంచి
డా॥ పూసర్ల శకుంతలరావు కోశాధికారి
ఐ.ఎం.ఎ. చోడవరం బ్రాంచి
డా॥ కె.జగ్గారావు
డా॥ కె.రామారావు
డా॥ కె.స్వప్న
డా॥ కె.రంగనాయకులు
డా॥ కె.దుర్గాప్రసాద్
డా॥ కె.రాధిక
డా॥ పూసర్ల రమ
డా॥ ఎన్.నాగేంద్రబాబు
డా॥ ఎన్.శారద
డా॥ విజయలక్ష్మి
డా॥ ఎ.బాపిరాజు
డా॥ ఎస్.రాజేష్
డా॥ రేబాక బంగారు కృష్ణ
డా॥ పార్వతి
డా॥ ఎన్.రామ్‌దేవ్
డా॥ ఎల్. హరిబాబు
డా॥కె.ఇందిరాదేవి
డా॥ దేవరపల్లి రవి
డా॥ సిహెచ్.శ్రీనివాస్ వి.మాడుగుల
డా॥ కె.సతీష్‌కుమార్
చోడవరం బ్రాంచి డాక్టర్స్ అసోసియేషన్-చోడవరం మండలం